


www.aksharamtelugudaily.com

# అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

శుక్రవారం 2 మే 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 44 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

విస్తృత స్థాయిలో ప్రజల్లోకి భూభారతి



## ఎంటర్‌టైన్ మెంట్ హబ్‌గా భారత్

- వేవ్స్ సదస్సు ప్రారంభంలో ప్రధాని మోడీ
- హాజరైన చిత్రరంగ ప్రముఖులు



వివరాలు 2

## శంషాబాద్‌లో మూడున్నర కిలోల బంగారం పట్టివేత



వివరాలు 2

# సమ్మె ఆలోచన విరమించుకోండి



- ఆర్టీసీ ఇప్పుడిప్పుడే గట్టెక్కుతోంది
- సంస్థను కాపాడుకునే బాధ్యత మనదే
- గత అప్పలకు వడ్డీల కోసం అప్పులు చేస్తున్నాం
- మేడే ఉత్సవాల్లో సిఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్,మే1
ఆర్టీసీ కార్మికులు సమ్మె ఆలోచన వీడండని మే డే వేడుకల్లో పాల్గొన్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆర్టీసీ కార్మికులకు విజ్ఞప్తి చేశారు. ఇప్పుడిప్పుడే ఆర్టీసీ లాభాల బాటలో పయనిస్తోంది.. ఇది మీ సంస్థ.. దీన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ఆర్టీసీ కార్మికులపైనే ఉంది అన్నారు. గత పదేళ్లలో విధ్వంసం జరిగింది.. రాష్ట్రంలో ఆర్థిక దోపిడీ కొనసాగిందన్నారు. ఆర్టీసీ కార్మికులు పంతాలు, పట్టింపులకు పోకండి.. ఏదైనా సమస్య ఉంటే మంత్రిగారితో చర్చించండి.. వచ్చే ఆదాయమంతా మీ చేతిలో పెడతాం.. ఎలా ఖర్చు చేద్దామో మీరే సూచన చేయండి అన్నారు. అణాపైసా కూడా నేను ఇంటికి తీసుకెళ్లేది లేదు.. మీ కోసమే ఖర్చు చేస్తాం.. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగాలేదు.. అందుకే ఒకసారి ఆలోచించండి అని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. రవీంద్రభారతిలో నిర్వహించిన మేడే వేడుకల్లో సిఎం పాల్గొని ప్రసంగించారు. కష్టమైనా, నిష్ఠూరమైన ఉన్నది ఉన్నట్టు చెప్పాల్సిన బాధ్యత నాపై ఉందని రేవంత్ రెడ్డి తెలిపారు. సమ్మె పోటు రాష్ట్రానికి నష్టం చేస్తుంది.. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ

మిగతా 2 లో..



## కులగణను ఏనాడూ పట్టించుకోని కాంగ్రెస్

- తెలంగాణలోనూ తూతూ మంత్రంగా సర్వే
- ఎవరో డిమాండ్ చేస్తే తీసుకున్న నిర్ణయం కాదు
- కాంగ్రెస్ తీరుపై మండిపడ్డ మంత్రి కిషన్ రెడ్డి

హైదరాబాద్,మే1
బీసీలకు న్యాయం చేయడానికి భాజపా ప్రభుత్వం కృషి చేస్తోందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. స్వతంత్ర భారతదేశంలో ఇప్పటి వరకు కులగణన జరగలేదని, దేశాన్ని దశాబ్దాల పాటు పాలించిన కాంగ్రెస్ పార్టీ ఆ ఊసే ఎత్తలేదని అన్నారు. హైదరాబాద్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. మండల్ కమిషన్ నివేదికను కూడా కాంగ్రెస్ ప్రభుత్వం పక్కకు పెట్టిందన్నారు. హస్తం పార్టీ బీసీలను పక్కకుపెట్టి ముస్లింలకు ప్రాధాన్యత ఇస్తోందని దుయ్యబట్టారు. జనగణనలో కులగణన చేర్చాలని సుష్మాస్వరాజ్ ఆనాటి ప్రధానికి లేఖ రాశారు. దేశంలో కులగణన జరిగితే బీసీలకు సామాజిక, ఆర్థిక ప్రయోజనాలు కలుగుతాయి. ఏ సామాజిక వర్గం వెనకబడి ఉందో గుర్తించవచ్చు. వెనకబడిన వర్గాల వారికి ప్రత్యేక పథకాలు రూపొందించేందుకు ఉపయోగ పడుతుంది. కులగణన నిర్ణయం తమ విజయంగా కాంగ్రెస్ పార్టీ గొప్పలు చెప్పుకొంటోంది. అలాంటప్పుడు కాంగ్రెస్ గత 60 ఏళ్లలో ఎందుకు చేయలేదు. ఇది రాహుల్ గాంధీ, రేవంత్‌రెడ్డికి భయపడి తీసుకున్న నిర్ణయం కాదు. సామాజిక న్యాయానికి

మిగతా 2 లో..



## కేటీఆర్‌కు లండన్ ఆహ్వానం

2 లో

ఆక్స్‌ఫర్డ్ ఇండియా ఫోరమ్ నుంచి పిలుపు

## ప్రతికూల పరిస్థితులతో రెస్క్యూ ఆపరేషన్ నిలిపివేత

- వచ్చే మార్చినాటికి పెండింగ్ ప్రాజెక్టులు పూర్తిచేస్తాం
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి

2 లో




ఎస్ఎల్బీసీ టన్నెల్ సంఘటన దురదృష్టకరం అని మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అన్నారు. బాధ్యతగా ఆ కుటుంబ సభ్యులను ఆదుకుంటాం.. దొరకని ఆరు మృతదేహాలు బాధిత కుటుంబాలకు ప్రగాఢ సంతాపం తెలుపుతున్నట్లు వెల్లడించారు. ప్రభుత్వపరంగా ఒక్కో కుటుంబానికి 25 లక్షల నష్ట పరిహారం చెల్లించాం.. జియో లాజికల్ సర్వే సూచన మేరకే రెస్క్యూ ఆపరేషన్ నిలిపివేశాం..

ఆరు మృతదేహాల ఘటన స్థలంలో క్రిటికల్ కండిషన్ ఉంది, రెస్క్యూ సిబ్బంది ప్రాణాలకు ముప్పు పొంచి ఉండటంతో పనులు ఆపేశామని అన్నారు.

## కేంద్ర ఎన్నికల సంఘం కీలక నిర్ణయం




జనన, మరణ ధ్రువీకరణ రికార్డులతో ఓటర్ అనుసంధానం

న్యూఢిల్లీ,మే1
ఓటర్ల జాబితాను నవీకరించేందుకు కేంద్ర ఎన్నికల సంఘం కీలక నిర్ణయం తీసుకుంది. ఓటర్ల జాబితాను జనన, మరణ ధ్రువీకరణ రికార్డులతో అనుసంధానం చేయనున్నట్లు ఇసి గురువారం ప్రకటించింది. ఓటర్ల జాబితాలో పవిత్రతను నిర్ధారించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. భారత రిజిస్ట్రార్ జనరల్ నుండి ఎలక్ట్రానిక్‌గా ఎప్పటికప్పుడు

మిగతా 2 లో..



## కష్టపడితేనే పనివిలువ తెలుస్తుంది

- ప్రతి ఒక్కరూ కష్టపడే అవకాశం ఉండాలి
- ఉపాధి శ్రామికులతో ఆత్మీయ సమావేశంలో పవన్

2 లో

# కులగణను ఏనాడూ పట్టించుకోని కాంగ్రెస్

మొదటిపేజీ తరువాయి

భాజపా కట్టుబడి ఉన్నందున కులగణన నిర్ణయం తీసుకున్నాం. కాంగ్రెస్‌లా.. ముస్లింలను బీసీల జనాభాలో చేర్చి మోసం చేయం. తెలంగాణ, కర్ణాటకలో కులగణనను కాంగ్రెస్ తూతూమంత్రంగా చేసింది. కాంగ్రెస్ ప్రభుత్వం చేసింది నిజమైన కులగణన కాదు' అని కిషన్‌రెడ్డి ఆరోపించారు. ప్రధాని మోడీ నేతృత్వంలో క్యాబినెట్ సమావేశంలో కీలక నిర్ణయం తీసుకుంది అని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. త్వరలో జరగబోయే జనగణనలో కులగణన చేపట్టాలని నిర్ణయం తీసుకున్నారు.. ప్రధానికి హృదయపూర్వక ధన్యవాదాలు.. దేశంలో సానుకూలమైన మార్పుకు, కులగణన.. చరిత్రాత్మకమైన కులగణన, చరిత్ర పుటల్లో నిలిచిపోనుంది అన్నారు. ప్రతిపక్ష పార్టీలు నాటకాలకు తెరలేపుతున్నారు.. కాంగ్రెస్ బీసీ రిజర్వేషన్లకు సంబంధించి, కుట్రలు కుతంత్రాలు చేస్తోందని ఆరోపించారు. అలాగే, ముస్లింలను తీసుకెళ్లి బీసీల్లో చేర్చడం దారణం.. కాంగ్రెస్ అన్ని తప్పుడు నిర్ణయాలు చేసింది.. కాంగ్రెస్ ఎస్సీ, ఎస్టీ రాష్ట్రపతుల అభ్యర్థిత్వాలను వ్యతిరేకించింది అని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. మోడీ సర్కార్ ఎన్నో ఏళ్ల పెండింగ్ అంశం ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టుకు తమ వైఖరిని స్పష్టం చేశాక.. వర్గీకరణ అంశంపై కోర్టు కీలక తీర్పు ఇచ్చింది అని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. కనీస ఇంగిత జ్ఞానం లేకుండా మోడీనీ కులం పేరుతో దూషించిన చరిత్ర కాంగ్రెస్ పార్టీది అన్నారు. కాంగ్రెస్ మొదటి నుంచి బీసీల పట్ల మొసలి కన్నీరే కార్చింది.. 2018లో మోడీ ప్రధాని అయ్యాక బీసీ కమిషన్ కు రాజ్యాంగ బద్ధంగా చట్టం చేశారు.. అన్ని వర్గాలకు న్యాయం చేయ్యాలని.. ఆర్థికంగా వెనకబడిన వర్గాల కోసం విప్లవాత్మక నిర్ణయం తీసుకుంది మోడీ ప్రభుత్వం అని కిషన్ రెడ్డి అన్నారు. కాగా, మహిళల సాధికారిత కోసం 35 శాతం రిజర్వేషన్లు కల్పించామని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. ముస్లిం మహిళల కోసం ట్రిపుల్ తలాక్ రద్దు చేసి.. వాళ్లకు న్యాయం చేసింది మోడీ సర్కార్.. 1981 నుంచి 1931 వరకు కులగణన జరిగింది.. ఆ తర్వాత కులగణ జరక్కుండా కాంగ్రెస్ వ్యవహరించింది.. కులగణనకు కాంగ్రెస్ వ్యతిరేకం అని మండిపడ్డారు. మండలి కమీషన్ నివేదికను రాజీవ్ గాంధీ వ్యతిరేకించారు.. 2010లోనే సుష్మాస్వరాజ్ కులగణన అంశాన్ని లేవనెత్తారు.. సామాజికంగా అన్ని వర్గాలకు లబ్ధి జరగాలి అని డిమాండ్ చేశారు. బీజేపీ ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకున్నా.. దేశ హితం కోసమేనన్నారు. న్యాయ స్థానాలకు తీర్పుకు వ్యతిరేకంగా కాంగ్రెస్ వ్యవహరిస్తోంది.. మేం చేసే కులగణనలో మతం ప్రాతిపదికన ఏ మతాలను బీసీల్లో చేర్చేది లేదు అని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తేల్చి చెప్పారు.

# సమ్మె ఆలోచన విరమించుకోండి

మొదటిపేజీ తరువాయి

ఇప్పుడిప్పుడే పట్టాలెక్కుతోంది.. మరో ఏడాదిలో కొంత కుదురుకుంటుంది.. పదేళ్లు ఏం చేయని వాళ్లు వచ్చి చెబితే వాళ్ల వలలో పడొద్దు.. వారి విషపు చూపుల్లో చిక్కుకోవద్దు అని సూచించారు. ఆర్టీసీ కార్మికులు నన్ను నమ్మండి.. నమ్ముకున్న మీకు అండగా ఉంటాను అని చెప్పుకొచ్చారు. వారానికి ఒకరోజు సెలవు.. కార్మికుల పోరాట ఫలితమే అన్నారు. ఇక, తెలంగాణలో ఆర్థిక మాంద్యం తక్కువ ఉందన్నారు. సింగరేణిలో ఔట్ సోర్సింగ్ కార్మికులకు మొదటి సారి మనమే బోనస్ ఇచ్చాం.. సింగరేణిని పదేళ్లు నిర్వీర్యం చేశారు .. కారుణ్య నియామకాలు సరళీకృతం చేశాం.. ఒక కుటుంబమే 7 లక్షల కోట్లు అప్పు చేసిందని ఆరోపించారు. కార్మికుల పట్ల ఎప్పుడైనా అనుకూలంగా మాట్లాడారా వాళ్ళు.. లక్ష రెండు వేల కోట్లు కాళేశ్వరం కాంట్రాక్టర్లకు ఇచ్చాడు.. కానీ కట్టిన మూడేళ్లకే కూలి పోయింది అని మండిపడ్డారు. కేసీఆర్ చేసిన అప్పులు కట్టడానికి లక్ష రెండు వేల కోట్లు- అప్పు తెచ్చిన.. వడ్డీలు కట్టడానికే సరిపోతుంది.. ఏ పథకం అయినా ఆగిందా?.. అని ముఖ్యమంత్రి రేవంత్ ప్రశ్నించారు. ఇక, ఖజానా అంతా లూటీ చేసినా ఏ పథకం ఆగలేదని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. పేద ప్రజల ఇండ్లో సన్న బియ్యం ఇస్తున్నాం.. గుజరాత్ లో కూడా ఏడాదిలో 58 వేల ఉద్యోగాలు ఇచ్చారా?.. నేను ఇచ్చిన.. మనం దివాలా తీశాం.. కేసీఆర్ కుటు-ంబం మాత్రం కోట్లు- వెనకేసుకున్నారు అని ఆరోపించారు. గతంలో మీ ఫోన్ లు స్వేచ్ఛగా మాట్లాడుకున్నారా.. ఇప్పుడు స్వేచ్ఛగా మాట్లాడుకుంటు-న్నారు.. స్వేచ్ఛ, సంక్షేమం ఇచ్చినం మేమని ఆయన పేర్కొన్నారు. అయితే, ఆర్టీసీ కార్మికులు పంథానికి పోకండని సూచించారు. మిమ్మల్ని ఆదుకుంటాం.. మీ సమస్యలు మంత్రితో మాట్లాడండి.. లేదంటే నా దగ్గర ఉన్న ఖజానా మీకు ఇస్తా.. మీరే చూసి చెప్పండి అన్నారు. బడ్జెట్ పద్మనాభం లాగా తయారైంది నా పరిస్థితి అని రేవంత్ రెడ్డి చెప్పుకొచ్చారు.

# ఎంటర్‌టైన్ మెంట్ హబ్‌గా భారత్

**ముంబయి,మే1**

భారత్ ఎంటర్‌టైన్ మెంట్ హబ్‌గా మారుతుందని భారత్ ప్రధాని నరేంద్ర మోడీ తెలిపారు. ముంబయిలో జరుగుతున్న వేవ్స్ సమ్మిట్ ను మోడీ ప్రారంభించారు. వేవ్స్ సదస్సుకు సినీ ప్రముఖులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...సృజనాత్మక హబ్ గా తయారై కొత్త అవకాశాలు అందిపుచ్చుకోవాలన్నారు. సంప్రదాయ, నవతరాలను సమన్వయం చేయాలని సూచించారు. మనదేశంలో 1913 లో తొలి చిత్రం రాజా హరిశ్చంద్ర విడుదలైందన్నారు. గేమింగ్ రంగంలో యువతకు అనేక అవకాశాలు ఉన్నాయని చెప్పారు. 50 దేశాల గాయకులు కలిసి వైష్ణవ జనతో గీతం ఆలపించారని పేర్కొన్నారు. ప్రతిభ, సృజనాత్మకతల ఎకో సిస్టమ్ ను అభివృద్ధి చేయాలని నరేంద్ర మోడీ స్పష్టం చేశారు. నాలుగు రోజులపాటు- ప్రతిష్ఠాత్మకంగా వరల్డ్ ఆడియో విజువల్ అండ్ ఎంట్టంల్గ÷న్మెంట్ సమ్మిట్ -వేవ్స్ జరగనుండగా, ముంబై వేదికగా జియో వరల్డ్ కన్వెన్షన్ సెంటర్‌లో అట్టహాసంగా ప్రారంభమైంది. 'కనెక్టింగ్ క్రియేటర్స్.. కనెక్టింగ్ కంట్రీ-స్' అనే ట్యాగ్ లైన్ తో ఈ వేవ్స్ సమ్మిట్ ను నిర్వహిస్తుంది. ఇది మీడియా, వినోద పరిశ్రమలను ఒకచోట చేర్చే నాలుగు రోజుల కార్యక్రమం కాగా, ఆ కార్యక్రమానికి మీడియా, వినోద రంగానికి చెందిన సీఈఓలు, పరిశ్రమలకి చెందిన ప్రముఖులు హాజరు కానున్నారు.

# ప్రతికూల పరిస్థితులతో రెస్క్యూ ఆపరేషన్ నిలిపివేత

**మహబూబ్‌నగర్,మే1 :** ఎస్ఎల్‌బీసీ టన్నెల్ పనుల పూర్తి కోసం హై లెవెల్ టెక్నికల్ ఎక్స్‌పర్ట్స్ కమిటీ వేశామన్నారు. 2026 మార్చి 31వ తేదీ వరకు ఉమ్మడి పాలమూరు జిల్లాలోని పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ హామీ ఇచ్చారు. అయితే, పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు పనులు వేగవంతానికి చర్యలు చేపట్టి 2027 మార్చి నాటికి ఉదండాపూర్ వరకు నీరు అందిస్తామని మంత్రి ఉత్తమ్ తెలిపారు. వనపర్తి, నాగర్ కర్నూల్ జిల్లాలో ప్రాజెక్టుల కోసం భూ సేకరణకు సత్వర చర్యలకు కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేస్తున్నాం.. పాలమూరు జిల్లా గత బీఆర్ఎస్ పాలనలో నిర్లక్ష్యానికి గురైందని ఆరోపించారు. టీఆర్ఎస్ హయాంలో కృష్ణా నది జలాల కేటాయింపులో పాలమూరు, నల్లగొండకు తీరని అన్యాయం జరిగింది అన్నారు. 819 టీ-ఎంసీల కృష్ణ జలాలను ఆంధ్రకు కేటాయిస్తుంటే.. కేసీఆర్ సర్కార్ చోద్యం చూసిందన్నారు. 299 టీఎంసీలు మాత్రమే తెలంగాణకు వాటా దక్కింది.. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం కోసం లక్ష కోట్ల ప్రజాధనం గోదావరి పాలు చేశారు.. పాలమూరు- రంగారెడ్డి ప్రాజెక్టు మరో రెండు ఏళ్లలో పూర్తి చేస్తామని ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు.

# శంషాబాద్‌లో మూడున్నర కిలోల బంగారం పట్టివేత

**హైదరాబాద్,మే1**

శంషాబాద్ ఎయిర్ పోర్టులో భారీగా బంగారం పట్టివేసారు. మస్కట్ నుంచి వచ్చిన విమాన సిబ్బంది వద్ద బంగారాన్ని డీఆర్ఐ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. మస్కట్ నుంచి బంగారం తెచ్చి గ్రౌండ్ స్టాప్ కు ప్యాసింజర్లు అందించారు. ఎయిర్ పోర్ట్ నుంచి బంగారాన్ని బయటికి తీసుకొచ్చేందుకు గ్రౌండ్ స్టాఫ్ ప్రయత్నించగా.. 3.5 కిలోల బంగారాన్ని పట్టుకున్నారు. బంగారం స్మగ్లర్ కి సహకరించిన గ్రౌండ్ స్టాఫ్ ని డీఆర్ఐ అధికారులు పట్టు-కున్నారు. ఎయిర్ పోర్ట్ నుంచి పార్కింగ్ వరకు బంగారం తీసుకొచ్చి అప్పగిస్తుండగా పట్టు-కుని.. 3.5 కిలోల బంగారాన్ని సీజ్ చేశారు. పట్టుబడ్డ బంగారం విలువ దాదాపు 3 కోట్ల 45 లక్షల రూపాయలు ఉంటుందని అంచానా వేశారు.

# కేంద్ర ఎన్నికల సంఘం కీలక నిర్ణయం

మొదటిపేజీ తరువాయి

మరణ నమోదు డేటాను సేకరించి, ఓటర్ల జాబితాను నవీకరిస్తామని వెల్లడించింది. ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారులు మరణాల గురించి సకాలంలో సమాచారం అందుకుంటారని, మరణించిన వారి బంధువుల నుండి అభ్యర్థన వచ్చే వరకు వేచి చూడకుండా బూత్‌స్థాయి అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లి సమాచారాన్ని ధృవీకరించడానికి వీలు కలుగుతుందని పేర్కొంది. 1960 ఓటర్ల నమోదు నిబంధనలు, 1969 జనన మరణాల నమోదు చట్టం ప్రకారం ఇటు-వంటి సేకరించే అధికారం ఇసికి ఉంది. ఓటరు సమాచార స్లిప్ లను ఓటర్లకు నచ్చేలా మార్చేందుకు కొత్త డిజైన్‌లను రూపొందించాలని కూడా నిర్ణయించినట్లు- తెలిపింది. ఓటర్ సీరియల్ నెంబర్, పార్ట్ నెంబర్‌లను మరింత స్పష్టంగా కనిపించేలా ఫాంట్ సైజ్‌ను పెంచనున్నామని, దీంతో ఓటర్లు తమ పోలింగ్ స్టేషన్‌ను సులభంగా గుర్తించవచ్చని, పోలింగ్ అధికారులు ఓటర్ల జాబితాలో వారి పేర్లను సమర్థవంతంగా గుర్తించవచ్చని పేర్కొంది. ఎన్నికల నిబంధనలు-1960, జనన, మరణాల నమోదు చట్టం-1969 ప్రకారం ఎన్నికల సంఘానికి ఈ సమాచారాన్ని తీసుకునే అధికారం ఉంది. ఓటరు సమాచార చీటీ మరింత స్పష్టంగా కనిపించేందుకు వీలుగా దాని డిజైన్‌ను మార్చాలని ఎన్నికల సంఘం నిర్ణయించింది. సీరియల్ నంబర్, పార్టు నంబర్ల సైజును పెంచనున్నట్లు- తెలిపింది. తద్వారా ఓటర్లు తమ పోలింగ్ స్టేషన్లను తేలికగా గుర్తించడంతోపాటు అటు పోలింగ్ అధికారులకు కూడా జాబితాలోని పేర్లను సులభంగా సరిచూసుకునే వీలుంటుంది.

# కేటీఆర్‌కు లండన్ ఆహ్వానం

**హైదరాబాద్,మే1**

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.తారక రామారావు మరో ప్రతిష్టాత్మక సమావేశానికి హాజరుకానున్నారు. జూన్ 20, 21 తేదీల్లో ఇంగ్లాండ్‌లో జరిగే ఆక్స్‌ఫర్డ్ ఇండియా ఫోరమ్ సదస్సుకు ముఖ్యవక్తగా పిలుస్తూ ఆ సంస్థ ప్రత్యేకంగా కేటీఆర్‌ను ఆహ్వానించింది. 'భారత అభివృద్ధికి అత్యాధునిక సాంకేతికతలు' అనే థీమ్‌తో ఈ సంవత్సరం ఈ సదస్సును నిర్వహిస్తున్నట్టు- ఆక్స్ ఫర్డ్ ఇండియా ఫోరం వ్యవస్థాపకులు సిద్ధార్థ్ సేఠీ తెలిపారు. కెటిఆర్ తన అనుభవాలను, ఆలోచనలను అంతర్జాతీయ విద్యార్థులు, వివిధ దేశాల నిపుణులతో పంచుకుంటే చర్చలు మరింత ఆసక్తికరంగా ఉంటడంతో పాటు- భారతదేశ అభివృద్ధి ప్రస్థానంలో భాగం అవ్వడానికి వారందరికీ స్ఫూర్తిగా ఉంటు-ందని సిద్ధార్థ్ సేఠి ప్రత్యేకంగా ప్రస్తావించారు. ప్రపంచ సమస్యలను పరిష్కరించడంతో పాటు భారత్‌లోని స్థిరమైన అభివృద్ధికి అత్యాధునిక సాంకేతికతలు ఎలా ఉపయోగపడతాయన్న అంశంపై ఈ సదస్సులో ప్రధానంగా వక్తలు చర్చిస్తారు. వివిధ దేశాలకు చెందిన విద్యార్థులు, అధ్యాపకులు, నిపుణుల సమక్షంలో భారతదేశ ప్రగతిపథాన్ని, తెలంగాణలో అమలు చేసిన వినూత్న విధానాలను, టెక్నాలజీ ఆధారిత అభివృద్ధి మోడల్‌ను కేటీ-ఆర్ వివరించనున్నారు. ఈ సదస్సులో కేటీ-ఆర్ పాల్గొంటే రాబోయే రోజుల్లో ప్రపంచంపై ఇండియా చూపే సానుకూల ప్రభావాన్ని, నాయకత్వ లక్షణాలను ప్రపంచానికి బలంగా చా-టొ-చ్చని సిద్ధార్థ్ సేఠి తెలిపారు. ఈ ఆహ్వానాన్ని స్వీకరించి, సదస్సుకు రావాలని సిద్ధార్థ్ కోరారు. ఆక్స్‌ఫర్డ్ ఇండియా ఫోరమ్ సమావేశం యూరప్‌లో భారత్‌కు సంబంధించిన అతి పెద్ద కార్యక్రమం. భారతదేశ పురోగతి, ఆవిష్కరణలను ప్రపంచానికి చూపే వేదిక. మనదేశ అభివృద్ధి, సాంకేతిక రంగాల్లో జరుగుతున్న మార్పులు, గ్లోబల్ సహకార అవకాశాలపై ఈ సమావేశంలో చర్చలు జరుగనున్నాయి. భారత్‌ను ప్రపంచానికి దగ్గర చేయడం, పరిశోధన, సాంకేతికత, విధానాల్లో ఇతర దేశాల భాగస్వామ్యాన్ని పెంచడం ఈ ఫోరమ్ ప్రధాన లక్ష్యం.

# కష్టపడితేనే పనివిలువ తెలుస్తుంది

**అమరావతి,మే1**

ఉపాధి హామీ పథకం దేశానికి, రాష్ట్రానికి ఒక వరమని ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తెలిపారు. తమ ప్రభుత్వంలో శ్రామికులకు గుర్తింపు, గౌరవం ఉంటుందని అన్నారు. జగన్ ప్రభుత్వంలో పేదలు, శ్రామికుల కష్టాన్ని దోచుకుని దాచుకున్నారని ఆరోపించారు. మేడే సందర్భంగా గురువారం మంగళగిరిలో ఉపాధి శ్రామికులతో ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి వివిధ జిల్లాల నుంచి ఉపాధి శ్రామికులు హాజరయ్యారు. వంద రోజులు ఉపాధి పనులు పూర్తి చేసిన వారిలో వివిధ జిల్లాల నుంచి పది మంది అధికారులను ప్రభుత్వం ఎంపిక చేసింది. ఈ సందర్భంగా ఉపాధి శ్రామికులతో ఆత్మీయ సమావేశంలో పవన్ కల్యాణ్ మాట్లాడారు. ప్రతి ఒక్కరూ కష్టపడడం నేర్చుకోవాలని, వ్యవసాయంలో యువత శిక్షణ పొందాలని అన్నారు. అలాగే ఉపాధిని వ్యవసాయానికి జోడించాల్సి ఉందన్నారు. ఉపాధి శ్రామికులు మాటలు వింటే ఆనందం కలిగించిందని అన్నారు. కూటమి ప్రభుత్వంలో ఉపాధి పనుల ద్వారా పేదలకు ఆసరా కలుగుతుందని చెప్పారు. మొగల్తూరులో తమకు ఉన్న రెండు ఎకరాల పొలం అమ్మేసుకున్నామని గుర్తుచేశారు. తర్వాత ఎనిమిది ఎకరాలుకొని .. తాను వ్యవసాయం చేస్తున్నానని పవన్ కల్యాణ్ తెలిపారు. శ్రమ , కష్టం విలువ తనకు తెలుసునని పవన్ కల్యాణ్ అన్నారు. ఉపాధి కూలీ పదం తొలగించి ఉపాధి శ్రామికులంగానే పిలుస్తామని చెప్పారు. ప్రభుత్వం, అధికారులు, మీడియా కూడా ఈ శ్రామికులు పదం వాడాలని విజ్ఞప్తి చేశారు. ఇరవై ఏళ్ల వయసులో ఏం చేయాలో తనకు తెలిసేది కాదన్నారు. ఆ తర్వాత తనవంతుగా శ్రమ ఆయుధంగా ముందుకు సాగానని అన్నారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం ప్రజల కోసం పని చేస్తుందని తెలిపారు. శ్రామికులకు ఎంత మంచి చేయగలమో ఆలోచన చేస్తున్నామని అన్నారు. తమ మీద నమ్మకంతో ప్రజలు అధికారం అప్పగించారని తెలిపారు. మూగ జీవాల రోదన కూడా ఉండకూడదనేది తమ ఉద్దేశమని చెప్పారు. గజేంద్ర మోక్షం తరహాలో పంచాయతీ రాజ్ అధికారులు, సిబ్బంది మూగ జీవాల గొంతు తడుపుతున్నారని అన్నారు. తాము అదేశాలు ఇచ్చినా క్షేత్ర స్థాయిలో వారు పని చేస్తున్నందుకు అభినందిస్తున్నానని తెలిపారు. ఏపీని అప్పుల రాష్ట్రంగా మార్చిన ఘనత గత జగన్ ప్రభుత్వానిదని ఆరోపించారు. మద్యం నిషేధిస్తామన్న వారు మద్యాన్ని ఏరులై పారించారని విమర్శించారు. పేదలు, శ్రామికులు కష్టాన్ని వైసీపీ ప్రభుత్వం దోచుకుని దాచుకుందని పవన్ కల్యాణ్ ఆరోపించారు. కూటమి ప్రభుత్వంలో వ్యవస్థలను గాడిలో పెట్టి పాలన సాగిస్తున్నామని పవన్ కల్యాణ్ చెప్పారు. పల్లెల అభివృద్ధి దేశాభివృద్ధికి పట్టు-గొమ్మలని ఉద్ఘాటించారు. అందుకే పల్లె పండుగ పేరుతో రూ.377.37 కోట్లతో గోకులాలను పూర్తి చేశామని తెలిపారు. ప్రతి రైతుకు అదనపు ఆదాయం కూడా లభిస్తుందన్నారు. 13,500 పశువుల తొట్టేల కోసం రూ. 60 కోట్లు- ఖర్చు పెట్టామంటే అది శ్రామికుల కష్టం వల్లేనని చెప్పారు. నాలుగు వేల కిలోమీటర్ల సీసీ రోడ్లు వేశామని అన్నారు. మరో నాలుగు వేల కిలోమీటర్ల రోడ్లకు శ్రీకారం చుట్టామని చెప్పారు. డోలీ వెళ్లే ప్రాంతాల్లో రోడ్లు వేసి అంబులెన్స్‌లు వెళ్లేలా చేశామని అన్నారు. సీఎం చంద్రబాబు విజన్‌తో మోదీ సహకారంతో ముందుకు సాగుతున్నామన్నారు. మొగల్తూరులో ప్రధాని జీవన్ జ్యోతి గురించి తెలియదని పవన్ కల్యాణ్ అన్నారు. ఒక్కరోజే వారందరికీ వర్తించేలా చర్యలు తీసుకున్నామని చెప్పారు. ఎండ తీవ్రత వల్ల చాలా మంది ఇబ్బందులు పడతారని అన్నారు. కార్మికులకు 11 గంటల్లోపు పనులు పూర్తి చేసేలా చూడాలని అధికారులను పవన్ కల్యాణ్ ఆదేశించారు. పనులు పెండింగ్‌లో ఉంటే సాయంత్రం నాలుగు గంటల తర్వాత పనులు పూర్తి చేయాలని చెప్పారు. ప్రతి చోట నీడనిచ్చేలా చిన్న పాకలు ఏర్పాటు చేయాలని సూచించారు. అక్కడ ఉన్న పరిస్థితులు బట్టి నీడ పట్టు-న ఉండేలా పని ప్రాంతాల్లో చూసుకోవాలన్నారు. ఓఆర్ఎస్ ప్యాకెట్‌లు కూడా అందుబాటు-లో ఉండేలా చూడాలని సూచించారు. జాతీయ ఉపాధి హామీ పథకం వేతనాలను సీఎం చంద్రబాబు పెంచారని గుర్తుచేశారు.

# నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలి...

**ఎనిమిది గంటల పని దినాన్ని కొనసాగించాలి...**

**కార్మిక చట్టాలకు తూట్లు పొడిచే చట్టాలు తెస్తే కార్మికులు తిరగబడతారు...**

**సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం డిమాండ్...**

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 1 (అక్షరంన్యూస్)



నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలి

ఎనిమిది గంటల పని దినాన్ని కొనసాగించాలి కార్మిక చట్టాలు కు తూట్లు పొడిచే చట్టాలు తెస్తే కార్మిక వర్గం మొత్తం కూడా తిరగబడుతుందని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు మాజీ ఎంపీ తమ్మినేని వీరభద్రం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈరోజు సిపిఎం ఖమ్మం త్రీ టౌన్ కమిటీ ఆధ్వర్యంలో మేడే సందర్భంగా స్థానిక బోస్ సెంటర్లో ఆదిలక్ష్మి కోల్డ్ స్టోరేజ్ లో బహిరంగ సభ జరిగింది ఈ బహిరంగ సభకు అధ్యక్షత సిపిఎం ఖమ్మం 3 టౌన్ కార్యదర్శి భూక్యా శ్రీనివాసరావు వహించారు. ఈ సందర్భంగా ముందుగా సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం కామ్రేడ్ అమరజీవి ఎర్ర శ్రీకాంత్ గారికి ఆయన చిత్రపటానికి పూలమాలవాసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1896లో అమెరికా రాజధాని అయినటువంటి చికాగో నగరంలో ఫ్యాక్టరీల్లో పని చేస్తున్న కార్మికులు తమ 18 గంటల పని దినాన్ని తగ్గించాలని కోరుతూ సమ్మెకు పిలిపు ఇస్తే ఆ సమ్మె సందర్భంగా ప్రదర్శన నిర్వహిస్తుంటే ఆ ఫ్యాక్టరీల యజమాన్యం కార్మికులపై తుపాకీ తూటాలతో కాల్చి చంపారు ఆనాడు నెత్తురైపారుతున్న వరదలో కార్మికులు తమ తెల్లచొక్కాలని విప్పి ఆ పారుతున్న రక్తంలో తమ చొక్కాలను ముంచి ఇదే మా ఎర్రజెండా ఇదే మా కార్మికులు జెండా ఇంక్విలాబ్ జిందాబాద్ విప్లవం వర్ధిల్లాలి అని చెప్పేసి కార్మికులు ఆ నినాదమే ప్రపంచ వ్యాప్తంగా కార్మికుల నినాదమై ఈరోజుకు తమ హక్కుల కోసం నిరంతరం పోరాడుతూనే ఉన్నారు కార్మిక వర్గం అలాంటి కార్మికుల్ని పెట్టుబడి దారి వర్గాలతో ఇప్పుడున్న బిజెపి ప్రభుత్వం కుమ్మక్కై 44 చట్టాలుగా ఉన్న కార్మిక చట్టాలను కుదింపు చేస్తూ కేవలం నాలుగు చట్టాలు చేస్తూ కార్మికుల హక్కుల కాలరాసే విధంగా చట్టాలు రూపొందించింది. కార్మిక వర్గం ఈ మే డే రోజు సందర్భంగా ప్రభుత్వానికి హెచ్చరిక చేస్తున్నాం మీరు గనక ఆ చట్టాలను రద్దు చేసుకోకపోతే పాత చట్టాలను కొనసాగించకపోతే కార్మిక వర్గం ప్రజలు మొత్తం కూడా ఈ ప్రభుత్వాల మీద తిరగబడుతుంది. ఇంకా బీజేపీ ప్రభుత్వం చేసిన నాలుగు చట్టాలలో కార్మికులకు హాని చేసే చట్టాలు ఎక్కువ ఉన్నాయి అంటే ఒక ఫ్యాక్టరీలో పని చేసే కార్మికులు యూనియన్లు పెట్టుకోకుండా సంఘాలు పెట్టుకోకుండా అలాగే తమ సమస్యలపై అధికారులకు వినతి పత్రం ద్వారా సమస్యలు విన్నవించుకోకుండా ఇలాంటి చట్టాలు తెస్తా ఉంది కాబట్టి ఇలాంటి చట్టాలన్నీ వెనక్కి నెట్టకపోతే కార్మిక వర్గం మీద ఈ పెట్టుబడిదారి వర్గం ఇంకా దూకుడుగా ముందుకు పోతుంది కాబట్టి కార్మిక వర్గం మొత్తం కూడా ఐక్యమై పోరాటాలు నిర్వహించాలని కార్మికుల హక్కుల సాధనకై పోరాటాలు చేయాలని పోరాడితే పోయేదేమీ లేదు బానిస సంకెళ్ళ తప్ప అని చెప్పి ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు ఈ సందర్భంగా ఈనెల 25న భారతదేశ మొత్తం సమ్మెకు పిలిపించింది ఈ సమ్మెలో అనేక కార్మిక సంఘాలు పాల్గొంటున్నాయి ఆరోజు మోదీకి కార్మిక సంఘాలు సంగతేంటో తెలుస్తుంది కార్మికులతో పెట్టుకుంటే ఎవ్వరు కూడా చరిత్రలో మిగలలేరని ఇది గమనించాలని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు సాయిబాబా, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్, సిపిఎం ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు యర్రా శ్రీనివాసరావు, సిపిఎం ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్, సిపిఎం ఖమ్మం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదినేని రమేష్, సిపిఎం ఖమ్మం జిల్లా నాయకులు బండారు రమేష్, సిపిఎం రఘునాథపాలెం మండలం కార్యదర్శి ఎస్ నవీన్ రెడ్డి, సిపిఎం ఖమ్మం డివిజన్ కార్యదర్శి వర్గ సభ్యులు వజేనపల్లి శ్రీనివాసరావు , పత్తిపాక నాగ సులోచన, సిపిఎం సీనియర్ నాయకులు బండారు యాకయ్య, షేక్ సైదులు, షేక్ హిమాం, 35 డివిజన్ కార్పొరేటర్ ఎల్లంపల్లి వెంకట్రావు, ఎర్ర రంజిత్, మద్ది సత్యం, సిఐటియు జిల్లా నాయకులు ఎర్ర రమేష్, బండారు వీరబాబు, పోతుజార్జి ఎర్ర మల్లికార్జున్, శీలం వీరబాబు, బండారు సునీత, రంగు హనుమంత చారి, నాయిని నరసింహారావు, సోమవారపు సుధీర్, షేక్ బాబు, వేల్పుల నాగేశ్వరరావు, గబ్బేటి పుల్లయ్య, పాశం సత్యనారాయణ, కొట్టే అలివేలు, భూక్య సుభద్ర, పాశం సైదమ్మ, మీనాల మల్లికార్జున్, తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ, ఆధ్వర్యంలో ఘనంగా మేడే ఉత్సవాలు.




జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) మే 01:ప్రపంచ కార్మికుల దినోత్సవం సందర్భంగా సిపిఐ,ఏఐటీయూ ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో సిపిఐ మండల కార్యదర్శి కావటి యాదగిరి జెండాను ఆవిష్కరించి మేడే ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం జరిగింది.అదేవి దంగా గబ్బెట,కంచనపల్లి కోడూ రు,బానాజీ పేట,నారాయణపు రం,ఇబ్రహీంపురం,కుర్చపల్లి, ఖిలాషాపురం,మేకల గట్టు గ్రామాలలో మేడే ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల నాయకులు మడికంటి సోమన్న గొరిగే సోమయ్య,జనగాల అంజయ్య,వెంకటేశ్వర్లు, సాధం అశోక్,కాయితాల రాములు, పండుగ మల్లేశం,కోన్ రెడ్డి, నర్సిరెడ్డి,సురుగు రమేష్, బిర్రు నాగేష్,తుడి రేణు బాబు, శ్రీనివాస్,బుచ్చన్న, పసుల దానియెల్,కందుకూరు మల్లేశం, నాల్కపల్లి దావీదు, చిట్యాల ఉప్పలయ్య, ఇటికాల అమ్మాజీ, అడ్డూరి శ్రీనివాస్,శాడ ఎల్లయ్య, ఉడుముల జయమ్మ, కావటి కీర్తిక,ముప్పిడి ఎల్లయ్య, శాట్ల మధు తదితరులు పాల్గొన్నా రు.

# ముత్యాలమ్మ,బొడ్రాయి ప్రతిష్టకు వితరణ అందచేసిన.. టిజీ ఐడిసీ చైర్మన్ మువ్వా విజయబాబు





**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మే 1 (అక్షరంన్యూస్)**

పెనుబల్లిబీ శ్రీనివాసపురం గ్రామస్తులు వారి గ్రామంలో ముత్యాలమ్మ మరియు బొడ్రాయి ప్రతిష్ట చేయాలనీ సంకల్పించడం తో టిజీ ఐడిసీ చైర్మన్ మువ్వా విజయబాబు తమ వంతు సహాయంగా యాభై వేల రూపాయలు (50000) వితరణ గా అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పొంగులేటి, మువ్వా అభిమానులు పాల్గొన్నారు..

# ఖమ్మం జిల్లా క్రీడా రంగానికి నూతన శోభ..

**-ఖమ్మం పటేల్ స్టేడియంలో సింథటిక్ ట్రాక్..**

**-నేడు భూమి పూజ చేయనున్న మంత్రి తుమ్మల ..**

**-అంతర్జాతీయ ప్రమాణాలతో ట్రాక్ నిర్మాణం..**


**- 8.50 కోట్లతో ట్రాక్ నిర్మాణానికి శ్రీకారం..**

**-క్రీడా సదుపాయాలు దిశగా తుమ్మల అడుగులు..**


**-జాతీయ అంతర్జాతీయ క్రీడలకు వేదిక కానున్న ఖమ్మం..**

**ఖమ్మం యువత,క్రీడాకారుల్లో ఆనందోత్సాహాలు ..**





ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మే 1 (అక్షరంన్యూస్)



ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియం నూతన శోభను సంతరించుకొనుంది. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి నాగేశ్వరరావు చేతుల మీదుగా శుక్రవారం సాయంకాలం 5-00 గంటలకు సర్దార్ పటేల్ స్టేడియం వేదికగా అథ్లెటిక్ సింథటిక్ ట్రాక్ నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నారు.

రూ 8.50 కోట్ల వ్యయంతో క్రీడాకారుల యువత కోసం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేక చొరవతో ఈ ట్రాక్ నిర్మాణానికి అడుగులు పడ్డాయి. అంతర్జాతీయ ప్రమాణాలతో ఈ ట్రాక్ నిర్మాణానికి కాంగ్రెస్ సర్కారు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దీంతో ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియం జాతీయ అంతర్జాతీయ అథ్లెటిక్స్ కు వేదిక కానుంది.

మౌలిక సదుపాయాల లక్ష్యంగా మంత్రి తుమ్మల అడుగులు..

ఖమ్మం జిల్లా క్రీడాకారులను ప్రోత్సహించేందుకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేక కృషి చేస్తున్నారు. దీనిలో భాగంగా సర్దార్ పటేల్ స్టేడియం తో పాటు మిగతా స్టేడియాలలో అన్ని మౌలిక వసతులు కల్పనకు చర్యలకు పూనుకున్నారు. ప్రప్రదమంగా ఖమ్మం జిల్లా కేంద్రమైన ఖమ్మం నగరంలో సర్దార్ పటేల్ స్టేడియంలో అత్యాధునికంగులతో జాతీయ ప్రమాణాలతో ఈ సింథటిక్ ట్రాక్ నిర్మాణం చేస్తున్నారు. క్రీడాకారులకు అవసరమైన అన్ని సదుపాయాలను సమకూర్చేందుకు ప్రత్యేక ప్రణాళికలు రచిస్తున్నారు.

క్రీడాకారుల్లో ఆనందోత్సాహాలు...

ఖమ్మం జిల్లా కేంద్రంలో కోట్లాది రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న సింథటిక్ ట్రాక్ వల్ల క్రీడాకారులు మెరుగైన నైపుణ్యాలు మెలకువలకు ఎంతగానో ఉపయోగపడుతుంది. యువత క్రీడాకారులకు సింథటిక్ ట్రాక్ మెరుగైన ఫలితాలు సాధించేందుకు ఉపయోగపడుతుంది. శిక్షణకు వజ్రాయుధం లాంటి ఈ ట్రాక్ లక్షలాదిమంది క్రీడాకారులను తయారు చేసేందుకు ఉపయోగపడుతుందని క్రీడాభిమానులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. జాతీయ అంతర్జాతీయ క్రీడలకు వేదిక ఉండే ఈ సింథటిక్ ట్రాక్ అరుదుగా కనిపిస్తుంది. ఖమ్మం నగరంలో దీనిని ఏర్పాటు చేసేందుకు కృషి చేసిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు క్రీడాభిమానులు కృతజ్ఞతలు అర్షద్వానాలు వ్యక్తం చేస్తున్నారు.

సింథటిక్ అథ్లెటిక్ నిర్మాణంతో జాతీయ అంతర్జాతీయ స్థాయి క్రీడలకు వేదిక కానుంది. అథ్లెటిక్ శిక్షణ మరియు పోటీకి మన్నికైన, స్థిరమైన మరియు సురక్షితమైన ఉపరితలాన్ని కలిగి ఉంటుంది. ఇది వేగవంతమైన సమయాలకు, గాయాల ప్రమాదాలను తగ్గిస్తుంది. సింథటిక్ ట్రాక్లు అన్ని వాతావరణాలకు అనుకూలంగా ఉంటాయి, కనీస నిర్వహణ అవసరం మరియు వివిధ అథ్లెటిక్ కార్యకలాపాల కోసం రూపొందించబడతాయి.

సహజమైన అథ్లెటిక్ ట్రాక్తో పోలిస్తే, సింథెటిక్ అథ్లెటిక్ ట్రాక్స్ అథ్లెట్ల కోసం మెరుగైన ఉపరితలాన్ని మరియు సౌకర్యాన్ని సింథటిక్ ట్రాక్ అందిస్తుంది.మట్టి ట్రాక్ లో %జూతీఖ్షిఅషెవ% చేసుకొని సింథటిక్ ట్రాక్ నందు పోటీలలో పాల్గొనినప్పుడు 1.5 %శీ% 2. సెకన్ల తేడాతో మెడల్స్ కోల్పోవటం జరుగుతుంది. అందువలన సింథటిక్ ట్రాక్ నందు అథ్లెటిక్స్ %జూతీఖ్షిఅషెవ% తప్పనిసరి. మట్టి ట్రాక్ నందు %జూతీఖ్షిఅషెవ% చేసుకొని జాతీయ స్థాయి నందు నేరుగా పాల్గొనటం వలన ప్రిలిమినరీ నందు బాగా చేసి ఫైనల్స్ అప్పుడు చేయలేక పతకము కోల్పోవటం జరుగుతుంది. అందువలన జిల్లా స్థాయి నుండి %హూప్త్రశ్రీవ్షిఅఎం% యొక్క %ళ్తూతీఖ్షిఅషెవ% కొరకు సింథటిక్ ట్రాక్ తప్పనిసరి అయినది.అంతే కాకుండా %జ.వీ జఖూ%-2024 లో జరిగిన క్రీడా పోటీలలో రాష్ట్ర స్థాయి లోనే అథ్లెటిక్స్ నందు మన సర్దార్ పటేల్ స్టేడియం నందు శిక్షణ తీసుకున్న క్రీడాకారులు ఎక్కువ (12) బంగారు పతకాలు మన ఖమ్మం జిల్లా వాళ్ళు కావటం గమనార్హం. మన జిల్లా నుండి ఎక్కువ మంది %హూప్త్రశ్రీవ్షిఅఎం% నందు జాతీయ స్థాయి మరియు అంతర్జాతీయ స్థాయి లో పతకములు సాదించుటకు సింథటిక్ ట్రాక్ ద్వారా అనేక అవకాశాలు మెరుగుపడతాయి..

# ఐ.పీ.ఎస్. పాఠశాల విద్యార్థుల విజయకేతనం.




సుల్తానాబాద్, (పెద్దపల్లి జిల్లా) మే 1, అక్షరం న్యూస్.

సుల్తానాబాద్ పట్టణంలోని స్థానిక ఇండియన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థులు బుధవారం ప్రకటించిన పదవ తరగతి ఫలితాల్లో రాష్ట్ర స్థాయి మార్కులతో అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. ఏ సౌజన్య (583), డి నందు ప్రియ (582), ఎన్ రోహిత్ రెడ్డి (582) రాష్ట్రస్థాయి మార్కులు సాధించడమే కాక పరీక్షలకు హాజరైన 53 మంది విద్యార్థులలో 43 మంది విద్యార్థులు 520 కు పైగా మార్కులను సాధించారు. ఫలితాలను సాధించిన విద్యార్థులను విద్యాసంస్థ చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్, ప్రిన్సిపల్ కృష్ణప్రియ అభినందిస్తూ పాఠశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి మార్కులు సాధించడం హర్షనీయమని, విద్యార్థుల విద్యా ప్రగతి ధ్యేయంగా అత్యుత్తమ విద్యా ప్రణాళికతో విలువలతో కూడిన విద్యను అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# 4 లేబర్ కోడ్ లు రద్దయ్యేంతవరకు పోరాడుదాం

చొప్పదండి /కరీంనగర్, మే 01 (అక్షరం న్యూస్ )

చికాగో అమరవీరుల స్ఫూర్తితో కార్మిక వ్యతిరేక చట్టాలపై పోరాడాలని సిఐటియు నాయకులు గంగిపల్లి కుమార్ పిలుపునిచ్చారు. గురువారం రోజున మే 1 వ తేదీన హమాలీల మేడే జెండా కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

మే డే కార్యక్రమమును ఘనంగా నిర్వహించారు

అనంతరం కుమార్ మాట్లాడుతూ పూర్వకాలంలో పోరాడి సాధించుకున్న 29 చట్టాలను కుదించి నాలుగు లేబర్ కోట్లు తీసుకొచ్చింది కార్మికులను దీని వలన ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది నేడు బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు పెట్టుబడిదారులకు అనుకూలంగా మార్చిందని, దీనివలన కార్మికుల పొట్ట కొడుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

స్వాతంత్రం వచ్చి 80 సంవత్సరాలు కావస్తున్న కార్మికులకు కనీస వేతనాలు పీఎఫ్ పనికి భద్రత గుర్తింపు కార్డు లేకపోవడం సిగ్గుచేటు అన్నారు. నూతనంగా తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ జూన్ 20న అన్ని కార్మిక సంఘాల ఆధ్వర్యంలో దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె నిర్వహిస్తున్నామని ప్రజలు కార్మికులు రద్దు అయ్యేంతవరకు పోరాటాలు నిర్వహిస్తామని దీనికి ప్రజలు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో సిఐటియు అమాలి సంఘం నాయకులు శ్రీనివాస్ శేఖర్,పెద్ది రవి,మరిమడ్ల రమేష్, బక్కయ్య,తిరుపతి ,కనకరాజు,అశోక్ కనుకయ్య తదితరులు పాల్గొన్నారు



# తల్లాడ లో ఘనంగా మే డే ఉత్సవాలు ..

ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మే 1 /తల్లాడ (అక్షరంన్యూస్)

తల్లాడ మండలంలో పలుచోట్ల 139 వ

మేడే సందర్భంగా కార్మిక జండాల ఎగరవేసిన కష్టజీవులు కార్మికులు కర్షకులు తల్లాడ సిపిఎం ఆఫీసు వద్ద పార్టీ మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వర రావు జండా ఎగరవేశారు .

ఈ సందర్భంగా మాట్లాడుతూ కార్మికుల

జెండా కష్టజీవుల తమ హక్కుల కోసం సామ్రాజ్యవాదులు పెట్టుబడిదారులకు వ్యతిరేకంగా తిరుగుబాటు పోరాటంలో మరణించిన కార్మికుల రక్తం నుండి వచ్చిన జెండా అని అమెరికా తన సామ్రాజ్యవాద అణచవేతలో చికాగో నగరంలోని హే మార్కెట్లో 18 గంటల పనికి వ్యతిరేకంగా జరిగిన కాల్పుల్లో ఎనిమిది మంది ప్రాణ త్యాగాల ఫలితంగా 8 గంటల పని హక్కును పొందారని కార్మికుల పోరాటాల ఫలితంగా అనేక చట్టాలు వచ్చాయని మనదేశంలో భారతీయ జనతా పార్టీ నరేంద్ర మోడీ ప్రభుత్వం గత పదకొండు సంవత్సరాలుగా కార్మికుల హక్కులను కాలరాస్తూ ఎనిమిది గంటల పని స్వస్తి పలికేలా కాంట్రాక్టు పద్ధతిని తీసుకొచ్చి కార్మికుల పోరాడి సాధించుకున్న నాలుగు చట్టాలను 44 కోడ్ లుగా విభజించి నిర్వీర్యం చేస్తుందని రైతు సంఘాల ఆధ్వర్యంలో 13 నెలల పాటు జరిగిన పోరాటంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కర్షకుల పట్ల ప్రభుత్వం మొండి వైఖరి ప్రదర్శిస్తుందని ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేసి పరిశ్రమలను ప్రైవేటు సంస్థలకు చౌకగా అమ్ముతుందని ప్రభుత్వ రంగంలోకి ప్రైవేటు పెట్టుబడును ఆహ్వానించి కార్మికులకు నష్టం చేసే పని చేస్తుందని ప్రజల మధ్య కులాల మతాల పేరుతో చిచ్చు పెట్టి విభజించి పాలించే ప్రయత్నం చేస్తుందని దీన్ని మనం అందరం దేశంలో ఉన్న 90 శాతం కష్టజీవులు ఐక్యంగా పోరాడి పూర్వీకులు సాధించి పెట్టిన హక్కులను కాపాడుకోవడం కోసం మరో పోరాటం చేయాల్సిన అవసరం వచ్చిందని అన్నారు ప్రస్తుతం పెట్టుబడిదారీ దేశాలు ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోతున్నాయని సోషలిస్టు దేశాలు దీటుగా ఎదుర్కొంటున్నాయని భవిష్యత్తులో మనమందరం ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఎర్రజెండా కార్మిక ఎజెండా పక్షాన పోరాడి మన హక్కులను మన దేశాన్ని కాపాడుకోవలసిన అవసరం మనందరి మీద ఉందని అన్నారు ఈ కార్యక్రమంలో నల్లమోతు మోహన్ రావు షేక్ మస్తాన్ ముచ్చింతల చెన్నయ్య సత్తెనపల్లి నరేష్ చల్లా నాగేశ్వరరావు తమ్మిశెట్టి శ్రీనివాసరావు పులి వెంకట నరసయ్య తదితరులు పాల్గొన్నారు.



# కార్మికుల కష్టాల నుండి పుట్టిందే మేడే

## ఊరు ఉరా ఘనంగా మే డే వేడుకలు

ఓదెల/ పెద్దపల్లి మే 01(అక్షరం న్యూస్ )
కార్మికుల శ్రమను గుర్తిద్దాం
కార్మిక హక్కుల కోసం పోరాడుదాం కార్మికుల కష్టాల నుండి పుట్టిందే మేడే ఓదెల మండలంలో దాదాపు 22 గ్రామాలలో అమలు కార్మికులు వివిధ సంఘాల నాయకులు ఆధ్వర్యంలో మేడే వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా మేడే జెండా ఆవిష్కరణ చేసి ఘనంగా సెల్యూట్ చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ మండల కార్యదర్శి
కోడెం స్వామి ఆధ్వర్యంలో ఘనంగా మేడే వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ

హక్కుల సాధన కోసం కార్మికులు చేసిన పోరాటానికి గుర్తుగా మే డే నిలుస్తుందని ప్రతి కార్మిక వాడల్లోనూ ఎంతో ఘనంగా వేడుకలు జరుపుకుంటారని ఆయా రంగాల్లో పనిచేస్తున్న కార్మికులంతా ఎర్రజెండాలు చేతబూని వేడుకలు జరుపుకోవడం ఓ ఆనవాయితీగా వస్తుందని అందులో భాగంగా ముందుగా ఓదెలు మండల కేంద్రంలో అనంతరం కనగర్తి, మడక, కొలనుర్, మరియు ఊరు ఊర వివిధ రంగాలలో పనిచేస్తున్న కార్మికులతో కలిసి ఎర్రజెండా ఎగరవేసిన సిపిఐ యువ నేత జిల్లా కార్యవర్గ సభ్యులు ఓదెల మండల కార్యదర్శి కోడెం స్వామి అన్నారు

హక్కుల సాధన కోసం కార్మికులు చేసిన పోరాటానికి గుర్తుగా మే డే నిలుస్తుంది. ఆధునిక టెక్నాలజీ యుగంలో చాలా మంది కార్మికుల చేత చేయించుకోవాల్సిన పనులను సాంకేతికత సహాయంతో చేయించుకుంటున్నారు. అయితే ఎంత టెక్నాలజీ ఉన్నా ఎవరు చేయాల్సిన పనులు వారు చేయాల్సిందే. నిర్మాణ రంగంలో తాపీ మేస్త్రీ, ప్లంబర్, ఎలక్ట్రీషియన్, సెంట్రింగ్, ఫాల్ సీలింగ్, పెయింటర్, టైల్స్ ఫిట్టింగ్ చేసేవారి పాత్ర కీలకం అన్నారు.

అన్ని రంగాల కార్మికులను గౌరవిద్దాం..
మనం ఎంత అభివృద్ధి చెందినా కార్మికులను ఎప్పుడూ చిన్నచూపు చూడకూడదు. టెక్నాలజీతో పనులు వేగంగా చేసుకోవచ్చు కానీ కార్మికులు శ్రమతో చేయాల్సిన పనులు ఎన్నో ఉన్నాయి. కార్మికులు ఎవరికి



వారు అప్డేట్ అయ్యి ఇతర పనుకు వెళ్తే నిత్యం అవసరం అయ్యే ప్లంబర్, ఎలక్ట్రీషియన్, మేస్త్రీ, పెయింటర్ వంటి పనులపై తీవ్ర ప్రభావం పడుతుంది. ఆటోలు, క్యాబ్ డ్రైవర్లు, ఫుడ్, గ్రాసరీ, కొరియర్ డెలివరీ బాయ్స్ ఎవరి స్థాయిలో వారు దేశాభివృద్ధిలో భాగస్వాములు అవుతున్నారు. అందువల్లే మన పనులు అనుకున్న సమయానికి పూర్తవుతున్నాయన్న విషయం గుర్తుంచుకోవాలి మేడే స్ఫూర్తిగా కార్మికులు హక్కులో కోసం నిరనంతరం పోరాడుదాం అని స్వామి పిలునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఓదెల మండల గ్రామ శాఖ కార్యదర్శి సూత్రాల స్వామి మండల కార్యవర్గ సభ్యులు రామడుగు వెంకటేష్ హరిపురం గ్రామ శాఖ కార్యదర్శి తుమ్మల సదయ్య కొలనూరు కౌన్సిల్ సభ్యులు పల్లె గట్టయ్య మరియు మహిళా కార్మికులు వివిధ గ్రామాల అమాలి కార్మికులు కార్యవర్గ సభ్యులు అధ్యక్షులు ఉపాధ్యక్షులు భారీ ఎత్తున పాల్గొన్నారు

# కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం

**కుల గణనకు తెలంగాణయే మోడల్**
**మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్, రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు గీకురు రవీందర్**



**కరీంనగర్/చిగురుమామిడి/మే 01(అక్షరం న్యూస్)**
జనాభా లెక్కల్లో కుల గణన కూడా చేపట్టాలని కేంద్ర కెబినెట్ సమావేశంలో నిర్ణయం తీసుకోవడాన్ని మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గీకురు రవీందర్ స్వాగతిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రములో ఏర్పాటు చేసిన పత్రికా సమావేశములో ఆయన మాట్లాడుతూ దేశంలో కుల జనాభా తెలుసుకునేందుకు కుల గణన చేపట్టాలని కాంగ్రెస్ పార్టీతో పాటు విపక్షాలు డిమాండ్ చేస్తున్నాయన్నారు. కాంగ్రెస్ పార్టీ గత పార్లమెంట్ ఎన్నికల్లో కుల గణన ప్రధానాంశంగా ప్రచారం చేస్తూ కామారెడ్డి డిక్లరేషన్ నిర్ణయం కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచాయన్నారు. బీసీ సంఘాలు కేంద్రం కుల గణన చేపట్టెందుకు చర్యలు తీసుకోవాలని సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేయడం, బీసీ సంఘాల ఆధ్వర్యములో గత మాసములో జంతర్ మంతర్ లో జరిగిన అఖిల పక్ష మహా ధర్నాతో పాటు అనేక పోరాటలతో కేంద్ర ప్రభుత్వముపై ఒత్తిడి మేరకు ఎట్టకేలకు కుల గణన చేపట్టడం హర్షనీయమని ఆయన అన్నారు. ఇది కాంగ్రెస్ పార్టీతో పాటు బీసీ సంఘాల పోరాట ఫలితమన్నారు. దేశములోని ఓబీసీలు, బీసీలు సామాజికంగా రాజకీయంగా, ఆర్థికంగా బలోపేతం కావడం విద్యా, ఉద్యోగ అవకాశాలు పొందుతారన్నారు. ఇడబ్ల్యూఎస్ కు 10 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ తీసుకున్న నిర్ణయానికి ఎలాంటి ఆటంకాలు లేకుండా అమలు చేసిందన్నారు. అలాగే సుప్రీం కోర్టు 50శాతం రిజర్వేషన్ మించకూడదనే నిబంధనను పార్లమెంట్ తీర్మానముతో సడలించాలన్నారు. కుల గణనకి నిర్ధిష్ట కాల పరిమితి నిర్ణయించాలని, గణన నిర్వహణకు తగిన బడ్జెట్ కేటాయించాలని సత్వరమే కులగణన ప్రక్రియ పూర్తయ్యేందుకు చిత్తశుద్ధితో తగిన కార్యాచరణ తీసుకోవాలన్నారు. ఈ పత్రిక సమావేశములో బీసీ సంక్షేమ సంఘం మండల ప్రెసిడెంట్ శ్రీరామోజు రాజకుమార్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బుర్ర శ్రీనివాస్, బీసీ సంఘ నాయకులు పెసరు శ్రీనివాస్, పోతర్ల శివాంజనేయులు, చౌదరి రాజేశం తదితరులు పాల్గొన్నారు.

# వాడవాడనా జై బాపు విజయవంతం ఉద్యమ స్ఫూర్తిని చాటిన కాంగ్రెస్ శ్రేణులు..




## డిసిసి అధ్యక్షుడు దుర్గాప్రసాద్

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 1 (అక్షరంన్యూస్)

ప్రజల హక్కులకు భంగం కలిగిస్తున్న బిజెపి పాలకుల అప్రజాస్వామిక విధానాలను తిప్పి కొట్టాలని ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లిదుర్గాప్రసాద్లి ప్రజలకు పిలుపునిచ్చారు. మాజీ ఎమ్మెల్సీ లిబాలసాని లక్ష్మీనారాయణవిభజన విధానాలను బిజెపి విడనాడాలని డిమాండ్ చేశారు. లి36 డివిజన్ ఎర్రం బాలగంగాధర్ తిలక్, 32 డివిజన్ దేవత శంకర్ నాయక్, 17 డివిజన్ ధనల వెంకటరమణ,27 డివిజన్ దొడ్డా నగేష్ ఆధ్వర్యంలోఈ కార్యక్రమం మొదలయింది...రాజ్యాంగాన్ని అవమానపరుస్తూ,రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీస్తూ, అప్రజాస్వామిక పాలన సాగిస్తున్న బిజెపి విధానాలను నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీజై బాపు, జై భీమ్, జై సంవిధాన్
కార్యక్రమాలను కాంగ్రెస్ పార్టీ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచనల మేరకు ఖమ్మం నగరంలో వాడవాడన నిర్వహించింది.
ఖమ్మం త్రీ టౌన్ ఏరియాలో అన్ని డివిజన్లో కాంగ్రెస్ పార్టీ నిరసన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించిందని త్రీ టౌన్ ఏరియా కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ లియర్రం బాల గంగాధర్ తిలక్ ను దుర్గాప్రసాద్ అభినందించారు.

ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ



ఎలిబ్లాక్ అధ్యక్షుడు, ఖమ్మం 3 టౌన్ ఏరియా కో-ఆర్డినేటర్
యర్రం బాలగంగాధర్ తిలక్లి త్రీ టౌన్ ఏరియా కాంగ్రెస్ పార్టీ నేతలకు, శ్రేణులకు పాల్గొన్న ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు

కార్యక్రమంలో ఎస్సీ సెల్ అధ్యక్షులు బొడ్డు బొందయ్య, బీసీ సేల్ అధ్యక్షుడు పుచ్చకాయల వీరభద్రం, సేవాదళ్ అధ్యక్షులు గౌస్, కార్పొరేటర్లు :- మల్లీది వెంకటేశ్వర్లు, చామకూరి వెంకటేశ్వర్లు, కన్న%శీ% వైష్ణవి ప్రసన్న కృష్ణ,గజ్జల లక్ష్మీ వెంకన్న,, కొప్పుర సరిత ఉపేందర్, ఎండి ముస్తఫా, బీసీ సెల్ నగర అధ్యక్షులు బాణాల లక్ష్మణ్, ఏఎంసీ డైరెక్టర్ బోజడ్ల, సత్యనారాయణ, ఓబిసి జిల్లా వైస్ ప్రెసిడెంట్ గజ్జి సూర్యనారాయణ, మాజీ కార్పొరేటర్ రూణావత్ రమాదేవి, మాజీ కౌన్సిలర్ బెదదం సత్యనారాయణ, నాయకులు:- ధనాల పేరయ్య యేసుబోయిన శ్రీశైలం, నీలం కృష్ణ, కల్వకుంట గోపాల్, బొమ్మ ఉదయ్,అరవపల్లి శివ,లక్కీ ఉపేందర్, బూరెల లక్ష్మీనారాయణ, సాధు శంకర్, నల్లపు శ్రీనివాసు వెన్నుపండు,
ఎస్ కె యూసఫ్, ఎస్ కె రజ్జి, పట్టాభి, పత్తికొండ శ్రీనివాసు, సముద్రాల శ్రీనివాసు, తోళ్ళ కుటుంబరావు, తోళ్ల రాకేష్, ముద్దు కృష్ణ చట్టు మంగ, బాలిన శ్రీనివాస్ ఆకుల సతీష్ బొమ్మగాని సైదులు సుదర్శన్ కడలి పరబ్రహ్మం గోనబత్తుల వెంకటేశ్వర్లు గట్టు సత్యనారాయణ రేగు లింగస్వామి గెల్లా కృష్ణవేణి,మాడిశెట్టి మదన్,దేవత దివ్య , పిలుట్ల వెంకన్న మామిడాల మహేష్ దయ్యాల నాగేశ్వరరావు ప్రసన్న,, శ్రీదేవి,కుమ్మరి కుంటలు వంశీ సుమ, చల్లా
రాకేష్ తుపాకుల నాగేశ్వరావు గోపి,లక్ష్మణ్, తురక వీరభద్రమ్మ, పిడుగు ల్లికార్జున్
పిడుగు ఉపేందర్, లింగస్వామి జానీ సురేషు పుల్లయ్య , ఎస్ కె జానీ, గంగాధర్, ఎస్ కె, జహీర్, దిరిశాల శ్రీనివాస్,, తదితరులు పాల్గొన్నారు.

## బాధ్యతలు స్వీకరించిన మెజిస్ట్రేట్ రవికుమార్.




**భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / మే 1 / అక్షరం లీగల్ న్యూస్ -**
: కొత్తగూడెం రెండవ అదనపు జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్
గా బి. రవికుమార్ గురువారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ను మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్ఛం అందజేశారు. ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి కె.కిరణ్ కుమార్ పాల్గొన్నారు. అనంతరం కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ, సీనియర్, జూనియర్ న్యాయవాదులు మెజిస్ట్రేట్ రవికుమార్కు శుభాకాంక్షలు తెలిపారు.

## జిల్లా ప్రధాన న్యాయమూర్తిని కలిసిన ట్రైనీ కలెక్టర్ .

భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / మే 1 / అక్షరం లీగల్ న్యూస్ - :: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ ను గురువారం ట్రైనీ కలెక్టర్ సౌరబ్ శర్మ ఐ. ఏ. ఎస్. మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ కార్యక్రమం లో స్పెషల్ జ్యూడిషల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ మెందు రాజమల్లు పాల్గొన్నారు.



# సామ్రాజ్యవాద శక్తుల చేతిలో మగ్గుతున్న శ్రామికవర్గాన్ని రక్షించేది 'ఎర్ర జెండానే'...

**ప్రపంచ వ్యాప్తంగా జరుపుకునే ఏకైక పండుగ 'మేడే' ..**
**చికాగో అమరవీరుల స్ఫూర్తితో కార్మిక, కర్షకులు రాజ్యాధికారంకోసం పోరాడాలి.**
**కమ్యూనిస్టులు బలపడితేనే పేదవర్గాలకు న్యాయం.**
**కొత్తగూడెంలో రెపరెపలాడిన 'అరుణ పతాక'...**
**సిపిఐ, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఘనంగా మేడే ఉత్సవాలు..**
**అరుణమయమైన కొత్తగూడెం పురవీధులు..**
**283 కేంద్రాల్లో ఎగిరిన ఎర్రజెండా..**

**సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు.**



అహీమ్, రమణమూర్తి, నిమ్మగడ్డ వెంకటేశ్వర్ రావు, మాచర్ల శ్రీనివాస్, పోరెడ్డి శ్రీనివాసరెడ్డి, ధర్మరాజు, యూసుఫ్, నేరెళ్ల శ్రీనివాస్, బోయిన విజయ్ కుమార్, లక్ష్మి, ధనలక్ష్మి, భాగ్యలక్ష్మి, షాహీన్, బత్తుల సత్యనారాయణ, నేరెళ్ల రమేష్, ఆరెల్లి కృష్ణ, అబ్బులు, జహీర్, విజయలక్ష్మి, సప్పిడి కోటేశ్వరరావు, షమీమ్ తదితరులు పాల్గొన్నారు.

భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / మే 1 / అక్షరం న్యూస్ - : కొత్తగూడెం నియోజకవర్గ పరిధిలోని కార్మిక క్షేత్రాలు, కార్మిక వాడలు, ఉద్యోగ క్షేత్రాలు, బస్తీలు, గ్రామాల్లో ఎర్రజెండా రెపరెపలాడింది. సిపిఐ, అనుబంధ ప్రజాసంఘాలు, ఏఐటీయూసీ అనుబంధ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో గురువారం నియోజకవర్గ వ్యాప్తంగా 283 కేంద్రాల్లో మేడే ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. పార్టీ కార్యాలయాలు, విద్యానగర్ బైపాస్ రోడ్డు, గ్రామపంచాయతి కార్యాలయం, ఆటో, హమాలీ, సింగరేణి ప్రధాన కార్యాలయం, రైతుబజార్, భవన నిర్మాణ కార్మికుల అడ్డా తదితర ప్రధాన సెంటర్లలో సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు మేడే జెండాను ఆవిష్కరించారు, చికాగో అమరవీరులకు నివాలులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సభల్లో కూనంనేని మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా జరుపుకునే ఏకైక పండుగ మేడే అని అన్నారు. 1886 లో అమెరికాలోని చికాగో నగరంలో ఎనిమిది గంటల పనివిధానంకోసం జరిగిన సమ్మె సందర్భంగా పాలకులు, యాజమాన్యం జరిపిన కాల్పుల్లో మరణించిన కార్మికుల రక్తంతో తడిసిందే ఈ ఎర్రజెండా అని పేర్కొన్నారు. వారి అమరత్వంతోనే ఎనిమిది గంటల పనివిధానంతోపాటు అనేక కార్మిక చట్టాలు, హక్కులు ఏర్పడ్డాయని, చికాగో అమరుల స్ఫూర్తితో భారతదేశంతో పాటు ప్రపంచ వ్యాప్తంగా జరిగిన ఉద్యమాలకు ఏలికలు దిగిరాక తప్పలేదన్నారు. బ్రిటీష్ రాజ్యంలో, ఆ తర్వాత స్వతంత్ర భారతంలో పోరాడి, త్యాగాలు చేసి సాధించుకున్న కార్మికుల హక్కులను ఏకమొత్తంగా బిజెపి ప్రభుత్వం రద్దు చేసే కుట్రలకు పాల్పడుతోందని విమర్శించారు. చట్టసభల్లో ఉన్న మందబలంతో కార్మిక, ఉద్యోగ, ప్రజా, రైతు వ్యతిరేక చట్టాలను తీసుకువచ్చిందని, లాభాల్లో నడుస్తున్న సింగరేణి గనులు, రవాణా, టెలికాం, రైల్వే, బ్యాంకులు, ఎలసి, రక్షణ రంగం, ఇస్రో లాంటి తదితర ప్రభుత్వరంగ సంస్థలను కూడా ఆదాని, అంబానీ లాంటి పెట్టుబడిదారులకు అప్పణంగా కట్టబెట్టిందని విమర్శించారు. ప్రజల కోసం కాకుండా ఆర్థిక బకాసురులకు, ఆర్థిక నేరగాళ్ళగా మోడీ ప్రభుత్వం కొమ్ముకాస్తోందని ఆరోపించారు. కులాలు, మతాలు, ప్రాంతాల మధ్య విద్వేషాలు రెచ్చగొడుతూ పబ్బంగడుకుంటుందేతప్ప దేశ ప్రజలకు మోడీ ప్రభుత్వం చేసింది శూన్యమని అన్నారు. రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని అంతం చేసేలా బిజెపి వ్యవహరిస్తోందని, దీన్ని తిప్పికొట్టాల్సిన అవసరం ఉందని, సామ్రాజ్యవాద శక్తుల చేతిలో మగ్గుతున్న శ్రమకవర్గాన్ని రక్షించేది ఎర్ర జెండానేని అన్నారు. 139 వ మేడే స్ఫూర్తితో ప్రజాస్వామ్య రక్షణ, కార్మిక హక్కులు, ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణ కోసం కమ్యూనిస్టు పార్టీ నిర్వహించే పోరాటాల్లో ప్రజలు





భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమాల్లో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, జిల్లా కార్యవర్గ సభ్యులు దుర్గరాసి వెంకటేశ్వర్లు, చంద్రగిరి శ్రీనివాసరావు, సలిగంటి శ్రీనివాస్, జిల్లా సమితి సభ్యులు వాసిరెడ్డి మురళి, కంచర్ల జమలయ్య, జి వీరాస్వామి, జి నగేష్, కందుల భాస్కర్, భూక్యా శ్రీనివాస్, రత్నకుమారి, పొలమూరి శ్రీనివాస్, దీటి లక్ష్మీపతి, బానోత్ గోవిందు, వంగ వెంకట్,



## మదర్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాలలో ఇంటర్వ్యూ స్కిల్స్‌పై అవగాహన



**పెద్దపల్లి రూరల్ మే 1 అక్షరం న్యూస్**

మదర్ థెరిస్సాఇంజనీరింగ్ కళాశాలలో టాస్క్ వారి ఆధ్వర్యంలో ఇంటర్వ్యూ స్కిల్స్ అను అంశం పై ప్రోగ్రాం ను నిర్వహించారు. రిసోర్స్ పర్సన్ శ్రీనివాస్ గారు మాట్లాడుతూ నేటి ఆధునిక ప్రపంచంలో ఇంటర్వ్యూ స్కిల్స్ ఉద్యోగ సాధనలో ఎంతో కీలక పాత్ర పోషించుతుందని పేర్కొన్నారు. కళాశాల చైర్మన్ ఎడవెల్లి నవీన్ గారు మాట్లాడుతూ తమ కళాశాలలో మారుతున్న కాలానికి అనుగుణంగా అత్యధునిక ప్రయోగశాలలు మరియు మౌలిక సౌకర్యాలు కల్పించబడుతున్నాయని పేర్కొన్నారు. కళాశాల డైరెక్టర్ ఏ. నవత గారు మాట్లాడుతూ టాస్క్ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ టి.శ్రీనివాస్ గారు మాట్లాడుతూ తమ కళాశాలలో విద్యార్థుల యొక్క నైపుణ్యం పెంపొందించడంలో భాగంగా ఇటువంటి ప్రోగ్రాం లు నిర్వహించి అధిక సంఖ్యలో ఉద్యోగ నియామకాలలో ముందున్నామని పేర్కొన్నారు. ఇందులో భాగంగా కళాశాల అకౌంట్స్ ఆఫీసర్ పి.పవన్ కుమార్, ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ కె.వెంకటేశ్వర్లు, అధ్యాపకులు, మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## చికాగో అమరుల స్ఫూర్తితో కార్మిక, కర్షక హక్కుల రక్షణకై పోరాడుదాం..:-

**మేరుగు చంద్రయ్య, రాష్ట్ర నాయకులు అఖిల భారత రైతు సంఘం (ఏఐకేఎంఎస్)**





**జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 1 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

అంతర్జాతీయ కార్మిక దినోత్సవాన్ని గురువారం ప, "ఐ ఎఫ్ టి యు" జాతీయ కమిటీ పిలుపుమేరకు సిపిఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఉమ్మడి రామగుండం మండలం లోని పలు గ్రామాలలో మేడే జెండాలని ఎగురవేశారు. రామగుండం అంతర్గాం పొట్యాల బ్రాహ్మణపల్లి పెద్దంపేట గోలివాడ తదితర గ్రామాల్లో ఎర్రజెండాలు ఎగురవేశారు. ఈ సందర్భంగా "అఖిల భారత రైతుకుల సంఘం" రాష్ట్ర నాయకులు మేరుగు చంద్రయ్య హాజరై, పెద్దంపేట గ్రామంలోని సిపిఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ కార్యాలయ ఆవరణలోని మేడే జెండాను ఎగురవేసి చికాగో అమరవీరులకు రెండు నిమిషాలు మౌనం పాటించడం జరిగింది, అనంతరం మేడే ప్రాముఖ్యతను వివరిస్తూ.. నేడు బిజెపి ఆర్ఎస్ఎస్ మోడీ సర్కార్ ఫాసిస్ట్ పాలన కార్మిక వర్గానికి, రైతాంగానికి ఇతర పీడిత వర్గాలకు శాపంగా మారిందని దుయ్యబట్టారు, అలాగే లేబర్ కోడ్ లను రద్దుచేసి గత కార్మిక చట్టాలను కొనసాగించాలని, సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని, ప్రభుత్వ రంగ పరిశ్రమల అమ్మకాన్ని ఆపాలని డిమాండ్ చేశారు, ఇంకా గ్రామంలోని ఇతర మేడే జెండాలను సిపిఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా, డివిజన్, మండల నాయకులు పైడిపల్లి రమేష్, పెద్దంపేట గ్రామ మాజీ తాజా ఉపసర్పంచ్ కోడిపుంజుల భూమేష్, బుష్పాక దేవయ్య, మాలెం తిరుపతి, ఈదునూరి బాబు, నల్లతీగల రమేష్, ఎస్ రామచంద్రం లు ఎగురవేశారు, అంతర్గాం మండల కేంద్రంలోని పార్టీ ఆఫీస్ ఆవరణలో మేడే జెండాను బొతు ఆనంద్, బ్రాహ్మణపల్లి లో కొల్లూరి మల్లేష్, పొట్యాల లో వేల్పుల సాంబన్న, విలేజ్ అంతర్గంలో టి రాజ కొమురయ్య, గోలి వాడలో ఎండి నజీరుద్దీన్ లు ఎగరవేశారు, అలాగే రామగుండం టౌన్ లోని అంబేద్కర్ చౌక్ వద్ద మేడే జెండాను సమ్మెట తిరుపతి ఎగురవేశారు.ఇంకా ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పైడిపల్లి అమృతమ్మ, జంపయ్య, పవన్, ఇస్లావత్ కిషన్, భూక్య కిషన్, భూక్య అనిల్, తాళ్లపూడి కృష్ణ, ఇస్లావత్ గణేష్, భూక్య ఈశ్వర్, ఎండి సలీం, సయ్యద్ గౌసోద్దీన్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# కులగణనతో దేశంలో సామాజిక ఐక్యత బలపడుతుంది

**...కులగణనకు కాంగ్రెస్ వామపక్షాలు తొలినుంచీ వ్యతిరేకం ... బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ కుమార్**



**పెద్దపల్లి టౌన్ మే 01 అక్షరం న్యూస్**

భారతదేశ వ్యాప్తంగా జనగణన తో పాటే కుల గణనను చేయడానికి కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తూ బీజేపీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి పెద్దపల్లి అసెంబ్లీ ఇంచార్జ్ దుగ్యాల ప్రదీప్ కుమార్ సూచన మేరకు గురువారం పెద్దపల్లి పట్టణ మరియు మండల శాఖల ఆధ్వర్యంలో పెద్దపల్లి జెండా చౌరస్తాలో మోడీ చిత్ర పటానికి పాలాభిషేకం చేయడం జరిగినది.బిజెపి నాయకులు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా జనాభా లెక్కలతోపాటు కులగణనను చేపట్టాలని మోదీ సర్కారు కీలక నిర్ణయం తీసుకుంది పారదర్శకతతో దేశవ్యాప్తంగా కులగణన చేయడం ద్వారా రాజకీయ ప్రయోజనాలకంటే సామాజిక అభివృద్ధికే పెద్దపీట వేస్తున్నట్టు ప్రకటించింది కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలు వారి స్వార్ధ రాజకీయ కారణాలతో కులాల లెక్కలు తీశాయి ఇలాంటి వాటితో సమాజంలో సందేహాలు చాలా ఉంటాయి కానీ మోడీ నేతృత్వంలోని బిజెపి ప్రభుత్వం దేశంలో సామాజిక ఐక్యత దెబ్బతినకుండా ఉండాలన్న లక్ష్యమే ధ్యేయంగా కులగణను చేపట్టడం జరుగుతుంది కులగణనకు కాంగ్రెస్ తొలినుంచీ వ్యతిరేకం బిజెపి ప్రభుత్వం జరిపే జన కులగణనతో దేశం పటిష్ఠంగా మారుతుంది ఏ వర్గాన్నీ నొప్పించకుండా 10 శాతం ఈడబ్ల్యూఎస్ కోటాను మేం తీసుకొచ్చాం అదేవిధంగా అందరికీ న్యాయం జరిగేలా కుల గణన ఉంటుంది అని కేంద్ర సమాచార మంత్రి అశ్విని వైష్ణవ్ చెప్పడం జరిగింది అన్నారు కేంద్ర ప్రభుత్వం జనాభా లెక్కలతోపాటే కులగణనను నిర్వహించాలని తీర్మానించారు తెలంగాణ కర్ణాటకల్లో కులగణన కాంగ్రెస్ జరిపిన కుల అస్తవ్యస్తంగా ఉంది అది కేవలం వారి రాజకీయంగా స్వార్థం కోసం చేశారు అన్నారు స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి చేపట్టిన జనాభా లెక్కల్లో కులగణనను చేర్చలేదు 2010లో అప్పటి ప్రధాని మన్మోహన్‌సింగ్ నేతృత్వంలో జరిగిన కేంద్ర క్యాబినెట్ సమావేశంలో కుల గణనపై నిర్ణయం తీసుకుంటామని చెప్పారు ఆమేరకు లోక్‌సభకు హామీ ఇచ్చారు కానీ మంత్రివర్గ ఉపసంఘాన్ని ఏర్పాటు చేసి కులగణనకు బదులు సామాజిక ఆర్థిక సర్వే(ఎసఈసీసీ)-2011ను నిర్వహించారని అన్నారు కేవలం రాజకీయ ప్రయోజనాల కోసమే కాంగ్రెస్ నేతృత్వంలోని కూటమి కులగణనను వాడుకుంటున్నాయి అని ఆయన ఆరోపించారు జనగణన కేంద్ర ప్రభుత్వ బాధ్యత అన్నారు జనగణన రాజ్యాంగం బద్దంగా చేస్తోంది అన్నారు రాజకీయాల వల్ల మన సామాజిక ఐక్యత దెబ్బతినకుండా ఉండేందుకు కులగణనను జనాభా లెక్కల్లో భాగంగా పారదర్శకంగా నిర్వహించాలని కేంద్ర క్యాబినెట్ నిర్ణయించింది అన్నారు ఉత్తుత్తి సర్వేలు జరపడం తమ లక్ష్యం కాదని తెలిపారు. తాము జరిపే జనగణన కులగణనతో దేశ సామాజిక ఆర్థిక నిర్మాణం పటిష్ఠం అవుతుందని దేశం అభివృద్ధి పథంలోకి పయనిస్తుందన్నారు దేశ సమాజ ప్రయోజనాలకు విలువలకు మోదీ ప్రభుత్వం ఎంత కట్టుబడి ఉందో ఈ నిర్ణయంతో స్పష్టమవుతుందన్నారు ఈకార్యక్రమంలో శిలారపు పర్వతాలు తంగేడ రాజేశ్వర్ రావు పోల్సాని సంపత్ రావు మేకలశ్రీనివాస్ కావేటి రాజగోపాల్ ఈర్ల శంకర్ వొల్లే తిరుపతి రాజాం మహంత కృష్ణ పూరేళ్ల రాజేశం ఉప్పుకిరన్ ఎర్రోళ్ల శ్రీకాంత్ బొడ్డుపల్లి కుమార్ జాపతి శ్రీనివాస్,గాదాసి సతీష్ ఉమేష్ వేణు బొడ్డుపల్లి సంపత్ పడాల శ్రీనివాస్ బొడ్డుపల్లి కుమార్ బొడ్డుపల్లి అంజి,పొగుల రాజు కుక్క అంజి శివ సాయి శివయ్య,జె.సంపత్ అజయ్ నాయక్ మహేష్ వంశీ సురేష్ సతీష్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# బహిరంగ ప్రదేశాల్లో మద్యంపై నిషేధాజ్ఞలు కొనసాగింపు....

**అనుమతి లేని డ్రోన్,డిజె సౌండ్స్ పై చర్యలు........**

**రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు : పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా**

**జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 1 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**



సాధారణ పౌరులు ప్రధానంగా మహిళలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని రామగుండం కమిషనరేట్ పరిధిలో మంచిర్యాల, పెద్దపల్లి జోన్ లలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం పై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలను పొడిగిస్తున్నామని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఒక ప్రకటనలో తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి మద్యం ప్రియులు పాల్పడుతున్న ఆగడాలపై పలు ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో ఈ చర్యలు తీసుకున్నామని తెలపడం జరిగింది. మద్యం సేవించి వీధుల్లో రోడ్లపైన అసభ్య పదజాలంతో మాట్లాడటం, అన్ని వర్గాల ప్రజలకు ఇబ్బందిగా పరిణమి%శీ%చి%శీ%దని, మద్యం ప్రియులు ఆగడాలకు కళ్లెం వేయడంలో పాటు ప్రజల భద్రత రక్షణ కోసం నిషేధాజ్ఞలు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. లిఈ నిషేధాజ్ఞలు 01-05-2025 నుండి 01-06-2025 వరకులి కొనసాగుతాయని తెలిపారు. పరిస్థితుల ప్రభావం దృష్ట్యా ఈ కాలం పరిమితి పొడిగించబడే అవకాశం ఉందని అన్నారు. (భారతీయ న్యాయ సంహిత) %దీచీ% 223, హైదరాబాద్ నగర పోలీసు చట్టం, 1348 ఫసలీ నిబంధనలను అనుసరించి నిషేధాజ్ఞలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సిపి హెచ్చరించారు డీజే ,డ్రోన్ లపై నిషేధాజ్ఞలు పొడగింపు....రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో మంచిర్యాల, పెద్దపల్లి జోన్ లలో డీజే సౌండ్ ల వినియోగంపై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలు పొడగించమని అని సిపి తెలిపారు. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశామని అన్నారు. చిన్నపిల్లలు వృద్ధులు రోగులు, విద్యార్థుల విద్యాభ్యాసానికి భంగం కలగకుండా, శబ్ద కాలుష్యం నుంచి కాపాడేందుకు భారీ సౌండ్ లతో కూడిన డిజె సౌండ్ వినియోగం పై నిషేధాజ్ఞలు విధించారు. వివిధ కార్యక్రమాల సందర్భంగా ప్రజల సమీకరణ, ప్రదర్శనల కోసం డీజే సౌండ్ల్ వినియోగిస్తున్నారని అయితే వివిధ కార్యక్రమాల నిర్వహణకు మైక్ సెట్ వినియోగం తప్పనిసరి అని అనిపిస్తే సంబంధిత డివిజన్ ఏసిపి ల అనుమతి పొందాలని సూచించారు. ఏయే ప్రాంతాల్లో ఏ మేరకు ఏ స్థాయిలో మైక్ సెట్ లో వినియోగించాలో ఉన్నాయని పేర్కొన్నారు. లిఈ నిషేధాజ్ఞలు 01-05-2025 నుండి 01-06-2025 వరకులి కొనసాగుతాయని తెలిపారు పరిస్థితుల ప్రభావం ఈ కాలం పరిమితి పొడిగించబడే అవకాశం ఉందని అన్నారు. (భారతియ న్యాయ సంహిత) %దీచీ% 223, హైదరాబాద్ నగర పోలీసు చట్టం, 1348 ఫసలీ నిబంధనలను అనుసరించి నిషేధాజ్ఞలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సిపి హెచ్చరించారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు.. రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి, మంచిర్యాల జోన్‌ల పరిధిలో రామగుండం పోలీస్ కమిషనరేట్ 7 (1), 2016, యాక్ట్, 22 (1) నుండి మరియు 22 (2) -ఉ ( ఎ), -22 (3) సిటీ పోలీస్ యాక్ట్, 1348 - ఫాస్లి సెక్షన్ 30 పోలీస్ యాక్టు 1861 ప్రకారం తేది 01-05-2025 ఉదయం 6:00 నుండి 01-06-2025 ఉదయం 6 గంటల వరకు ఆమలులో వుంటుంది. అని రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా ఒక ప్రకటన లో తెలిపారు. రామగుండం కమిషనరేట్ పరిధిలో ఎలాంటి ధర్నాలు, ర్యాలీలు, రాస్తారోకోలు, సభలు, సమావేశాలు నిర్వహించకూడదు. పైన పేర్కొన్న కార్యక్రమాల నిర్వహణకు ముందుగా పోలీస్ అధికారుల అనుమతి తీసుకోవాలి, బంద్ ల పేరిట వివిధ కారణాలను చూపుతూ బల వంతంగా వివిధ సంస్థలు, కార్యాలయాలను మూసి వేయాలని ఒత్తిడి, బెదిరింపులకు గురిచేసే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటాము. మరియు శాంతిభద్రతల పరిరక్షణ నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని పోలీస్ కమిషనర్ సూచించారు

# డీఎం అండ్ హెచ్ ఓ పై అక్రమ కేసు సమంజసం కాదు

**... జిల్లా కేంద్రంలో ని ప్రభుత్వ ఆసుపత్రిలో నల్ల బ్యాడ్జీలతో ఉద్యోగుల నిరసన**

**.... ముక్తకంఠంతో ఖండించిన ఆస్పత్రి ఉద్యోగులు**

**పెద్దపల్లి టౌన్ మే 1అక్షరం న్యూస్‌బీ**



విధి నిర్వహణలో భాగంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జి అన్న ప్రసన్న గోదావరిఖనిలో ఒక ప్రైవేట్ ఆసుపత్రి లో తనిఖీ నిర్వహించి అన్ రిజిస్టర్డ్ అల్ట్రా సౌండ్ స్కానింగ్ మిషన్ ను గుర్తించి తగిన చర్యలు తీసుకొనుచుండగా విధులకు విధులకు అడ్డుపడడం మరియు వారిపైనే యజమాన్యం వారి ఉద్యోగుచే కేసు పెట్టించడం సమంజసం కాదని డి సి హెచ్ ఎస్ జిల్లా కేంద్ర ప్రభుత్వాసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ శ్రీధర్ తీవ్రంగా ఖండించారు. ఈ సంఘటన ను ఖండిస్తూ జిల్లా వైద్య విధాన పరిషత్ ప్రధాన ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ శ్రీధర్ మరియు సీనియర్ డాక్టర్లు ఈరోజు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని కలిసి వారి సంఘీభావాన్ని తెలియజేశారు. నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రజల శ్రేయస్సు కోసం పాటుపడే అధికారులకు సహకరించాలని కోరారు.

## సుల్తానాబాద్ లో వాలీబాల్ శిక్షణ శిబిరం



**సుల్తానాబాద్, (పెద్దపల్లి జిల్లా) మే 1, అక్షరం న్యూస్.**

క్రీడలు మానసిక ఉల్లాసానికి, శారీరిక ధారుఢ్యనికి, సరికొత్త ఆలోచనలకు దోహదపడతాయని పెద్దపల్లి జిల్లా వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షులు ముస్త్యాల రవీందర్ అన్నారు. గురువారం సుల్తానాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో జిల్లా కలెక్టర్,యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వేసవి వాలీబాల్ క్రీడా శిక్షణ శిబిరాన్ని ముస్త్యాల రవీందర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవిలో సెలవులను విద్యార్థులు వృధా చేయకుండా శారీరక దృఢత్వం, మానసిక ఉల్లాసాన్ని కలిగించే వాలీబాల్ క్రీడా శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ శిబిరం మే 1 నుండి మే 31 వరకు సాయంత్రం 5 గంటల నుంచి 7 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ క్రీడాకారులు అమీర్ శెట్టి తిరుపతి, ముస్తఫా, జిలాని, పిడి ప్రణయ్, సత్యం, కోచ్ శ్రవణ్, దేవేందర్ విద్యార్థులు పాల్గొన్నారు.

# మహిళల ఆర్థిక స్థిరత్వమే ప్రభుత్వ లక్ష్యం

**...రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖా మాత్యులు డి.శ్రీధర్ బాబు**

**లిలిపట్టణంలో 410 మంది నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు**

**లిలిమంథని పట్టణంలో విస్తృతంగా పర్యటించిన మంత్రి శ్రీధర్ బాబు**



**పెద్దపల్లి ప్రతినిధి, మే-01 అక్షరం న్యూస్**

మహిళలు ఆర్థిక స్థిరత్వం సాధించడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమాలు అమలు చేస్తుందని రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి వర్యులు డి.శ్రీధర్ బాబు అన్నారు. గురువారం మంత్రి డి.శ్రీధర్ బాబు మంథని పట్టణంలో లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ,అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీలి తో కలిసి విస్తృతంగా పర్యటించారు. మంథని మున్సిపల్ కార్యాలయ ప్రాంగణంలో శ్రీపాద కుట్టు మిషన్ కేంద్రం, ఇందిరా మహిళా శక్తి ద్వారా ఏర్పాటు చేసిన 2.5 లక్షల విలువ గల మొబైల్ క్యాంటీన్, మార్కెట్ ఏరియాలో 5 లక్షల విలువగల నైనిక నైటీస్ %డ% ఫ్యాషన్ వేర్ మ్యాచింగ్ సెంటర్ మంత్రి ప్రారంభించారు. పాత పాల కేంద్రంలో ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రం ఏర్పాటుకు అనువైన స్థలం పరిశీలించారు. మొబైల్ క్యాంటీన్ ప్రారంభించిన మంత్రి అధికారులతో కలిసి టిఫిన్ చేసి చేశారు. ఈ సందర్భంగా లిమంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ, మహిళలకు ఆదాయం మార్గాలు పెరగాలి, వారి కుటుంబాలు ఆర్థికంగా పటిష్టం కావాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాన్ని ప్రారంభించిందని అన్నారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా మహిళలచే కుట్టు మిషన్ కేంద్రాలు, మొబైల్ క్యాంటీన్, వివిధ వ్యాపార యూనిట్ల స్థాపనకు కృషి చేస్తున్నామని అన్నారు. మంథని పట్టణంలో మున్సిపల్ కార్యాలయం సమీపంలో ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి శ్రీపాద కుట్టు మిషన్ కేంద్రం ద్వారా 10 మంది మహిళలకు ఉపాధి లభిస్తుందని, ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు ఏకరూప దుస్తుల పంపిణీ మహిళా సంఘాలకు ప్రభుత్వం అప్పగించిందని మంత్రి తెలిపారు. మహిళలకు ఉపాధి కల్పించాలని ప్రయత్నంతో మంథని లో ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. మహిళ సోదరీమణులు వ్యాపార విస్తరణలో ఎటువంటి కార్యాచరణ తీసుకున్న ప్రభుత్వం తరపున పూర్తి సహకారం అందిస్తామని అన్నారు. మహిళలకు ఇచ్చిన మాట ప్రకారం ఉచితంగా బస్సు ప్రయాణం కల్పించామని, ఉచిత బస్సు ప్రయాణం ద్వారా అనేక మంది మహిళలు లబ్ధి పొందుతున్నారని, ప్రయాణాలు చేస్తూ వాణిజ్య వ్యాపార రంగాలలో ఎదిగేందుకు ఈ పథకాన్ని వినియోగించుకుంటున్నారని మంత్రి తెలిపారు. మంథని పట్టణంలో ఇండ్లు లేని నిరుపేదలకు మొదటి జాబితాలో 410 మందికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసామని, ఇండ్ల స్థలం లేని వారికి కూడా పంపిణీ చేసేందుకు ప్రభుత్వ స్థలం గుర్తించే కార్యక్రమం కలెక్టర్, ఆర్డిఓ ఆధ్వర్యంలో జరుగుతుందని అన్నారు. ప్రజలు ఓపికతో ఉండాలని ఇచ్చిన ప్రతి హామీ నెరవేరుస్తామని మంత్రి పేర్కొన్నారు. లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు పక్కా ప్రణాళికలతో ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం కింద క్యాంటీన్ల ఏర్పాటు, ప్రభుత్వ పాఠశాలలకు ఏకరూప దుస్తులు కుట్టడం వంటి వివిధ అంశాలలో మహిళలకు ప్రభుత్వం సహకారం అందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మంథని ఆర్డీఓ సురేష్, మున్సిపల్ కమిషనర్ మనోహర్, తహసీల్దార్ కుమార స్వామి, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీపీసీ రామగుండం - తెలంగాణ ప్రాజెక్టుల్లో మే దినోత్సవ వేడుకలు






**జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 1 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

మేడే దినోత్సవం గురువారం ఘనంగా నిర్వహించింది. రామగుండం సూపర్ థర్మల్ పవర్ స్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేసిన మేడే పార్కులో ఇన్స్టిట్యూట్ డైరెక్టర్ చందన్ కుమార్ సమంత జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూపని ప్రదేశాలలో సురక్షితంగా పనిచేయడం చాలా ముఖ్యం, పారిశ్రామిక వాతావరణంలో కార్మికులకు అందుబాటులో ఉన్న హక్కులు మరియు హక్కులను తెలుసుకోవడం కూడా చాలా ముఖ్యం అని ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (రామగుండం %డ% తెలంగాణ) చందన్ కుమార్ సమంత అన్నారు. రామగుండం పవర్ స్టేషన్ లోపల ఉన్న మే డే పార్క్‌లో భారీ సంఖ్యలో కార్మికులను ఉద్దేశించి ప్రసంగిస్తూ, మే డే మరియు ఎన్టీపీసీ నిర్వహించిన కార్యక్రమంలో అన్ని కార్మికులు, ఉద్యోగులు అసోసియేట్ సంస్థల ను ఆయన అభినందించారు. . రామగుండం %డ% తెలంగాణ పవర్ ప్లాంట్ల సజావుగా నిర్వహణకు నిరంతర మద్దతు ఇచ్చినందుకు అన్ని కాంట్రాక్టర్లు, కార్మికులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. సామరస్యపూర్వక పని వాతావరణాన్ని సృష్టించడంలో యూనియన్లు %డ% సంఘాలు అందించిన మద్దతును కూడా ఆయన ప్రశంసించారు. సెంట్రల్ ఎన్బిసి సభ్యుడు బాబర్ సలీం పాషా కూడా కార్మికులను అభినందించారు. కార్మికులు నిరంతరం ఐక్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. గతంలో మేడే ద్వారా సాధించుకున్న హక్కులన్నీ కేంద్ర ప్రభుత్వం హరించవేస్తోందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు యూనియన్ పార్కింగ్ ప్రెసిడెంట్ కృష్ణయ్య ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్ ఎన్టిపిసి జనరల్ మేనేజర్లు అలోక్ కుమార్ త్రిపాఠి, రామగుండం, సింఘా రాయ్ రామగుండం %డ% శ్రీ బిజోయ్ కుమార్ సిక్దర్, హెడ్ -ఇతర విభాగాల అధిపతులు.%డ% రామగుండం %డ% తెలంగాణకు చెందిన ఉద్యోగులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## జెండా ఎగుర వేసిన హమాలీ సంఘం



**సుల్తానాబాద్, (పెద్దపల్లి జిల్లా), మే 1, అక్షరం న్యూస్.**

సుల్తానాబాద్ మండలం ఐతరాజ్ పల్లి గ్రామంలో హమాలీ సంఘం అధ్యక్షుడు జాతర కొండ ఐలయ్య మే"డే సందర్భంగా జండా ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎం.పీ.టీ.సీ. ధీకొండ భూమేష్ కుమార్, హమాలీ సంఘం సెక్రటరీ కల్వల నారాయణ, ఉపాధ్యాయులు న్యాతరి నారాయణ, జాతర గోండ రవి, న్యాసరీ కనకయ్య, వీర్ల సతీష్, న్యాతరి సంజీవ్,రాజయ్య,సదయ్య, సమ్మయ్య, చందు, ఓదయ్య, కిస్టారి, రమేష్, పోశాలు, తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల బాంధవుడు అంబేడ్కర్

**మేడే వేడుకల్లో అంబేద్కర్ చిత్రపటం కచ్చితంగా పెట్టాలి సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు మార్షల్ దుర్గం నగేష్**



**జ్యోతి నగర్ ఎన్టిపిసి, మే 1: పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

కార్మికుల బాంధవుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని మేడే వేడుకల్లో అంబేద్కర్ చిత్రపటాన్ని కచ్చితంగా పెట్టాలని సమతా సైనిక రాష్ట్ర నాయకులు సమతా ఫౌండేషన్ చైర్మన్ దుర్గం నగేష్ పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం సమతా సైనిక దళ్ ఎన్టిపిసి కమిటీ ఆధ్వర్యంలో రామగుండం మూడవ డివిజన్ అన్నపూర్ణ కాలనీలో 139 వ మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మార్షల్ దుర్గం నగేష్ పాల్గొని చికాగో అమరులకు జోహార్లు అర్పించి మేడే నుద్దేశించి మాట్లాడారు. మన దేశంలో కార్మికులకు హక్కులు కల్పించింది డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని, ఆయన లేకుంటే ఈ దేశంలో కార్మిక చట్టాలే లేవని, అంబేద్కర్ చేసిన కృషి, త్యాగాలను మేడే సందర్భంగా ఈ దేశ కార్మికలోకం గుర్తుంచుకోవాలన్నారు. 12 పని గంటల నుంచి ఎనిమిదికి తగ్గించాలని 1942 నవంబరు 27న ఢిల్లీలో తన అధ్యక్షతన నిర్వహించిన నాలుగో భారత కార్మిక సదస్సులో అంబేద్కర్ తొలిసారి ప్రతిపాదించారని గుర్తు చేశారు. 1945 నవంబరు 27, 28 తేదీల్లో జరిగిన ఏడో సదస్సులో... కర్మాగారాల్లో వారానికి 48 గంటల పని విధానానికి ఏకగ్రీవంగా ఆమోదం తెలిపిందన్నారు. 1923 నాటి కార్మికుల పరిహార చట్టం, ప్రసూతి ప్రయోజనాల చట్టం, 1943 నాటి కర్మాగారాల చట్టాలలో కార్మికులకు అనుకూలంగా సవరణలు తీసుకొచ్చేందుకు వివిధ స్థాయిల్లో అంబేద్కర్ చర్యలు చేపట్టారన్నారు. పరిశ్రమల్లో రోజుకు 12 గంటల పని విధానాన్ని వ్యతిరేకించారని, బ్రిటన్ తరహాలో వారానికి 48 గంటల పని విధానాన్ని తీసుకొచ్చారని, కార్మికులకు ప్రయోజనం చేకూర్చేలా అంబేద్కర్ కృషితో వచ్చిన నిబంధనలు, మారిన లేదా తెచ్చిన చట్టాలే ఇవని తెలిపారు.. పనిగంటలు ఎనిమిదికి తగ్గింపు, లింగభేదం లేకుండా సమాన పనికి సమాన వేతనం, వేతన చెల్లింపు చట్టం, కనీస వేతనాల చట్టం, ఉద్యోగుల వేతన సవరణ చట్టం, భారత కర్మాగారాల చట్టం, భారత కార్మిక సంఘ చట్టం, కార్మికుల పరిహార చట్టం, కార్మికుల రక్షణ చట్టం, ప్రసూతి ప్రయోజనాల చట్టం, కార్మిక రాజ్య బీమా(ఈఎస్ఐ) చట్టం, మహిళలు, బాల కార్మికుల రక్షణ చట్టం, బొగ్గు గనుల కార్మికుల భవిష్య నిధి, బోనస్ చట్టం, మహిళా కార్మికుల సంక్షేమ నిధి, బొగ్గు గనుల్లో భూగర్భ పనుల్లో మహిళల నియామకంపై నిషేధం పునరుద్ధరణ, వేతనంతో కూడిన సెలవులు, సామాజిక భద్రత. కార్మికుల కోసమే పార్టీ పెట్టిన తొలి భారతీయ నాయకుడు ఆయనేనని తెలిపారు. 1936 ఆగస్టులో అంబేద్కర్ 'ఇండిపెండెంట్ లేబర్ పార్టీ(ఐఎల్‌పీ)'ని స్థాపించారని, తమది కార్మికుల పార్టీ అని ఐఎల్‌పీ ప్రకటించుకుని, ప్రభుత్వ, ప్రైవేట్ అసంఘటిత కార్మికులందరికీ ఎన్నో హక్కులు, భద్రతను కల్పించింది డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్.కాబట్టి మేడే సభల్లో ఆయన చిత్రపటాన్ని పెట్టి, కార్మికుల ప్రయోజనాలకు ఆయన చేసిన కృషి గురించి కార్మిక లోకం, కమ్యూనిస్టులు స్మరించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సమస్యల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు ముడిమడుగుల మల్లన్న, సమతా సైనిక దళ్ నాయకులు చీమల ఆనంద్, గూడూరు లవన్ కుమార్ జిమ్మిడి శాంతి కుమార్, దుర్గం వెంకట నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఐఎఫ్టియు ఆధ్వర్యంలో ఎన్టిపిసి పారిశ్రామిక ప్రాంతంలో ఎగిరిన ఎర్రజెండాలు ర్యాలీ సదస్సు






**జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 1 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

ఎన్టిపిసి రామగుండం ప్రాంతంలో. ఐఎఫ్టియు ఆధ్వర్యంలో మేడే దినోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. ఎన్టిపిసి లేబర్ గెట్ ఐఎఫ్టియు కార్యాలయం రామగుండం మోటార్ వర్కర్స్ యూనియన్ కార్యాలయం ఇందిరమ్మ కాలనీ తదితర ప్రాంతాలు ఎర్రజెండాలు ఎగరవేశారు. డప్పు చప్పులతో ఎర్రజెండాలు పట్టుకొని ఎర్రటి ఎండలో ర్యాలీ నిర్వహించారు. ఐఎఫ్టియు కార్యాలయం నుంచి ఎన్టిపిసి లేబర్గేట్ వరకు అక్కడి నుంచి అన్నపూర్ణ కాలనీ తర్వాత ఎఫ్ఐ క్రాస్ రోడ్ వరకు ఈ ర్యాలీ కొనసాగింది. విప్లవ గీతాలు డప్పు వాయిద్యాలతో ర్యాలీ అత్యంత ఉత్సాహంగా కొనసాగింది. అనంతరం ఐఎఫ్టి కార్యాలయం వద్ద సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో ఐ కృష్ణ ఐ ఎఫ్ టి యు రాష్ట్ర అధ్యక్షులు, ఈ నరేష్ జిల్లా అధ్యక్షులు, చిలుక శంకర్ జిల్లా ఉపాధ్యక్షులు ఐ ఎఫ్ టి యు, ఐ ఎఫ్ టి యు జిల్లా నాయకులు బి బుచ్చన్న, బి కొమురయ్య, ఏ మురళి జి స్వామి, బి వెంకటస్వామి, పి స్వామి, యు వసంత్, పి టి రెడ్డి, ఎం రమేష్, రైతు సంఘం నాయకులు ముడిమడుగుల మల్లన్న, గుండు రాజన్న, ఆర్ రాయమల్లు, ఏ రవి, డి రవి, ఓ సుధాకర్, డి రాజేశం, కె రాజేశం, ఎం రమేష్, పి రమేష్, టి రమేష్,బి సరోజన, ఎస్ రాయ మల్లమ్మ జి రజిత, పద్మ, లలిత, పి లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

**సిఐటియు ఆధ్వర్యంలో ఎన్టిపిసిలో**

## ఘనంగా మేడే దినోత్సవం





**జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 1 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్**

139వ మే డే ను పురస్కరించుకొని సిఐటియు అనుబంధ రామగుండం ఇండస్ట్రియల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఈరోజు ఎన్టిపిసి ప్లాంట్ గేట్ 2 వద్ద యూనియన్ కోశాధికారి దండ రాఘవరెడ్డి, ఎన్టిపిసి మేడిపల్లి సెంటర్ లో అడ్డ కార్మికుల జెండాను సిఐటియు ఎన్టిపిసి రామగుండం ఏరియా కన్వీనర్ గీట్ల లక్ష్మారెడ్డి,ఎన్టిపిసి సండే మార్కెట్ లో హమాలి సంఘం నాయకుడు ఏ పోచం, కుందన్ పల్లి యాష్ పాండ్ లో ఎం రాజమల్లు, మేడే జెండాలను ఆవిష్కరించారు.అనంతరం ఎన్టిపిసి సిఐటియు ఆఫీసులో జరిగిన సదస్సులో ఆర్ ఐ డబ్ల్యూ యు ప్రధాన కార్యదర్శి నాంసాని శంకర్ మాట్లాడుతూ చికాగో నగరంలో కార్మిక వర్గం దోపిడి నుండి విముక్తికోసం ఎనిమిది గంటల పని దినాలు, కార్మిక హక్కుల కోసం పోరాడిన అమరవీరులను స్మరించుకుంటూ ప్రతి సంవత్సరం మే డే కార్యక్రమాన్ని జరుపుకుంటున్నామని అన్నారు.కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్మికులకు నష్టదాయకమైన నాలుగు లేబర్ కోడ్ లను రద్దుచేయాలని, కనీస వేతనం 26,000/- రూపాయలు నిర్ణయించి, కనీస వేతన జీవో లను విడుదల చేయాలని, అలాగే రాష్ట్ర ప్రభుత్వం వెంటనే జీవో నెంబర్ 22 ను విడుదల చేసి, రాష్ట్రంలోని అసంఘటితరంగ కార్మికుల కు అమలు చేయాలని ఈ సందర్భంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.కేంద్ర బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా అన్ని జాతీయ కార్మిక సంఘాల పిలుపులో భాగంగా మే 20న జరిగే దేశవ్యాప్త సమ్మె ను విజయవంతం చేయాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎన్ బిక్షపతి, నాయకులు ,ఈ రాజేశ్వర్, ఈ భూమయ్య, కాదశి మల్లేష్, కే రాజ్ కుమార్, పి సునీత, ఎండి యాకుబ్, వీ శ్రీనివాస్ రెడ్డి, ఏ శంకర్, టీ నారాయణ రెడ్డి, హుస్సేన్ రెడ్డి, సాంబయ్య, విజయ్,శంకరాచారి, నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

## స్కూల్ టాపర్‌కు అభినందనలు




**సుల్తానాబాద్, (పెద్దపల్లి జిల్లా), మే 1, అక్షరం న్యూస్.**

సుల్తానాబాద్ వివేకానంద పాఠశాల పదవ తరగతి పరీక్ష ఫలితాలలో 600 గాను 573 అత్యధిక మార్కులుసాధించిన పిన్నింటి అనుకృతిని పాఠశాల వ్యవస్థాపకులు భూసార బాల కిషన్ ప్రసాద్, డైరెక్టర్ రవీందర్ అభినందించారు.ఈ కార్యక్రమంలో జూనియర్ కాలేజ్ ప్రిన్సిపల్ సాయికిరణ్ అధ్యాపకులు సునీల్ తో పాటు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# “మేడే” స్ఫూర్తితో సమ్మెను జయప్రదం చేయాలి

## – సి.ఐ.టి.యు. రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్

**సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా), మే 1, అక్షరం న్యూస్.**

139వ, మే డే పురస్కరించుకొని సుల్తానాబాద్ పట్టణంలో సి.ఐ.టి.యు. ఆధ్వర్యంలో పెట్రోల్ బంక్ నుండి తెలంగాణ చౌరస్తా, బస్టాండ్ మీదుగా మున్సిపల్ ఆఫీస్ వరకు భారీ ప్రదర్శన చేశారు.అనంతరం జరిగిన బహిరంగ సభ లో సి.ఐ.టి.యు. రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్, జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు ఎర్ర జెండా ఆవిర్భావం గురించి వివరించారు. అమెరికా దేశంలోని చికాగో నగరంలో ఎగిరిన ఎర్ర జెండా ప్రపంచవ్యాప్తంగా కార్మిక హక్కుల,సౌకర్యాల, చట్టాల సాధన కోసం అనేక పోరాటాలు చేస్తూ కష్ట జీవులకు అండగా ఉందని తెలిపారు. భారత దేశంలో కార్మిక వర్గం స్వాతంత్యానికి ముందు, తర్వాత అనేక పోరాటాలు, సమ్మెలు, త్యాగాలు, ఉద్యమాలు నిర్వహించి 29 కార్మిక చట్టాలను సాధించిందని, ప్రస్తుత కేంద్రం ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను రద్దుచేసి 4 లేబర్ కోడ్స్ తెచ్చిందని, వీటి అమలు కోసం తీవ్ర ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలిపారు.ఈ 4 లేబర్ కోడ్స్ అమలు చేస్తే కార్మిక హక్కులతో పాటు కార్మికుల సంక్షేమం పూర్తిగా నిర్వీర్యం అవుతుందని అన్నారు. అందుకే ఈ 4 లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ మే 20న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె చేయాలని,కార్మిక, ఉద్యోగ సంఘాలు సంయుక్తంగా పిలుపునిచ్చాయని,ఈ సమ్మెను మేడే స్ఫూర్తితో జిల్లాలోని కార్మికులు, ఉద్యోగులు పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సి.ఐ.టి.యు జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు, సహాయ కార్యదర్శి సిపెల్లి రవీందర్, రైస్ మిల్ గుమస్తాల సంఘం అధ్యక్షులు మాతంగి రాజమల్లు, రైస్ మిల్ లారీ డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షులు పోగుల తిరుపతి, రైస్ మిల్ ఆపరేటర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి బ్రహ్మాచారి, రైస్ మిల్ ఆపరేటర్ యూనియన్ ఉపాధ్యక్షుడు వీరగోనీ కిరణ్ గౌడ్, రైస్ మిల్ గుమాస్తాలు హరికిషన్ రావు, వేగోళం శంకర్ గౌడ్, భగవాన్ తిరుపతి రెడ్డి, మంజూర్, అంజయ్య, మహిళ కార్మిక సంఘం అధ్యక్షురాలు గున్నాల అన్నపూర్ణ, స్వరూప, మున్సిపల్ సంఘం అధ్యక్షులు చిలుముల లక్ష్మణ్, రామ్మూర్తి, రాజమౌళి, అసరి మహేష్ ప్రసాద్, మహేందర్, స్వామి, వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.




## ఎన్ టి పి సి గుర్తింపు యూనియన్ కార్యాలయంలో ఘనంగా మేడే దినోత్సవం



**జ్యోతి నగర్ ఎన్టిపిసి మే1 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్**

మే డే దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎన్టిపిసి రామగుండం గుర్తింపు యూనియన్ ఐ ఎన్ టి యు సి అనుబంధ ఎన్టిపిసి మజ్దూర్ యూనియన్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా మేడే దినోత్సవం నిర్వహించారు. జ్యోతి నగర్ టౌన్షిప్ లోని ఎన్టీపీసీ మజ్దూర్ యూనియన్ కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో యూనియన్ సెక్రటరీ జనరల్ ఐఎన్టీయూసీ జాతీయ కార్యదర్శి బాబర్ సలీం పాషా జండా ఎగరవేశారు. యూనియన్ ప్రధాన కార్యదర్శి ఆరెపల్లి రాజేశ్వర అధ్యక్షతన జరిగిన సమావేశంలో బా బర్ సలీం పాష మాట్లాడుతూ ఎందరో కార్మికుల రక్త తర్పణం వల్ల హక్కులు హక్కులు వచ్చాయని గుర్తు చేశారు. ప్రస్తుతం కార్మిక వర్గం ఐక్యం కావలసిన తరణం ఆసన్నమైందని పిలుపునిచ్చారు కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాలు కార్మికులకు తీరని నష్టాలు కలిగిస్తాయని ఆయన గుర్తు చేశారు. ఈనెల 20న జరిగే జాయింట్ యాక్షన్ యూనియన్లకు సమ్మెలో ఎన్ టి పి సి ఉద్యోగులు అధికారులు కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ కృష్ణయ్య బండారి కనకయ్య సందినేని గోపాల్ రావు మహబూబ్ ఖాన్ రమేష్ శ్రీనివాస్ వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చైతన్యపురి కాలనీలో సమ్మర్ క్యాంప్ ప్రారంభం



**జ్యోతి నగర్ ఎన్టిపిసి మే ఒకటి పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

14 డివిజన్ చైతన్యపురి కాలనీ లక్ష్మీపురం అప్పట్ ప్రైమరీ స్కూల్ ఆవరణలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సమ్మర్ క్యాంప్ పథకం పెద్దపెల్లి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రారంభించారు. ఈ యొక్క కార్యక్రమానికి కందుల సతీష్ మాజీ కార్పొరేటర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి హాజరై యొక్క కార్యక్రమాన్ని ఈ ప్రాంత ప్రజలు వారి పిల్లలని ఉదయాన్నే 8 గంటల నుండి 10–30 గంటల వరకు ఈ యొక్క క్యాంప్ కి పంపించగలరని తెలియజేస్తూ ఈ క్యాంపులో వారికి క్రమశిక్షణతో మంచి విజ్ఞానాన్ని విద్యను మరియు క్రీడలకు సంబంధించిన ఆట వస్తువులు మరియు వారికి సంబంధించిన స్నాక్స్ ఇవ్వడం జరుగుతుందని తెలియజేయడం జరిగింది పిల్లలు కూడా ఈ ఎండాకాలంలో వడదెబ్బ తగ్గకుండా వారికి సూచనలు ఇవ్వడంతో పాటు సంబంధించిన విద్యా బేసిక్ చదువులు నేర్పడం జరుగుతుందని మంచి క్రమశిక్షణ అవలంబడుతుంది అని తెలియజేయడం తో పాటు పిల్లల తల్లిదండ్రులు సహకరించాలని కోరడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో విద్యా వాలంటరీస్ ముత్యాల శ్రీలత కొలిపాక పుష్పలత హెచ్ఎం పద్మావతి కీర్తి కుమార్ ఆర్పి రజిత కన్నూరి శంకర్ ఎస్సీ సెల్ మున్సిపల్ ఉపాధ్యక్షులు మొహమ్మద్ గౌస్ మున్సిపల్ కార్పొరేషన్ ఉపాధ్యక్షులు ఇరుకుల సంతోష్ చైతన్యపురి కాలనీ సొసైటీ అధ్యక్షులు సంపత్ అంజి మరికొందరు గ్రామ పెద్దలు పిల్లల పేరెంట్స్ పాల్గొన్నారు.

## మిలీనియం హాల్‌లో కార్మిక హక్కుల దినోత్సవం

**జ్యోతి నగర్ ఎన్టిపిసి మే1 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

మేడే దినోత్సవం పురస్కరించుకొని ఎంపిటిసి యాజమాన్యం కాంట్రాక్ట్ కార్మికుల కోసం కార్మిక కార్మిక హక్కుల దినోత్సవం నిర్వహించింది.విజిలెన్స్, సమగ్రత మరియు నైతిక పాలనను ప్రోత్సహించడానికి, విజిలెన్స్ విభాగం మిలీనియం హాల్‌లో గురువారం 9:30 గంటలకు కాంట్రాక్ట్ కార్మికుల కోసం కార్మిక హక్కుల దినోత్సవాన్ని ప్రత్యేకంగా నిర్వహించింది.ఈ కార్యక్రమానికి ఏజీఎం సుధాకర్ భోగరాజు, (విజిలెన్స్) అధ్యక్షత వహించారు. అడిషనల్ జనరల్ మేనేజర్లు బినోయ్ జోస్ , కె. లింగయ్య టి. శ్రీనివాస్, విజయ్ కుమార్ , మానవ వనరుల విభాగం ఆదేశ్ కుమార్ పాండే (సీనియర్ మేనేజర్ – ), దీపక్ కుమార్ పాఠక్ (సీనియర్ మేనేజర్ – ), మరియు అభిషేక్ కుమార్ (డ్రై. మేనేజర్ – ) వంటి అనేక మంది సీనియర్ అధికారులు పాల్గొన్నారు. ఆదేశ్ కుమార్ పాండే స్వాగత ప్రసంగంతో ఈ కార్యక్రమం ప్రారంభమైంది, ఆ తర్వాత సుధాకర్ భోగరాజు అంతర్దృష్టితో కూడిన ప్రసంగం చేశారు. కార్మిక హక్కుల దినోత్సవం యొక్క ప్రాముఖ్యతను, కాంట్రాక్ట్ కార్మికుల హక్కులను పరిరక్షించడం యొక్క ప్రాముఖ్యతను, వారికి అందుబాటులో ఉన్న చట్టపరమైన హక్కుల గురించి అవగాహనను వ్యాప్తి చేయడాన్ని ఆయన సమగ్రంగా వివరించారు..కనీస వేతనాలు, ప్రావిడెంట్ ఫండ్ , ఉద్యోగుల రాష్ట్ర బీమా , ప్రసూతి ప్రయోజనాలు, సమాన వేతనం మరియు ఫిర్యాదుల పరిష్కార యంత్రాంగాలు వంటి కీలకమైన కార్మిక చట్టాలను హైలైట్ చేస్తూ దీపక్ కుమార్ పాఠక్ సమగ్రమైన సమాచారాత్మక ప్రజెంటేషన్ ఇచ్చారు. , ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో కీలక పాత్ర పోషించిన కాంట్రాక్ట్ కార్మికులందరూ ఉత్సాహంగా పాల్గొన్నందుకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు.




## లరైల్వే రిక్రూట్మెంట్ బోర్డ్ పరీక్షల కోసం రికార్డ్ స్థాయి నిరుద్యోగుల నుంచి దరఖాస్తులు



**జ్యోతి నగర్ ఎన్టిపిసి మే1, పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

రైల్వే రిక్రూట్మెంట్ బోర్డ్ 2025 కోసం 1.21 కోట్లకు పైగా అభ్యర్థులు రిజిస్టర్ చేసుకున్నారు: అండర్ గ్రాడ్యుయేట్ , పోస్ట్ గ్రాడ్యుయేషన్ పోస్టులలో కేవలం 11,558 ఖాళీలను భర్తీ చేయడమే లక్ష్యంగా పెట్టుకున్న రైల్వే రిక్రూట్మెంట్ బోర్డ్ పరీక్షకు ఆశ్చర్యకరంగా 12,167,679 దరఖాస్తులను అందుకుంది . ఈ రికార్డు స్థాయిలో దరఖాస్తులు ప్రభుత్వ ఉద్యోగాలకు, ముఖ్యంగా భారతీయ రైల్వేలకు ఉన్న అపారమైన ప్రజాదరణను ప్రదర్శిస్తాయి మరియు అభ్యర్థులకు అత్యంత పోటీ వాతావరణాన్ని ప్రతిబింబిస్తాయి ఈ పరీక్ష 2025: అధికారిక సమాచారం ప్రకారం, మొత్తం 12,167,679 మంది అభ్యర్థులు వివిధ నాన్–టెక్నికల్ పాపులర్ కేటగిరీలు పోస్టులకు దరఖాస్తు చేసుకున్నారు. ఇందులో 6,326,818 మంది అభ్యర్థులు 12వ స్థాయి స్థానాలకు దరఖాస్తు చేసుకోగా , 5,840,861 మంది అభ్యర్థులు గ్రాడ్యుయేట్ స్థాయి పాత్రలకు దరఖాస్తులు సమర్పించారు .దీని అర్థం అందుబాటులో ఉన్న ప్రతి పోస్టుకు 1,000 కంటే ఎక్కువ మంది అభ్యర్థులు పోటీ పడుతున్నారు మరియు మొత్తం దరఖాస్తుదారులలో 0.09% మంది మాత్రమే చివరికి ఎంపిక చేయబడతారు. ఇంత భారీ స్పందన ఉన్నప్పటికీ, రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డు ఈ స్థాయిలో పరీక్షలను సమర్ధవంతంగా నిర్వహించడానికి ప్రసిద్ధి చెందింది మరియు ఈ ప్రక్రియను మరోసారి సజావుగా నిర్వహించాలని భావిస్తున్నారు.అందుకున్న దరఖాస్తులు , ఖాళీలు..కేవలం 11,558 పోస్టులకు 12,167,679 దరఖాస్తులు రావడంతో, రైల్వే రిక్రూట్మెంట్ బోర్డ్ 2025 పరీక్షకు పోటీ అత్యంత ఎక్కువగా ఉంది. ప్రతి సంవత్సరం పెరుగుతున్న గ్రాడ్యుయేట్లు పోస్ట్ గ్రాడ్యుయేట్లతో రిక్రూట్మెంట్ నోటిఫికేషన్లు పడితే చాలు కు ప్పల్ తెప్పలు గా దరఖాస్తులు వచ్చి పడుతున్నాయి.

## ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు ప్రత్యేక అభినందనలు



### ..... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**పెద్దపల్లి ప్రతినిధి ,మే 01 అక్షరం న్యూస్**

ప్రభుత్వ ఇటీవల విడుదల చేసిన పదవ తరగతి, ఇంటర్ ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి ప్రత్యేక అభినందనలు తెలిపారు. గురువారం లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి ను సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఇటీవల ఫలితాలు పొందిన మంథని సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల/కళాశాల, మైనారిటీ బాలికల గురుకుల కళాశాల 10వ తరగతి , ఇంటర్ విద్యార్థులు కలిసారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంచి ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందించారు. మంథని లోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల 10వ తరగతి ఫలితాల్లో 100% ఉత్తీర్ణత సాధించిందని, అత్యుత్తమ మార్కులు సాధించిన ఎం అజయ్ కుమార్ 573, ఆర్ అభినవ్ 566, ఆర్ కౌశిక్ భార్గవ్ 563,పి .చందు 561,డి.శివ చరణ్ తేజ 558 మార్కులు విద్యార్థులను, ఫలితాలు రావడానికి కష్టపడ్డ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులను కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఇంటర్మీడియట్ ఫలితాలలో సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/కళాశాల బాలురు (మంథని) 96% ఉత్తీర్ణతతో రాష్ట్ర స్థాయిలో అత్యుత్తమ ఫలితాలు సాధించినట్లు పేర్కొన్నారు. జె, శ్రీనివాస్ %పూజ% 983 మార్కులు, జే సంతోష్ 963 అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను, ఫలితాలు రావడానికి కృషిచేసిన ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులను కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. ఇంటర్ పరీక్ష ఫలితాల్లో మంథని లో ఉన్న బాలికల రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలో 93% విద్యార్థినులు ఉత్తీర్ణత సాధించారని , మొదటి సంవత్సరం, రెండవ సంవత్సరం టాపర్లుగా నిలిచిన విద్యార్థులను కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనాథ్, మైనార్టీ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ అస్మా జబీన్, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## లష్కరే కమాండర్ సయీద్‌కు పాక్ ప్రభుత్వ భద్రత..

### వెలుగులోకి ఉపగ్రహ చిత్రాలు




జమ్ము కశ్మీర్‌లోని ప్రముఖ పర్యాటక ప్రాంతం పెహల్‌గామ్ ఉగ్రదాడి వెనుక పాకిస్థాన్‌కు చెందిన నిషేధిత ఉగ్రవాద సంస్థ లష్కరే తోయిబా టాప్ కమాండర్ హాఫీజ్ సయీద్ హస్తం ఉన్నట్లు తెలుస్తోంది. ఈ దాడికి పాల్పడింది తామే అని 'ది రెసిస్టెన్స్ ఫ్రంట్ (టీఆర్ఎఫ్)' ప్రకటించినప్పటికీ.. దీని వెనుక హాఫీజ్ హస్తం ఉందని ఇప్పటికే పలు మీడియా కథనాలు వెల్లడిస్తున్నాయి. అయితే, ఈ కరుడుగట్టిన ఉగ్రవాదికి పాకిస్థాన్ ప్రభుత్వం కట్టుదిట్టమైన భద్రతను కల్పిస్తుండటం గమనార్హం.హాఫీజ్ మోస్ట్ వాంటెడ్ ఉగ్రవాది అయినప్పటికీ రహస్య ప్రదేశంలో కాకుండా.. లాహెూర్)లోని జోరమ్ తౌమ్ అనే అత్యంత రద్దీ ప్రాంతంలో తన ఫ్యామిలీతో కలిసి నివాసం ఉంటున్నాడు. అతడికి పాక్ ప్రభుత్వం కట్టుదిట్టమైన భద్రతను కల్పిస్తుండటం గమనార్హం. హాఫీజ్ నివాసం వద్ద పాక్ ప్రభుత్వానికి చెందిన సెక్యూరిటీ సిబ్బంది నిరంతరం భద్రత కల్పిస్తున్నట్లు అంతర్జాతీయ మీడియా వెల్లడిస్తోంది. ఇందుకు సంబంధించిన ఉపగ్రహ చిత్రాలు కూడా ప్రస్తుతం బయటకు వచ్చాయి. హాఫీజ్ ఇంటి వద్ద 24ఐ7 ప్రభుత్వం భద్రత కల్పిస్తున్నట్లు సమాచారం. అతని ఇంటి వద్ద పార్క్, మసీదు, మదర్సాలు కూడా ఉన్నట్లు ఉపగ్రహ చిత్రాల ద్వారా తెలుస్తోంది. భవనం కింద ఓ బంకర్ కూడా ఉందని మీడియా కథనాలు వెల్లడిస్తున్నాయి.అయితే పాక్ ప్రభుత్వం మాత్రం హాఫీజ్ జైల్లో ఉన్నాడంటూ బుకాయిస్తుండటం ఆందోళన కలిగించే విషయం. ఉగ్ర సంస్థకు నిధులు సమకూర్చిన కేసులో అతడికి 31 ఏళ్ల జైలు శిక్ష పడిందని, అతడు జైల్లోనే ఉన్నాడని వాదిస్తోంది. కానీ, హాఫీజ్ మాత్రం చాలా ఏళ్లుగా బహిరంగంగా ప్రజల మధ్యలోనే స్వేచ్ఛగా తిరుగుతున్నట్లు సదరు కథనాలు పేర్కొంటున్నాయి.లష్కరే తోయిబాకు అనుబంధంగా ఉండే కరుడుగట్టిన ఉగ్రవాదుల బృందం ఈనెల 22న బైసరాన్‌లో నిర్దాక్షిణ్యంగా 26 మంది అమాయకులను పొట్టనపెట్టుకున్న విషయం తెలిసిందే. నిఘా వర్గాల సమాచారం ప్రకారం ఆ బృందంలో ప్రధానంగా విదేశీ ఉగ్రవాదులు ఉంటారు. ఆ ఉగ్రవాదులకు స్థానిక ఉగ్రవాదులతోపాటు కశ్మీర్‌లో మద్దతుదారులు కొందరు సహకరించినట్టు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. పాకిస్థాన్ ప్రభుత్వ మద్దతుతో హాఫీజ్ సయీద్, అతడి ముఖ్య అనుచరులు ఈ ఉగ్రమూకలకు నేరుగా సాయపడి ఉండవచ్చని నిఘా వర్గాలు అంచనా వేస్తున్నాయి.ముంబైలో 26/11 దాడికి కారకుడైన హాఫీజ్ సయీద్ ఈ దాడిలో పాల్గొన్న టెరరిస్టులకు కూడా అన్ని రకాలుగా సహాయసహకారాలు అందించి ఉండవచ్చని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఉగ్రదాడికి పాల్పడిన బృందం చాలాకాలంగా కశ్మీర్ లోయలో క్రియాశీలకంగా ఉన్నట్టు నిఘా వర్గాలు చెబుతున్నాయి. గత ఏడాది సోనామార్గ్, బూతాపత్రీ, గండేర్బల్ దాడుల్లో ఈ బృందమే పాలుపంచుకున్నట్లు తెలిసింది. గత అక్టోబర్‌లో బూతాపత్రిలో జరిగిన దాడిలో ఇద్దరు ఆర్మీ జవాన్లు సహా మొత్తం నలుగురు మృతి చెందారు. అదే నెలలో సోనామార్గ్ టెన్నెల్ కార్మికులను టార్గెట్ చేస్తూ జరిగిన దాడిలో ఆరుగురు కార్మికులతో పాటు ఓ డాక్టర్ మరణించారు. ఇక సయీద్‌ను భారత్ మోస్ట్ వాంటెడ్ టెర్రరిస్ట్‌గా ప్రకటించింది. ఐక్యరాజ్య సమితి కూడా అతడిని అంతర్జాతీయ ఉగ్రవాదిగా ప్రకటించింది. అతడి తలపై అమెరికా 10 మిలియన్ డాలర్ల రివార్డ్ ప్రకటించింది. అన్నలను మెప్పించిన కేసీఆర్ సంక్షేమం అడవి గుండెల్లో అభివృద్ధి గానం వినిపించింది. అరణ్య గర్భాన ప్రగతి ఫలాలు పరిఢవిల్లాయి. కొండల్లో, కోనల్లో, గిరిజన తండాల్లో, అణగారినవాడల్లో అన్నల అభివృద్ధి ఎజెండా రెపరెపలాడింది. ఉమ్మడి పాలనలో అన్యాయాలు, అక్రమాలను చూసి వానవాసానికి పూనుకున్న అన్నలు సైతం..


## సింహాచలం ఘటనపై ప్రధాని దిగ్భ్రాంతి.. బాధిత కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా ప్రకటన




ఏపీ విశాఖ జిల్లా సింహాద్రి అప్పన్నస్వామి చందనోత్సవంలో అపశ్రుతి చోటుచేసుకున్న విషయం తెలిసిందే. స్వామివారి నిజరూపాన్ని దర్శించుకునేందుకు వచ్చిన భక్తులపై గోడకూలడంతో ఎనిమిది మంది మృతి చెందారు. మరికొందరు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటనపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబాలకు ప్రధాన మంత్రి జాతీయ సహాయ నిధినుంచి ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. మృతుల కుటుంబాలకు రూ.2 క్షల చొప్పున, గాయపడిన వారికి రూ.50 వేలు చొప్పున అందజేయనున్నట్లు వెల్లడించారు.అక్షయ తృతీయ సందర్భంగా సింహాచలం వరాహా లక్ష్మీనరసింహస్వామి భక్తులకు నిజరూపంలో దర్శనం ఇవ్వనున్నారు. ఈ సందర్భంగా స్వామివారి దర్శనం కోసం పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. వేకువజామున ఒంటిగంటకు స్వామివారిని సుప్రభాత సేవతో మేల్కొలిపారు. అనంతరం ఆ తర్వాత స్వామివారి దేహంపై ఉన్న చందనాన్ని వెండి బొరిగెలతో అత్యంత సున్నితంగా వేరు చేసి.. నిజరూపంలోకి వచ్చిన స్వామికి విశేష అభిషేకాలు జరిపారు. స్వామి నిజరూపాన్ని దర్శించుకునేందుకు తరలివచ్చిన రాత్రి భక్తులు అక్కడే బస చేశారు. బుధవారం వేకువ జామున 2.30 గంటల ప్రాంతంలో నిద్రిస్తున్న భక్తులపై గోడ కూలింది. ఈ ఘటనలో ఎనిమిది మంది మృతి చెందారు.

## డిసెంబర్ నుంచే కశ్మీరీయేతరులపై దాడికి హాసీం మూసా ప్లాన్..!

# నిఘా వర్గాల దర్యాప్తులో కీలక సమాచారం..

పహల్గాం ఉగ్రదాడిలో పాకిస్తానీ ఉగ్రవాదులు హాషీం మూసా అలియాస్ సులేమాన్, అలీభాయ్ ప్రేమం ఉందని నిఘావర్గాల దర్యాప్తులో తేలింది. హాషీం ముసా పాకిస్తాన్ ప్రత్యేక దళాల్లో పారా కమాండోగా చేయగా.. ప్రస్తుతం నిషేధిత ఉగ్రవాద సంస్థ లష్కరే తోయిబాలో సభ్యుడిగా పని చేస్తున్నాడు. గత సంవత్సరం అక్టోబర్‌లో గందర్బల్, బారాముల్లా దాడుల్లో సైతం అతని హస్తం ఉన్నది. అయితే, డిసెంబర్ నుంచే కశ్మీర్‌లో కశ్మీరీయేతరులపై భారీ దాడికి ప్రణాళిక వేస్తున్నట్లుగా నిఘా సంస్థల విచారణలో గుర్తించింది. మూసాకు పాకిస్తాన్ భద్రతా దళాలతో ప్రత్యక్ష సంబంధాలు ఉన్న నేపథ్యంలో పాకిస్తాన్ సైన్యంలోని స్పెషల్ సర్వీస్ గ్రూప్ (%యూా+%) భారత్‌పై దాడులకు సహాయం చేయాలనే ఉద్దేశ్యంతో పారా కమాండోగా ఉన్న మూసాను లష్కరేలో చేర్చుకున్నది. 2024 అక్టోబర్‌లో గగన్‌గిర్, బారాముల్లాలోని జరిగిన ఉగ్రవాద దాడుల్లో ముసా పాల్గొన్నాడు. ఆ సమయంలో గగన్‌గిర్‌లో ఆరుగురు స్థానికేతరులు, ఓ వైద్యుడిని ఉగ్రవాదులు లక్ష్యంగా చేసుకున్న విషయం తెలిసిందే. బూటాపాత్రిలో ఇద్దరు సైనికులు అమరులయ్యారు. ఇద్దరు ఆర్మీ పోర్టర్లు ప్రాణాలు కోల్పోయారు.ఈ సంఘటనలో పాకిస్తాన్‌లో శిక్షణ పొందిన ఇద్దరు స్థానిక ఉగ్రవాదులు జునైద్ అహ్మద్, అర్బాజ్ మీర్ పేర్లు తెరపైకి వచ్చాయి. వీరిద్దరిని గతేడాది నవంబర్, డిసెంబర్‌లో జరిగిన వేర్వేరు ఎన్‌కౌంటర్లలో భద్రతా బలగాలు హతమార్చాయి. అప్పటి నుంచి ముసా కశ్మీర్ లోయలో భారీ దాడి చేయాలని ప్రణాళిక రూపొందించాడు. ఓవర్‌గ్రౌండ్ వర్కర్‌ని (%ూా+ఔం%) అంటే పహల్గాం దాడి తర్వాత అదుపులోకి తీసుకున్న ఉగ్రవాదుల స్థానిక సహచరులను విచారిస్తున్న సమయంలో ఈ విషయం వెల్లడైంది. కశ్మీర్ ఓవర్ గ్రౌండ్ వర్కర్స్ లాజిస్టిక్స్, నిఘా ఏర్పాటు చేసి ఉగ్రవాదులకు సహకారం అందించారు. గతంలో మూసా కశ్మీర్‌లో జరిగిన అనేక దాడుల్లో కూడా పాత్ర పోషించాడు. 2024 అక్టోబర్‌లో కశ్మీర్‌లోని గందర్బల్‌లోని గగన్‌గిర్‌లో జరిగిన దాడిలోనూ పాల్గొన్నాడు. దాడుల్లో ఆరుగురు స్థానికేతరులు, ఓ వైద్యుడు సైతం ప్రాణాలు కోల్పోయాడు. బారాముల్లాలోని నిర్వహించిన దాడిలో ఇద్దరు ఆర్మీ సిబ్బంది, ఇద్దరు ఆర్మీ పోర్టర్లు మరణించారు. ఈ దాడిలో ముసా పాత్ర పోషించాడు.పహల్గామ్ దాడిలో పాకిస్తాన్ నిఘా సంస్థ ఐఎస్ఐ ప్రమేయానికి మూసాకి ఉన్న సైనిక సంబంధాలే రుజువని భారత భద్రతా, నిఘా సంస్థలు విశ్వసిస్తున్నాయి. ఇలాంటి సంఘటనలో పాకిస్తాన్ %యూా+% కమాండో ప్రమేయం వెలుగులోకి రావడం ఇదే మొదటిసారి కాదు. వాస్తవానికి ఎస్ఎస్‌జీ పారా కమాండోలకు కఠినమైన శిక్ష ఉంటుంది. దాడులకు శారీరకంగా, మానసికంగా సిద్ధంగా ఉంటారు. అధునాతన ఆయుధాలను సైతం ఉపయోగించగల సామర్థ్యం ఉంటుంది. మూసాకు పాకిస్తాన్‌లో శిక్షణ పొందిన మరో ఇద్దరు స్థానిక ఉగ్రవాదులైన జునైద్ అహ్మద్ భట్, అర్బాజ్ మీర్ దాడుల్లో పాల్గొన్నారు. కానీ, ఈ ఇద్దరు నవంబర్, డిసెంబర్ 2024లో భద్రతా దళాలతో జరిగిన వేర్వేరు ఎన్‌కౌంటర్లలో మరణించారు. ┐

ఈ ఇద్దరు ఉగ్రవాదుల హత్య ముసా కశ్మీర్‌యేతర వ్యక్తులను లక్ష్యంగా ప్రణాళిక రూపొందించాడు.మరో వైపు ఇంటర్నెట్ ఆఫ్ ఖిలాఫత్ అంటే ఐఓకే పేరుతో పనిచేస్తున్న పాకిస్తాన్ సైబర్ సైన్యం, భారత సైన్యంపై సైబర్ దాడి చేయడానికి ప్రయత్నించింది. భారత్ సైబర్ టీమ్ అప్రమత్తంగా వ్యవహరించడంపై ప్రయత్నం విఫలమైంది. హ్యాకర్లు కీలకమైన వెబ్‌సైట్‌లను లక్ష్యంగా చేసుకొని ఆన్‌లైన్ సేవలకు అంతరాయం కలిగించేందుకు, వ్యక్తిగత సమాచారాన్ని పొందేందుకు ప్రయత్నించారు. భారత్ మల్టీలెవల్ సెక్యూరిటీ సిస్టమ్ కారణంగా రియల్ టైమ్‌లోనే దాడులను గుర్తించి అప్రమత్తమయ్యారు. శ్రీనగర్‌లోని ఆర్మీ పబ్లిక్ స్కూల్ (%ూూూా%), ఆర్మీ వెల్ఫేర్ హౌసింగ్ ఆర్గనైజేషన్ (%ూూఔూ%) డేటాబేస్‌లోకి, ఇండియన్ ఎయిర్ ఫోర్స్ ప్లేస్‌మెంట్ ఆర్గనైజేషన్ పోర్టల్‌ని హ్యాక్ చేసేందుకు ప్రయత్నాలు జరగ్గా.. జాతీయ నెట్‌వర్క్ అభేద్యంగా హ్యాకింగ్ వీలుకాలేదు.

# పాకిస్తాన్‌పై 24గంటల్లో భారత్ సైనిక చర్య..

## కీలక వ్యాఖ్యలు చేసిన పాక్ సమాచార శాఖ మంత్రి..!




పాకిస్తాన్‌పై భారతదేశం యుద్ధం చేయబోతుందని పాక్ మంత్రి కీలక వ్యాఖ్యలు చేశారు. రాబోయే 24-36 గంటల్లో పాకిస్తాన్‌పై భారతదేశం దాడి చేస్తుందని.. సైనిక చర్యకు ప్రణాళిక రూపొందించినట్లుగా విశ్వసనీయ సమాచారం ఉందని సమాచార మంత్రి అతుల్లా తరార్ పేర్కొన్నారు. భారత ప్రధాని నరేంద్ర మోదీ మంగళవారం త్రివిధ దళాలతో కీలక సమావేశం నిర్వహించిన విషయం తెలిసిందే. ఈ సమావేశంలో సైన్యానికి పూర్తి స్వేచ్ఛ ఇస్తున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. సాయుధ దళాల సామర్థ్యంపై ప్రధాని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో భారత సైన్యం తమపై దాడి చేయబోతుందనే భయాందోళనలకు గురవుతున్నది. ఇటీవల పహల్గాంలో జరిగిన ఉగ్రదాడి నేపథ్యంలో పాకిస్తాన్ ప్రేమం ఉందనే నిరాధార ఆరోపణలతో సైనిక చర్య తీసుకునేందుకు భారత్ సిద్ధమవుతోందని పాకిస్తాన్ సమాచార మంత్రి అతుల్లా తరార్ పేర్కొన్నారు. పాకిస్తాన్ సైతం ఉగ్రవాద బాధిత దేశంగా ఉందని పేర్కొన్నారు. పహల్గాం దాడిలో నిజానిజాలను తెలుసుకునేందుకు ఇస్లామాబాద్ నిపుణుల కమిషన్ ద్వారా విశ్వసనీయమైన, పారదర్శకమైన స్వతంత్ర దర్యాప్తునకు ప్రతిపాదించిందని.. భారత్ ఇందుకు అంగీకరించలేదన్నారు. భారత్ కావాలనే యుద్ధం చేస్తుందన్నారు.ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన మంగళవారం అత్యున్నత రక్షణ అధికారులతో సమావేశం జరిగింది. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్, త్రివిధ దళాల అధిపతులు ఈ సమావేశానికి హాజరయ్యారు. చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ (%జణూ%) జనరల్ అనిల్ చౌహాన్ సైతం పాల్గొన్నారు. ఈ సమావేశం దాదాపు గంటన్నర పాటు కొనసాగింది. ఉగ్రవాదాన్ని అంతమొందించడతమే మన జాతీయ సంకల్పమని ప్రధాని పేర్కొన్నారు. సాయుధ దళాల సామర్థ్యాలపై ప్రధాని మోదీ పూర్తి విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. ఉగ్రవాదం అణచివేతలో సైన్యానికి పూర్తి స్వేచ్ఛ ఇస్తున్నట్లు ప్రకటించారు. కార్యాచరణను రూపొందించుకోవడంలో సైన్యానికి పూర్తి స్వేచ్ఛ ఉంటుందని, ఎప్పుడు.. ఎలా స్పందించాలో నిర్ణయించుకునే స్వేచ్ఛ సైన్యానికి ఉందని చెప్పారు. పహల్గాం దాడి వెనుక ఉన్న ఉగ్రవాదులను, వారి మద్దతుదారులను వేటాడి ఊహకు అందని విధంగా శిక్షిస్తామన్నారు. భారతదేశం ఉగ్రవాదులను.. వారి మద్దతుదారులను గుర్తించి, శిక్షిస్తుందని ప్రధాని మోదీ చెప్పారు. ఉగ్రవాదులను భారతదేశం తరిమికొడుతుందని ప్రధానమంత్రి స్పష్టం చేశారు.పహల్గాం ఉగ్రదాడిలో 26 మంది పర్యాటకులు ప్రాణాలు కోల్పోయాడు. ఈ దాడి తర్వాత పాకిస్తాన్‌పై భారత్ కఠిన చర్యలు దిగింది. దాడి జరిగిన మరుసటి రోజు కేబినెట్ భద్రతా కమిటీ (%జజూ%) సమావేశం కూడా జరిగింది. ఈ భేటీలో జమ్మూ కశ్మీర్‌లో ఎన్నికలు విజయవంతంగా పూర్తయ్యాయని.. రాష్ట్రం నెమ్మదిగా ఆర్థిక పురోగతి వైపు పయనిస్తున్న సమయంలో దాడి జరిగినట్లుగా పేర్కొన్నారు. ఈ సమావేశంలోపై ఐదు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. సింధు జల ఒప్పందాన్ని వెంటనే నిలిపివేస్తున్నట్లు ప్రకటించింది. అట్టారి చెక్‌పోస్ట్‌ను మూసివేయడం, సార్క్ వీసాల జారీని నిలిపివేస్తున్నట్లు స్పష్టం చేసింది. పాకిస్తాన్ హైకమిషన్‌లో నియమించిన రక్షణ, సైనిక, నావికాదళ, వైమానిక దళ సలహాదారులను వారంలోగా దేశం విడిచి వెళ్లిపోవాలని ఆదేశించింది.

## పథకం ఆగలేదు అనడానికి సీఎం రేవంత్‌కు సిగ్గుండాలి : హరీశ్‌రావు

**హైదరాబాద్: (అక్షరంన్యూస్)**

తెలంగాణలో అన్ని సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని సీఎం రేవంత్ రెడ్డి రవీంద్ర భారతి వేదికగా చేసిన వ్యాఖ్యలపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. ప్రజలు కష్టాల్లో ఉంటే ఎందుకు రావడం లేదని నువ్వే అంటున్నావు, మరోవైపు ప్రజలకు కష్టాలు లేవు, మాది ప్రజా పాలన అంటున్నావు రేవంత్‌కు జపాన్ వెళ్లి వచ్చి మైండ్ పాడైనట్లుంది లేకుంటే రజతోత్సవ సభకు వచ్చిన జనాన్ని చూసి మైండ్ బ్లాంక్ అయినట్లుంది.సిగ్గులేకుండా ఏ పథకం ఆగిపోయిందో చెప్పాలి అంటున్నడు కేసీఆర్ కిట్టు ఆగిపోలేదా, దళిత బంధు ఆగిపోలేదా, బీసీ బంధు ఆగిపోలేదా, గొర్రెల పంపిణీ ఆగిపోలేదా, రెండు నెలల పింఛన్లు ఆగలేదా, డబుల్ బెడ్ రూం ఇళు ్లలు ఆగలేదా, స్కాలర్ షిప్స్ ఆగలేదా, ఫీజు రీయింబర్స్ మెంట్ ఆగలేదా. మీ 15 నెలల పాలనలో ఆగని పథకం ఏదైనా ఉందా? విద్యార్థులను ముందు పెట్టుకొని, ఇచ్చిన మాట మీద నిలబడుతా అని గొప్పలు చెప్పి సప్పట్లు కొట్టించుకుంటున్నవు అని రేవంత్ రెడ్డిపై హరీశ్‌రావు ఫైర్ అయ్యారు.నీ ఆరు గ్యారెంటీలు ఏమైనయి, నీ 420 హామీలు ఏమైనయి, ఏడాదిలో రెండున్నర లక్షల ఉద్యోగాలు ఏమైనయి జాబ్ క్యాలెండర్ ఏమైంది, విద్యార్థులకు విద్యాభరోసా కార్డు ఏమైంది, విద్యార్థినులకు స్కూటీ ఏమైంది, మహిళలకు 2500 ఏమైంది, తులం బంగారం ఏమైంది, కౌలు రైతులకు భరోసా ఏమైంది, 15వేల రైతు భరోసా ఏమైంది, ఇంకా సిగ్గు లేకుండా మాట తప్పను, శత్రువులు కూడా నన్ను ఏమనరు అంటడు. ఒక్కసారి నీ మేనిఫెస్టో చూసుకో రేవంత్ రెడ్డి. నీ మాట తప్పుడు ఏందో నీకే అర్థమైతది నీ సవాల్‌ను నేను స్వీకరిస్తున్నా రేవంత్ రెడ్డి, నువ్వు అన్నట్లు కాళేశ్వరం మీద చర్చ పెడుదామా? రుణమాఫీ మీద పెడుదామా? రైతు బంధు మీద పెడుదామా? నీ బోగస్ 60 వేల ఉద్యోగాల మీద పెడుదామా, కులగణన మీద పెడుదామా? దేని మీదైనా చర్చకు సిద్ధం, ప్లేస్, టైం నువ్వే చెప్పు అని రేవంత్ రెడ్డిని హరీశ్‌రావు సవాల్ విసిరారు.┐

రుణమాఫీ మీద చర్చ అని ఇప్పటికే తోకముడిచినవు ఇప్పుడు కూడా అలా చేసి తప్పించుకోకు పదేళ్లు అధికారంలో ఉంటా అని పగటి కలలు కంటున్న రేవంత్ రెడ్డి, ఉన్న మూడేళ్లు నీ కుర్చీ సక్కగ ఉండేలా చూసుకో. ఏ పక్క నుంచి ఎవరు వచ్చి లాక్కుంటరో చూసుకో నువ్వు ఎంత మేకపోతు గాంభీర్యం చూపినా, కాంగ్రెస్ సర్కారు అట్టర్ ఫ్లాప్ అన్నది రోజుకోసారి నిరూపితమవుతున్నది. ఇదెక్కడి దిక్కుమాలిన ప్రభుత్వం అని అనుకోని ప్రజానీకం ఉందా అధికారంలోకి వచ్చిన 15 నెలల్లోనే ఇంత ఘోరంగా విఫలమైన ప్రభుత్వం మరొకటి లేదు అతి తక్కువ కాలంలో అన్ని వర్గాల ప్రజలతో తిట్లు తింటున్న ఏకైక సీఎం రేవంతే అని హరీశ్‌రావు పేర్కొన్నారు. శిశుపాలుడి లెక్క తప్పు మీద తప్పు చేస్తున్న నీ వైఖరిని ప్రజలు అందరూ గమనిస్తున్నారు. తగిన సమయంలో బుద్ధి చెబుతారు. నీ పేరును కేసీఆర్ పలకాలని ఎన్నో రోజుల నుంచి అడుక్కుంటున్నవు. కుసంస్కారం, కుంచిత స్వభావం ఉన్న నీలాంటి వారి పేరును కేసీఆర్ తీయవలిసిన అవసరం ఏమిటి? అని సీఎంను హరీశ్‌రావు ప్రశ్నించారు.



# చికాగో అమరవీరుల స్ఫూర్తితో 139 వ మే డే..

## పదవ తరగతి ఫలితాలలో అన్నారుగూడెం విద్యార్థిని ఆపతి ప్రజ్ఞ సాయికి 589 మార్కులతో మండలంలో టాప్ రుగా నిలిచినది...



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మే 1 /తల్లాడ (అక్షరంన్యూస్)

అన్నారుగూడెం వాస్తవ్యులైన ఆపతి రామారావు పద్మావతిల కుమారుడు ఆపతి గురు ప్రసాద్ శిరీషాల కుమార్తె ఆపతి ప్రజ్ఞ సాయికి నిన్న ప్రకటించిన పదవ తరగతి ఫలితాలలో తల్లాడ మండలంలోని అత్యధిక మార్కులు 589 సాధించడం జరిగినది. ప్రజ్ఞ సాయి ఒకటి నుంచి తొమ్మిది తరగతుల వరకు తల్లాడ వైరా ప్రైవేటు పాఠశాలల యందు చదివి తొమ్మిది 10వ తరగతి హైదరాబాద్లోని శ్రీ చైతన్య పాఠశాల యందు చదివి అత్యధిక మారుకులు సాధించడం జరిగినది ప్రజ్ఞ సాయి తల్లిదండ్రులు ఇద్దరు విద్యాధికులు తండ్రి కళాశాల అధ్యాపకులుగా తల్లి శిరీష గురుకుల పాఠశాలలో అధ్యాపకురాలుగా పనిచేస్తున్నారు. అత్యధిక మార్కులు సాధించిన ప్రజ్ఞశాయని భాజపా జిల్లా నాయకులు ఆపతి వెంకట రామారావు అభినందనలు తెలి తెలియపరుస్తూ ప్రజ్ఞ సాయి వలె మన గ్రామము లోని యువత అత్యంత శ్రద్ధతో కష్టపడి చదివి గ్రామానికి వారి కన్నా తల్లిదండ్రులకు పేరు తేవాలని యువత ప్రజ్ఞసాయని ఆదర్శంగా తీసుకోవాలని తెలిపారు. ఇంకా గ్రామములోని పలువురు ప్రజ్ఞ సాయికి అభినందనలు తెలియజేశారు.

## ప్రభుత్వ అలసత్వం అధికారుల నిర్లక్ష్యం ..

- ధాన్యం రైతులు అగచాట్లు ..
- తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు
- లక్షల క్వింటాల ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మే 1/వైరా (అక్షరంన్యూస్)

ఏన్కూరు:- ఖమ్మం జిల్లాలో బుధవారం రాత్రి వచ్చిన గాలి దుమారం వర్షం తో లక్షల క్వింటాళ్ల ధాన్యం తడిసి పోయింది అని ఇందుకు ప్రభుత్వ అలసత్వం అధికారుల నిర్లక్ష్యం కారణం అని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు ఏన్కూరు మండలం లో బుధవారం కురిసిన అకాల వర్షాలు తో తడిసిన ధాన్యాన్ని రైతు సంఘం బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ గత ఇరవై రోజులు నుంచి ధాన్యం రాసులు పోసి కొనుగోలు కోసం రైతులు ఎదురుచూస్తున్న ప్రభుత్వం కనీసం గన్ని సంచులు సరఫరా చేయకపోవడంతో రైతులు ఆరబోసిన ధాన్యం వర్షం తో తడిసి పోయింది అన్నారు, గత ఐదు రోజులుగా కటాలు వేయడం లేదని,కటాలు వేసిన ధాన్యం బస్తాలు లారీలు కొనుగోలు కేంద్రాల్లో కి రాకపోవడంతో ధాన్యం బస్తాలు కూడా తడిసి పరిస్థితి ఉందని అన్నారు. జిల్లా లో లక్షల క్వింటాళ్ల ధాన్యం రాసులు కొనుగోలు కేంద్రాల్లో ఉన్నాయి అని జిల్లా మంత్రులు, జిల్లా కలెక్టర్ భాధ్యత తీసుకుని ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు దుగ్గి కృష్ణ, జిల్లా నాయకులు అంబటి శ్రీనివాస రెడ్డి, ఏన్కూరు మండల కార్యదర్శి గుండా సత్యనారాయణ రెడ్డి, ఏన్కూరు సోసైటి డైరెక్టర్ కొనకంచి వెంకటేశ్వరరావు, మాడపాటి రాజేష్, ముక్తి బిక్షం, ఎర్రగడ్డ చంద్రయ్య, కొత్తపల్లి కనకరావు, రమేష్, ముక్తి వాసు తదితరులు పాల్గొన్నారు.

## మే డే స్ఫూర్తితో హక్కులకై పోరాడుదాం..

**మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి వర్గ సభ్యులుఎన్ వి రాకేష్**




ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మే 1 (అక్షరంన్యూస్)

పాలకవర్గాల దమనకాండతో చికాగో కార్మిక వర్గం చిందించిన రక్తం, విధించిన ఉరిశిక్షను సైతం లెక్క చేయకుండా పోరాడి సాధించిన ఎనిమిది గంటలకు పని దినంనీ కాపాడుకోవడం కోసం వారిచ్చిన స్ఫూర్తితో పెద్ద ఎత్తున ఉద్యమించాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఖమ్మం డివిజన్ కార్యదర్శి వర్గ సభ్యులు ఎన్వి రాకేష్ పిలుపునిచ్చారు 139వ మేడే సందర్భంగా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఆధ్వర్యంలో కామేపల్లి మండల కేంద్రంలో మరియు పాత లింగాల గ్రామంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జండాలను ఆవిష్కరించారు. అనంతరం మాస్ లైన్ ఖమ్మం డివిజన్ కార్యదర్శి వర్గ సభ్యులు ఎన్వి రాకేష్ మాట్లాడుతూ అసంఘటిత కార్మిక వర్గం ఎలాంటి సామాజిక భద్రత లేదని మరోపక్క కార్పొరేట్ శక్తులకు 15 లక్షల కోట్ల రాయితీలుగా ప్రభుత్వ రంగ సంస్థల అప్పగిస్తున్నారని విదేశీ పెట్టుబడులకు గేట్లు బార్ల తెరిసారని వారు విమర్శించారు మరోపక్క పేదలకు ఇచ్చే సంక్షేమ పథకాలు పై కోత విధిస్తున్నారని వారు విమర్శించారు. అన్ని రకాల అసంఘటిత కార్మికులను ఆదుకోవాలని ఔట్సోర్సింగ్ కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యులర్ చేసి సమాన పనికి సమాన వేతనం పెన్షన్ తదితర సౌకర్యాలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక రైతాంగ విద్యార్థి యువజన మహిళ వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా మేడే స్ఫూర్తితో పోరాడుదామని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాస్ లైన్ మండలం నాయకులు పగిడిపల్లి సర్వయ్య చల్లా రాజు వీరయ్య సత్తిరెడ్డి బాలు వెంకట చారి నాగయ్య సాంబయ్య కిషన్ రాజు జంపన్న రాకేష్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.





## కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్ల రద్దుకై పోరాడుదాం..




ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మే 1/ తల్లాడ (అక్షరంన్యూస్)

తల్లాడ మండల కేంద్రంలో టీ యు సి ఐ ఆధ్వర్యంలో 139 వ మే డే అరుణపతాక జెండాను తల్లాడ ఏరియా అధ్యక్షులు పటాన్ నాగుల మీరాఎగరవేయడం జరిగింది. అనంతరం పట్టణంలో ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కార్మికులను ఉద్దేశించి టియుసిఐ ఖమ్మం జిల్లా సహాయ కార్యదర్శి డి శ్రీనివాసరావు జిల్లా కార్యవర్గ సభ్యులు షేక్ లాల్మియాలి మాట్లాడుతూ .. కార్మికులు పోరాడి సాధించుకున్న 44 చట్టాలను అమలు చేసి దేశంలో ఉన్న 50 కోట్ల మంది కార్మికుల సమస్యలను పరిష్కరించవలసిన బాధ్యత నరేంద్ర మోడీ ప్రభుత్వం విస్మరించడం శోచనీయమని అన్నారు. మోడీ ప్రభుత్వం కార్పొరేట్ అధిపతులు అంబానీ,ఆదానీ లకు ప్రజా సంపదను కట్టబెట్టేందుకే కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను తెచ్చి కార్మిక వర్గానికి మరణశాసనం విధించారని వారు అన్నారు.

అన్నదాత రైతన్న అంటూ భారత వ్యవసాయ రంగాన్ని బలిపీఠం ఎక్కిస్తున్న నరేంద్ర మోడీ రైతు వ్యతిరేక విధానాలను నిరసించాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వ కార్మిక రైతు వ్యతిరేక విధానాలను, అన్యాయాన్ని ప్రశ్నిస్తే, కార్మికుల్ని, నిర్బంధిస్తుందని వారు తెలిపారు. కేంద్ర సర్కార్ ఫాసిస్ట్ పాలన కొనసాగిస్తూ,ఎమర్జెన్సీని మరిపిస్తోందని వారు అన్నారు. కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులందరినీ వెంటనే పర్మినెంట్ చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మి వేయడం ఆపి, రక్షించాలని, వారు డిమాండ్ చేశారు.

సుప్రీంకోర్టు 2016 అక్టోబర్ 26 తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం వెంటనే అమలు చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 139,వ మేడే సందర్భంగా టి యు సి ఐ.జాతీయ కమిటీ ప్రత్యేకంగా పిలుపునిచ్చిందని వారు తెలిపారు. ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టి ఐక్యతను విచ్ఛిన్నం చేస్తూ, లౌకిక విలువలను పాతరేస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. 8 గంటల పని విధానాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. దేశంలోని కార్మికులందరికీ పీఎఫ్, ఈఎస్ఐ చట్టాలను అమలు చేయాలని నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్వేచ్ఛ భారత్ లో అగ్ర భాగాన ఉన్న గ్రామపంచాయతీ, మున్సిపల్ కార్మికులకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక నిధి కేటాయించి, ఉద్యోగాలు పర్మినెంట్ చేయాలని, సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులను పర్మనెంట్ చేయాలని, డిమాండ్ చేశారు. చికాగో అమరవీరుల అమరత్వం స్ఫూర్తితో

మేడే సభలు నిర్వహించి, కార్మిక ఉద్యమానికి సమర శంఖం పూరించాలని కార్మిక లోకానికి పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ తల్లాడ ఏన్కూర్ సంయుక్త మండల కార్యదర్శి కొండే వెంకటేశ్వర్లుటియుసిఐ తల్లాడ ఏరియా కమిటీ నాయకులు డి రమణ సిహెచ్ నరేష్ సిహెచ్ రాఘవ జి నాగయ్య దేవదానం కృష్ణారావు రామకృష్ణ శ్రీను రాఘవ వెంకటేశ్వర్లు రాంబాబు జగన్ కోటేశ్వరరావు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు కంచనపల్లి పీఏసీఎస్ చైర్మన్ ఎన్నిక

జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్)మే 01: కంచనపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ ఎన్నిక శుక్రవారం ఉదయం 11 గంటలకు పీఏసీఎస్ కార్యాలయంలో జరుగుతుందని జిల్లా సహకార అధికారి రాజేందర్ రెడ్డి తెలిపారు. పీఏసీఎస్ చైర్మన్ చీమలపాటి రవిందర్ మార్చి 17న మృతి చెందిన విషయం విదితమే. దీంతో నూతన చైర్మన్ను ఎన్నుకోవడం కోసం నిర్వహించే ప్రత్యేక సమావేశానికి జిల్లా సహకార కార్యాలయం అసిస్టెంట్ రిజిస్ట్రార్లు బి.దివ్య. వి. వేణుగోపాల్ పరిశీలకుల గా హాజరవుతారని ఆయన తెలిపారు.

### చైర్మన్ పదవి కోసం క్యాంపుకు తరలి వెళ్లిన డైరెక్టర్లు ?



కంచనపల్లి పీఏసీఎస్ చైర్మన్ పదవిని కైవసం చేసుకోవడం కోసం కాంగ్రెస్కు చెందిన ఏడుగురు డైరెక్టర్లు క్యాంపుకు తరలి వెళ్లినట్లు సమాచారం. చైర్మన్ పదవీ కాలం మూడు నెలలు మాత్రమే ఉన్న. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రభుత్వం పదవీ కాలాన్ని పొడగించే అవకాశముందనే ఆశతో అధికార పార్టీకి చెందిన డైరెక్టర్లు క్యాంపుకు వెళ్లినట్లు అవగతమవుతుందని కాంగ్రెస్ శ్రేణులు చర్చించుకుంటున్నారు.

13 మంది డైరెక్టర్లకు గాను చీమలపాటి రవిందర్ మృతి చెందగా, 12 మంది డైరెక్టర్లలో కాంగ్రెస్ కు చెందిన ఏడుగురు డైరెక్టర్లు క్యాంపుకు తరలి వెళ్లారు. చైర్మన్ రేసులో అయితా జయరాములు, కావటి భాస్కర్లు ఉన్నారు

# కార్మికులకు పని గంటల పెంపుదలను వ్యతిరేకిస్తూ పోరాడాలి టి యు సి ఐ పిలుపు

ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మే 1 వైరా ( అక్షరంన్యూస్)

దేశంలో 47 కోట్ల మంది శ్రమజీవులలో కేవలం ఏడు కోట్ల మందికి మాత్రమే ఉద్యోగ సాంఘిక భద్రత తగిన వేతనాలతో జీవిస్తున్నారని, మిగతా 40 కోట్లశ్రమజీవులందరికీ సరిపడా వేతనాలు లేక బ్రతుకు భద్రత లేక కొట్టుమి ట్టాడుతున్నారని, రాజ్యాంగం కోర్టుల గురించి ఉప్పల వల్లించే పాలకులు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని సుప్రీంకోర్టు తీర్పును రాజ్యాంగం ప్రకారం ఎందుకు అమలు చేయడం లేదో సమాధానం చెప్పాలని ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా టి యు సి ఐ జిల్లా ఉపాధ్యక్షులు ఎల్లదండి బాబు విమర్శించారు. గురువారం వైరా లో మోటారు వర్కర్స్ యూనియన్ కార్యాలయం వద్ద గురువారం టీ యు సి ఐ ఆధ్వర్యంలో 139వ మే డే ఎర్ర జెండాను ఆవిష్కరణ, సభలలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా యలదండి బాబు మాట్లాడుతూ, మనిషి జీవించటానికి సరిపడే వేతనాలు ఎందుకు నిర్ణయించలేదు సమాధానం కేంద్ర ప్రభుత్వం చెప్పాలని పాలకుల కుట్రలను మేడే సందర్భంగా అర్థం చేసుకోవాలని, శ్రామిక వర్గం జీవించటానికి లివింగ్ వేతనాలను సరిపడే విధంగా ఇవ్వాలని,అందుకు కార్మిక వర్గం పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. కార్మిక వర్గం పోరాడి సాధించిన 44 కార్మిక చట్టాలలో 15 చట్టాలను ప్రభుత్వం అడ్రస్ లేకుండా చేసి మిగతా 29 చట్టాలను నాలుగు లేబరు కోడ్స్ గా ఆమోదించి అమలు చేయటం వలన కార్మికులను కట్టు బానిసలుగా మార్చుకుంటున్నారని,



ట్రేడ్ యూనియన్ హక్కులైన సమ్మె వేతనాల గురించి బేరసారాలు లేకుండా చేయటం అధిక పని గంటలు నియమిత కాల పరిమితి గల ఎంప్లాయిమెంట్ ఉండే విధంగా నిబంధనలు పరిశ్రమల మూసివేత మరియు కార్మికుల తొలగింపులకు కొలతరం అవకాశాలను కోడ్స్ లో పొందుపరిచారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. హక్కులను అరంచడమే తప్ప మరొకటి కాదని పాత చట్టాలను నవీకరిస్తున్నామని మోడీ తియ్యటి పలుకులు విషపు గుళికలపై పంచదార పోత లాగా ఉన్నాయని వీటిని కార్మికులు అర్థం చేసుకోవాలని మేడే స్ఫూర్తితో కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్ ను వ్యతిరేకించుటకై పోరాటాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ వైరా డివిజన్ కార్యదర్శి కె అర్జున్ రావు, హమాలీ సంఘం రాష్ట్ర కార్యదర్శి డి శ్రీనివాసరావు, యూసీ జిల్లా నాయకులు ఎస్కే లాల్మియా, ఎస్.కె రాజ సాహెబ్, తడకమళ్ళ చంద్రావు,పూజల రవి, సేలం రాము కొమ్మువరపు గిరి, తుపాకుల రామకృష్ణ, అన్నారపు సైదరావు బెజవాడ విజయ్ బాబు, కొత్తపల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# మే డే స్ఫూర్తితో కార్మికుల సమస్యలపై పోరాడుదాం..





**• సామ్రాజ్యవాదం, మతోన్మాదం,**
**• కార్పొరేట్ సంస్థలను వేతిరేకించండి...**

సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం.

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 1 వైరా (అక్షరంన్యూస్)

చికాగో నగరంలో పెట్టుబడి దారుల తుపాకులకు ప్రాణాలను బలిదానం చేసిన కార్మికుల పోరాట చరిత్రను, త్యాగాలను స్మరించుకుంటూ మేడే పోరాట స్ఫూర్తితో శ్రమ దోపిడీ, అసమానతలు, సామ్రాజ్యవాదం, మతోన్మాదం, కార్పొరేట్ సంస్థలకు వ్యతిరేకంగా కార్మికులు నిరంతరం పోరాడాలని సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం పిలుపునిచ్చారు. సిపిఐ(ఎం) వైరా పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మేడే ఘనంగా నిర్వహించారు. పార్టీ కార్యాలయం బోడేపూడీ వెంకటేశ్వరరావు భవనం వద్ద డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం, రింగ్ రోడ్డు సెంటర్ వద్ద పట్టణ కార్యదర్శి చింతనిప్పు చలపతిరావు పార్టీ జెండాలను ఎగురవేశారు. వైరా మున్సిపాలిటీ పరిధిలోని గండగలపాడు, సోమవారం, లాలాపురం, పల్లిపాడు, దిద్దుపుడి, బ్రాహ్మణపల్లి, హనుమాన్ బజార్, సుందరయ్య నగర్, లిలా సుందరయ్య నగర్ లలో సీనియర్ నాయకులు పార్టీ జెండాలను ఎగురవేశారు. అనంతరం డప్పు దళంతో వందల సంఖ్యలో పార్టీ శ్రేణులు సిఐటీయూ, పార్టీ జెండాలను ఎత్తుకుని మే డే వర్ధిల్లాలి, ప్రపంచ కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి నినదిస్తూ వైరా పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో భూక్యా వీరభద్రం రిక్షా తోక్కి కార్యకర్తలను ఉత్తేజ పరిచారు. బైకులు, ఆటోలు కూడా భారీగా పాల్గొన్నాయి. ఈ సందర్భంగా పార్టీ పట్టణ కార్యదర్శి చింతనిప్పు చలపతిరావు అధ్యక్షతన జరిగిన సభలో భూక్యా వీరభద్రం మాట్లాడుతూ కేంద్రంలోని బిజేపి ప్రభుత్వం కార్మికులు పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్స్ గా మార్చి కార్మికులను యజమానులకు కట్టు బానిసలుగా మారుస్తున్నారని, పెట్టుబడిదారులు, కార్పొరేట్ సంస్థల లాభాల కోసం 8 గంటల పని దినాన్ని 12 గంటలకు పెంచుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బిజేపి ప్రభుత్వం ఉగ్రవాదులు దాడులతో రాజకీయం చేస్తూ మతోన్మాదాన్ని రెచ్చగొట్టి మతాల మధ్య గొడవలను సృష్టించి ప్రజల మధ్య ఐక్యతను దెబ్బతీస్తుందని విమర్శించారు. లౌకిక తత్వాన్ని, ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం పాలు చేస్తూ దేశంలో అలజడిని సృష్టించి రాజకీయ లబ్ధి పొందాలని బిజెపి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను కార్మికులందరూ ఐక్యంగా తిప్పి కొట్టాలని కోరారు. మే డే స్ఫూర్తితో కార్మికుల సమస్యలపై ఐక్యంగా పోరాడుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బొంతు రాంబాబు, జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్, డివిజన్ కమిటీ సభ్యులు దోడ్డపనేని కృష్ణార్జునరావు, తూము సుధాకర్, నాయకులు, హరి వెంకటేశ్వరరావు, గుడిమెట్ల రజిత, బొంతు సమత, గుమ్మా నరసింహారావు, గుడిమెట్ల మోహన్ రావు, అనుమోలు రామారావు, కొంగర సుధాకర్, కామినేని రవి, ఎస్.కె నాగుల్ పాషా, తోట కృష్ణవేణి, షేక్.జమాల్ సాహేబ్, బాజోజు రమణ, బోడేపూడి వీరభద్రం, మల్లెంపాటి వీరభద్రరావు, మల్లేంపాటి రామారావు, మల్లెంపాటి ప్రసాదరావు, పారుపల్లి చంద్రశేఖర్ బాబు, కంసాని మల్లికాంబ, సంక్రాంతి పురుషోత్తమరావు, బెజవాడ వీరభద్రం, పాపగంటి రాంబాబు, యనమద్ది రామకృష్ణ, ఓర్పు సీతారాములు, చింతనిప్పు సులోచన, మాడపాటి మల్లికార్జున్ రావు, మాడపాటి వెంకటి, నూకల వెంకటేశ్వరరావు,అమరనేని కృష్ణ , మాడపాటి రామారావు, భూక్యా విజయ, బత్తుల ప్రమీల, చావా కళావతి, తాటి కృష్ణకుమారి తదితరులు పాల్గొన్నారు.

## పది ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచినవైష్ణవి పాఠశాల విద్యార్థులు సన్మానంచేసిన యాజమాన్యం






వికారాబాద్, మే 1,అక్షరం ప్రతినిధి:

బుధవారం తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసిన పదవ తరగతి ఫలితాల్లో వికారాబాద్ పట్టణంలో గల వైష్ణవి హై స్కూల్ విద్యార్థులు ఎప్పటిలాగే ఉత్తమ ప్రతిభ ఘనపరిచారు. గత 14 సంవత్సరాలుగా వైష్ణవి హై స్కూల్ డైరెక్టర్లు టీ.నర్సింలు, వై.సునీల్ కుమార్ ల ఆధ్వర్యంలో ప్రతి ఏడాది పాఠశాల ఉత్తమ ఫలితాలను సాధిస్తూ వస్తుంది. ఎప్పటిలాగే ఈయేడాది కూడా పది ఫలితాల్లో పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనపరిచారు. ఏడుగురు విద్యార్థులు 500 కు పైగా మార్పులు సాధించగా, 565 మార్కులతో టి.సాయి ధీరజ్ పాఠశాల టాఫర్ గా నిలిచాడు. అలాగే 560 మార్కులు సాధించిన కె.సమన్విత, 556 మార్కులు సాధించిన బి.హర్షవర్ధన్ లను గురువారం స్కూల్ డైరెక్టర్లు టీ.నర్సింలు, వై.సునీల్ కుమార్, ప్రిన్సిపల్ పద్మ లు విద్యార్థులను అభినందిస్తూ సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ... విద్యార్థులకు మంచి భవిష్యత్తు అందించడమే మా పాఠశాల లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మేడే స్ఫూర్తితో ఉద్యమాలు....

**ఘనంగా మేడే ఉత్సవాలు...**





పనితి సైదులు ఆధ్వర్యంలో ఘనంగా మేడే ఉత్సవాలు....

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 1/ వైరా (అక్షరంన్యూస్)

వైరా మున్సిపాలిటీ ఏడవ వార్డు లో వైరా నియోజకవర్గ నాయకులు పనితి సైదులు ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించి మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సొంత ఖర్చుతో 200 మంది కార్మికులకు

లేబర్ ఇన్సూరెన్స్ చేపించి. కార్మికులకు నేనున్నానని 365 రోజులు కార్మికులకు పని చూపిస్తూ వారి యొక్క కుటుంబ నా యొక్క కుటుంబం అని వారికి అండగా ఉంటూ ఉన్న గొప్ప వ్యక్తి సైదులు అని. అలాగే కాంగ్రెస్ పార్టీలో కూడా చురుకుగా ఉంటూ నియోజకవర్గం లోని ప్రజలలో తనకంటూ గొప్ప స్థానం నెలకొల్పుకున్న వ్యక్తి సైదులు. గతంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ఎన్నో సమస్యలను పోరాడి పరిష్కరించుకున్న వ్యక్తి సైదులు...

# విస్తృత స్థాయిలో ప్రజల్లోకి భూభారతి..

**• భూ భారతికి అనూహ్య స్పందన..**
**• నాలుగు పైలట్ మండలాల్లోని 72 రెవెన్యూ గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు పూర్తి..**
**• 555 మండలాల్లో అవగాహన సదస్సులు పూర్తి**
**• భూ సమస్యలపై 11, 630 దరఖాస్తుల స్వీకరణ..**
**• ఈ నెల 5వ తేది నుంచి జిల్లాకు ఒక మండలం చొప్పున 28 మండలాలలో భూ భారతి..**
**• 20 జిల్లాల్లో 45 సదస్సుల్లో స్వయంగా పాల్గొన్న రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**
**• మార్పుకు నాంది భూ భారతి .. మంత్రి పొంగులేటి**



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మే 1 (అక్షరంన్యూస్)

హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్రంలో భూ సమస్యలు శాశ్వత పరిష్కారమే లక్ష్యంగా గత నెల 14వ తేదీన అంబేద్కర్ జయంతి సందర్భంగా చారిత్రాత్మకమైన భూభారతి చట్టాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలులోకి తీసుకువచ్చింది. గౌరవ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారి ఆదేశాల మేరకు రిజిస్ట్రేషన్ ప్రక్రియకు ఏమాత్రం ఆటంకం కలగకుండా ఉండేలా పైలట్‌గా ఖమ్మం జిల్లా నేలకొం డపల్లి, కామారెడ్డి జిల్లా లింగంపేట, నారాయణ్‌పేట్ జిల్లా మద్దూర్, ములుగు జిల్లా వెంకటాపూర్ నాలుగు మండలాల్లో పూర్తి స్థాయిలో అమలు చేస్తున్నారు. ఇదే సమయంలో ఈ చట్టంపై ప్రజల్లో అవగాహన కల్పించడానికి ప్రతిరోజు ఒక మండలంలో రెండు గ్రామాల్లో అవగాహన సదస్సులు నిర్వహిస్తోంది. ఈ రెండు సదస్సుల్లో కలెక్టర్లు స్వయంగా పాల్గొనాలని ఆదేశించింది. ఇందుకోసం మండల స్థాయిలో తహశీల్దార్ డిప్యూటీ తహశీల్దార్ ఆధ్వర్యంలో ఆరుగురు సభ్యులతో రెండు బృందాలను ఏర్పాటు చేసింది.

ఈ భూభారతి చట్టం రైతులకు అర్థమయ్యే విధంగా చట్టాన్ని అమలు చేసే అధికారులకు ప్రత్యేకంగా శిక్షణా తరగతులు నిర్వహించింది. భూభారతి చట్టంలో కీలక పాత్ర వహించిన రెవెన్యూ శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఒక సవాల్‌గా తీసుకొని విస్తృత స్థాయిలో జిల్లాల్లో పర్యటించి రోజుకు రెండు, మూడు అవగాహనా సదస్సులలో స్వయంగా పాల్గొన్నారు. ఏప్రిల్ 17వ తేదీనుంచి 30వ తేదీవరకు దాదాపు 20 జిల్లాల్లో సుమారు 45 సదస్సులలో పాల్గొన్నారు.

నాలుగు పైలట్ మండలాల్లోని 72 రెవెన్యూ గ్రామాల్లో ఏప్రిల్ 17 వ తేదీ నుంచి 30వ తేదీవరకు రెవెన్యూ సదస్సులను పూర్తిచేశారు.

ఈ సదస్సుల్లో చట్టంపై ప్రజలకు అవగాహన కల్పిస్తూనే మరోవైపు ఆయా మండలాల్లో భూసమస్యలపై దరఖాస్తులను స్వీకరించారు. స్వీకరించిన ప్రతి దరఖాస్తుకు రశీదు అందజేశారు. ఒక ప్రత్యేక ఫార్మాట్ లో తయారు చేసిన దరఖాస్తులను రెవెన్యూ సదస్సుకు ముందు రోజే ప్రజలకు అందించారు.

లింగంపేటలో 3,702, వెంకటాపూర్‌లో 3,969, మద్దూర్‌లో 1,341, నేలకొండపల్లిలో 2,618 మొత్తం 11, 630 దరఖాస్తులను స్వీకరించారు. ఇందులో ప్రధానంగా పీపీబీకి సంబంధించి 3,446, సాదాబైనామాలపై 2,796 దరఖాస్తులు వచ్చాయి. వచ్చిన దరఖాస్తులన్నింటిని ఏరోజుకు ఆరోజు కంప్యూటర్ లో నమోదు చేసి సంబంధిత అధికారులకు పంపించారు. మండుటెండలను సైతం లెక్కచేయకుండా ప్రజలు స్వచ్ఛందంగా ఈ సదస్సుల్లో పాల్గొన్నారు. హైదరాబాద్ మినహా 605 మండలాలకు గాను 555 మండలాలలో బుధవారం నాటికి సదస్సులు పూర్తి అయ్యాయి.

వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి జూన్ 2వ తేదీ నాటికి ఆ నాలుగు మండలాల్లో భూ సమస్యలను పరిష్కరించే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది. మరోవైపు హైదరాబాద్ మినహా మిగిలిన 28 జిల్లాల్లో జిల్లాకు ఒక మండలాన్నిపైలట్ గా తీసుకొని 28 మండలాల్లో పూర్తిస్థాయిలో భూభారతి చట్టాన్ని అమలు చేయాలని నిర్ణయించింది.

### మార్పుకు నాంది : మంత్రి పొంగులేటి

"గౌరవ ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి గారి నేతృత్వంలో తెలంగాణ ప్రభుత్వం దార్శనికతతో తీసుకువచ్చిన భూభారతి చట్టం విప్లవాత్మక మార్పుకు నాంది పలకబోతోంది. నూటికి నూరు శాతం ప్రజలే కేంద్ర బిందువుగా ప్రజా సంక్షేమమే ధ్యేయంగా రైతు సంక్షేమమే లక్ష్యంగా ఈ చట్టం ఉంది. ఈచట్టానికి ప్రజల నుంచి అనూహ్య స్పందన లభిస్తోంది. జిల్లాల్లో పర్యటించిన సందర్భంలో తమ భూ సమస్యలు ఈ భూభారతి చట్టంతో పరిష్కారమవుతాయనే నమ్మకం, విశ్వాసాన్ని రైతులు వ్యక్తం చేశారు. ధరణితో వారు అనుభవించిన కష్టాలను, బాధలను వ్యక్తం చేశారు. ధరణి తో వారు ఎదుర్కొన్న సమస్యలను చెప్తుంటే వారు పడ్డ కష్టం కళ్ళముందే కనిపించింది. రైతుల భూ సమస్యలను వీలైనంత త్వరితగతిన పరిష్కరించడానికి అధికార యంత్రాంగాన్ని సంసిద్ధం చేశాం. ఇకనుండి రైతులు ఏ కోర్టుల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా రెవెన్యూ కార్యాలయంలోనే వాళ్ళ సమస్యకు పరిష్కారం లభిస్తుంది. ప్రజల వద్దకే అధికారులు వచ్చి పైసా ఖర్చు పరిష్కరించే విధానం నిరంతరం కొనసాగుతుంది. ఈ పైలట్ నాలుగు మండలాలలో కోర్టు పరిధిలో ఉన్న భూ సమస్యలు మినహా అన్ని సమస్యలను జూన్ 2వ తేదీ నాటికి పరిష్కరిస్తాం. ఆ నాలుగు పైలట్ మండలాల మాదిరిగానే ఈ నెల 5వ తేది నుంచి రాష్ట్రంలోని 28 జిల్లాల్లో జిల్లాకు ఒక మండలంలో పూర్తి స్థాయిలో భూ భారతిని అమలు చేస్తున్నాం.చట్టం తీసుకువస్తే సరిపోదు, ఆ చట్టం పూర్తి స్థాయిలో అమలు జరిగినప్పుడే రైతులకు నిజమైన న్యాయం లభిస్తుంది. ఆ దిశగా మా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుంది" అని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు.

# కిషోర్ గౌడ్ కు ఇంటర్నేషనల్ ఐకాన్ అవార్డు...



ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ మే 1 వైరా (అక్షరంన్యూస్)

పబ్లిక్ లైబ్రరీ వైజాగ్ నందు జరిగిన ఇంటర్నేషనల్ సోషల్ అవార్డ్స్,

ప్రెస్ క్లబ్ వరల్డ్ వైడ్ ఫౌండేషన్ వారు సంయుక్తంగా నిర్వహించిన ఇంటర్నేషనల్ అవార్డ్స్ పురస్కారఉత్సవంలో ఇంటర్ నేషనల్ ఐకాన్ అవార్డు 2025 సంస్కృత పుస్తక రచయిత మరియు జ్యోతిష్య వాస్తు సంఖ్యాశాస్త్రం నందు కనపరుస్తున్న ప్రతిభకు గాను డాక్టర్ గండు హరి కిషోర్ గౌడ్ కి ఇంటర్నేషనల్ ఐకాన్ అవార్డు రీసెర్చ్ ఎడ్యుకేషన్ రీసెర్చ్ జ్యోతిష్య వాస్తు న్యూమరాలజీ విభాగానికి ఇంటర్నేషనల్ ఐకాన్ అవార్డు దక్కింది. హరి కిషోర్ జాతీయ అంతర్జాతీయ బుక్ ఆఫ్ రికార్డ్స్ ఇప్పటివరకు రెండు వందల పైగా అందుకున్నారు. ఎంతమంది ప్రముఖుల మన్ననలు పొందారు.సంస్కృతం లో పీ.హెచ్ డీ.చేసినారు. శివపురాణం పుస్తకం సంస్కృత%శీ%లో వ్రాసినారు. జాతీయ అంతర్జాతీయ స్థాయిలో ఎన్నో అవార్డులు మరియు బుక్ అఫ్ రికార్డులు,ఎంతోమంది ప్రముఖుల కి జ్యోతిష్య సంఖ్యా శాస్త్రం నిచెప్పి ఎంతోమంది ప్రముఖుల భవిషత్ లకి మార్గనిర్దేశక%శీ% అయ్యారు. విశాఖపట్టణ%శీ% పబ్లిక్ లైబ్రరీ లో ఇం కిటర్నేషనల్ సోషల్ అవార్డ్స్ మరియు ప్రెస్ క్లబ్ వరల్డ్ వైడ్ ఫౌండేషన్ డైరెక్టర్ డాక్టర్.అమర్ బాలి, ఛత్తీస్గడ్ యూనివర్సిటీ ప్రొఫెసర్ మణికంఠందాస్ చేతులమీదు గా ఇంటర్నేషనల్ ఐకాన్ అవార్డును అందుకోవటంజరిగింది. ఈ సందర్భంగా వైరా ప్రముఖులు, నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

## ఘనంగా మే డే ఉత్సవాలు



జనగామ జిల్లా/రఘునాదపల్లి/( అక్షరం న్యూస్) మే %ూ%1: ప్రపంచ కార్మికుల దినోత్సవం సందర్భంగా మండలంలో వివిధ రంగాలకు చెందినకార్మికులు మే డే ఉత్సవాలను గురువారం మనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా సిపిఎం, సిపిఐ భవన నిర్మాణరంగ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జెండాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు పొదల నాగరాజు గంగాపురం మహేందర్, నామాల యాదగిరి, చంద్రయ్య, ఆంజనేయులు చక్రపాణి, వెంకటేశ్వర్లు, సీపీఐ నాయకులు కావటి యాదగి మడికంటి సోమన్న, అశోక్, రాములు ముప్పిడి ఎల్లయ్య, భవన నిర్మాణరంగ కార్మిక సంఘం నాయకులు రాస మల్ల కొమురయ్య, కృష్ణ అంజయ్య సమ్మయ్య కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన డిఎంహెచ్వో కళావతి భాయ్.



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 1 (అక్షరంన్యూస్)

తిరుమలాయపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న ఆర్ సీత నర్సిరెడ్డి కుమారుడి వివాహానికి హాజరైన జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి కళావతి భాయ్ గారు నూతన వధూవరులను ఆశీర్వదించారు ఖమ్మం రూరల్ మండలం రెడ్డిపల్లిలో ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన వివాహ కార్యక్రమానికి ఆమె హాజరయ్యారు .ఈ సందర్భంగా ఇరువురిని ఆశీర్వదించి నిండు నూరేళ్లు జీవించాలని కోరారు ఈ సందర్భంగా వచ్చిన వివిధ ప్రాంతాల్లో పనిచేస్తున్న సిబ్బందితో మాట్లాడుతూ పని ఒత్తిడి ఉన్నప్పటికీ మానసిక ప్రశాంతత కోసం సన్నిహితులు, బంధువులు, స్నేహితుల ఇళ్లలో జరిగే కార్యక్రమా లకు హాజరు కావలసిన అవసరం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమం లో గుంతేటి కనకలక్ష్మి వైద్యాధికారి బి వసుంధర, టి ఎన్ జి ఓస్ నాయకులు జడ్ ఎస్ జైపాల్ విజయ్ కుమార్, నెలకొండపల్లి యూనిట్ ఉపాధ్యక్షులు కందుల విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## కులగణన బీసీల ఆశల దీపం...

**బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు.**

**కులగణనకు మద్దతుగా పాలాభిషేకం...**



ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ మే 1 (అక్షరంన్యూస్)

దేశవ్యాప్తంగా కులగణన చర్చ సాగుతున్న తరుణంలో, బీజేపీ ఖమ్మం జిల్లా నేతలు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. కులగణన

అనేది సామాజిక న్యాయానికి బీజం వేయగలిగే చారిత్రక ప్రక్రియ అని బీజేపీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు అన్నారు.ఖమ్మం జడ్పీ కార్యాలయంలో బీజేపీ బీసీ

మోర్చా ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి నేతలు, కార్యకర్తలు భారీగా హాజరయ్యారు. మోదీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి, బీసీ వర్గాల సంక్షేమానికి మోదీ తీసుకుంటున్న చొరవను కొనియాడారు.ఈ సందర్భంగా కోటేశ్వరరావు మాట్లాడుతూ, "బీజేపీ ప్రభుత్వం దేశవ్యాప్తంగా జనగణనతో పాటు కులగణన చేపట్టేందుకు సన్నద్ధమవుతోంది. ఇది బడుగు, బలహీన వర్గాలకి న్యాయం జరిగే దిశగా ఒక కీలక అడుగు. బీసీల శాస్త్రీయ గణాంకాలు లేకపోవడం వల్ల అనేక సంక్షేమ పథకాల అమలులో వారికి నష్టమవుతోంది. కులగణన వచ్చి, ఈ లోటు తొలగిపోతుంది," అని పేర్కొన్నారు.

### కాంగ్రెస్‌పై తీవ్ర వ్యాఖ్యలు:

కులగణనను తమ ఘనతగా చిత్రీకరించేందుకు కాంగ్రెస్ నేతలు ప్రయత్నిస్తున్నారని, కానీ

వారే గత యూపీఏ పాలనలో దీన్ని ఎందుకు చేపట్టలేకపోయారో సమాధానం చెప్పాలని ఆయన ప్రశ్నించారు. "కేవలం ఓట్లు దక్కించుకోవడానికే ముస్లింలను బీసీలుగా చేర్చే కుట్రలకు కాంగ్రెస్ పాల్పడుతోంది. బీసీల హక్కుల కోసం నిజంగా పోరాడేది బీజేపీ మాత్రమే," అని విమర్శించారు.

### నినాదాలతో మార్మోగిన వేదిక:

ఈ కార్యక్రమంలో "మోడీ జిందాబాద్", "కులగణన వర్ధిల్లాలి", "బీసీలకు న్యాయం జరగాలి" వంటి నినాదాలతో వేదిక మార్మోగింది. నేతలు మోదీ పాలనను ప్రశంసిస్తూ, బీజేపీనే బీసీల కోసం పనిచేస్తున్న పార్టీ అని చెప్పుకొచ్చారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఈవీ.రమేష్, శీలం పాపారావు, జ్వాల నరసింహారావు, అల్లిక అంజయ్య, శ్యాం రాథోడ్, మందడపు సరస్వతి, రుద్ర ప్రదీప్, పమ్మి అనిత, రీగన ప్రతాప్, వీరెల్లి రాజేష్ గౌడ్, మందడపు సుబ్బారావు, మేకల నాగేందర్, యుగంధర్ వివిధ మండలాల అధ్యక్షులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఫాతిమా ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ అండ్ సైన్సెస్ కాలేజీలో ఎంబిబిఎస్ డిగ్రీ పట్టాను అందుకున్న వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ కుమార్తె మాలోత్ చందన





### గ్రాడ్యుయేషన్ ఫంక్షన్ హాజరైన ఎమ్మెల్యే దంపతులు.

ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మే 1 వైరా ( అక్షరంన్యూస్)

వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ చిన్న కుమార్తె చందన కడప జిల్లాలో ఫాతిమా ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ అండ్ సైన్సెస్ కాలేజీలో మాబ్స్ పూర్తిచేసి గురువారం డిగ్రీ పట్టా అందుకున్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ తన కుమార్తె ఎంబిబిఎస్ డిగ్రీ పట్టాను అందుకోవడం చాలా ఆనందంగా ఉందని ఆనందం వ్యక్తం చేశారు, తన కూతురు గ్రాడ్యుకేషన్ వేడుక కార్యక్రమంలో తాను

కూడా పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతోనే తన ముగ్గురు పిల్లల్లో ఇద్దరు కుమార్తెలను వైద్య వృత్తిలో, తన కుమారుడిని ఇంజనీరింగ్ లో

చేర్పించడం జరిగిందన్నారు.తన పెద్ద కుమార్తె మాలోత్ గాయత్రి ఆయుర్వేదిక్ వైద్యంలో గ్రాడ్యుయేషన్ పూర్తి చేయగా, రెండో కుమార్తె చందన ఈ రోజు ఎంబిబిఎస్ పూర్తి చేసిందని, తన కుమారుడు మాలోత్ విఘ్నేష్ బీటెక్ పూర్తి చేసినట్లు ఆయన తెలిపారు. వారిని విద్యావంతులను చేయడంలో తన

సతీమణి మాలోత్ లలిత ఎంతో కృషి ఉందని, తాను రాజకీయాల్లో క్షణం తీరిక లేకుండా ఉన్నప్పటికీ పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో నా భార్య ఎంతో ప్రణాళికాబద్ధంగా వ్యవహరించారని అన్నారు.

తనతో పాటు తన పిల్లలు కూడా వైరా నియోజకవర్గ ప్రజలకు సేవలందించేందుకు శక్తి వంచన లేకుండా చేస్తారని ఆశిస్తున్నట్లుఎమ్మెల్యే శ్రీ మాలోత్ రాందాస్ నాయక్ తెలిపారు.ఎంబిబిఎస్ పూర్తి చేసిన తన కుమార్తె చందనకు శుభాకాంక్షలు తెలిపిన పలువురు మంత్రులకు, సహచర ఎమ్మెల్యే లకు అయన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

అనంతరం కడప నగరంలో ఉన్న సూఫీ మందిరం అమీన్ పీర్ దర్గాను సందర్శించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ. అన్ని మతాల ప్రజలచే సందర్శింపబడే ఈ మందిరం అత్యంత ప్రఖ్యాతి చెందినది. సామాజిక సామరస్యానికి ప్రతీక అయిన ఈ మందిరం అన్ని రోజుల్లో తెరిచే ఉంంది ఈ మందిరాన్ని సందర్శించడం చాలా ఆనందంగా ఉందని ఇక్కడ ప్రార్థనలు చేయడం కూడా సంతోషాన్ని కలిగించిందని



ఇక్కడ ఆలయ సిబ్బంది ప్రత్యేక స్వాగతం పలికారని వారికి మరి ధన్యవాదాలు తెలుపుతున్నాను వారితోపాటు ఇక్కడ ఈ జిల్లాలో ప్రాతినిధ్యం వహిస్తున్న మా కాంగ్రెస్ పార్టీ నాయకత్వం కూడా నాతోపాటు

ఈ కార్యక్రమంలో పాల్గొన్నందుకు నాకు చాలా సంతోషాన్ని కలిగించిందని అన్నారు....

## పలు వివాహ శుభకార్యాలలో పాల్గొన్న డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ ..





ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మే 1 (అక్షరంన్యూస్)

ఈ సంవత్సరం వైశాఖమాసంలో మొదటి గురువారం పంచమి రోజున వివాహ ముహూర్తాలు బాగా ఉండడంతో రాజకీయ నాయకులకు పాల్గొనడం తప్పడం లేదు. రఘునాథపాలెం మండలం చిమ్మపూడి గ్రామానికి చెందిన ధనియాకుల రామ నరసయ్య-కస్తూరి ల కుమారుడైన సాయిరాం యాదవ్ భవానిల వివాహం,. కామేపల్లి మండలం రుక్కి తండ గ్రామానికి చెందిన లకావత్ శంకర్, పార్వతి కూతురు ఝాన్సీ సిద్దు వివాహానికి, కామేపల్లి మండలం రేపల్లెవాడ గ్రామానికి చెందిన తేజ వత్ బలరాం నాయక్ -రామి ల కుమారుడు రమేష్ సరితా బాయ్ ల వివాహం మరియు పండితాపురం గ్రామానికి చెందిన దేరంగుల తిరపయ్య మనవరాలు సుకన్య లక్ష్మీనారాయణ వివాహం మరియు పండితాపురం గ్రామానికి చెందిన కొమ్మినేని శ్రీనివాసరావు, శిరీష ల కుమారుడైన నిరూప్ - అలేఖ్య ల వివాహ కార్యక్రమాల్లో డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ పాల్గొని అక్షింతలు వేసి,



సాంప్రదాయాలు కనుగుణంగా పెద్దల ఎదుట ఒక్కరైన మీరు అన్యోన్య దాంపత్యంతో పది కాలాలపాటు చల్లగా ఉండాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు షేక్ ఫతే మహమ్మద్,పండగ శ్రీనివాస్ యాదవ్ అంబడిపూడి సత్యనారాయణ, జక్కంపూడి వెంకటేశ్వర్లు, చల్ల మల్లయ్య బత్తుల ఉపేందర్, తురక బిక్షం, జోనబోయిన పాపయ్య, కృష్ణ, నల్లపునేని వినోద రావు, బాలు కిషన్ రాము, భూక్యా నాగేంద్రబాబు పాటిబండ్ల ప్రసాద్, నరసింగుల వీరన్న చల్ల సాంబయ్య, గుగులోత్ రవి, భానోత్ వీరన్న బిచ్చు సత్తి చిట్టిబాబు, పరిమిశెట్టి సాంబయ్య, రాములు అశోక్,మేకల మల్లికార్జున్ దాన్య, మోహన్ బత్తుల భద్రయ్య, బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## నల్ల గొర్ల నరసింహ దశదినకర్మ హాజరై నివాళులర్పించిన వైరా మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుమ్మా రోశయ్య యాదవ్..

ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ మే 1 (అక్షరంన్యూస్)

రావినూతల గ్రామం బోనకల్లు మండలంలో

నల్ల గొర్ల నరసింహ దశదినకర్మ వారి స్వగృహంలో జరిగింది .ఈ కార్యక్రమానికి తెలంగాణ యాదవ మహాసభ జిల్లా కార్యదర్శి వైరా మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుమ్మా రోశయ్య యాదవ్, జిల్లా కన్వీనర్ కోడి లింగయ్య యాదవ్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ భారీ మల్సూర్ యాదవ్, జిల్లా యువజన అధ్యక్షులు జడ మల్లేష్ యాదవ్, స్థానిక నాయకులు గుమ్మ వెంకటేశ్వర్లు యాదవ్, గుమ్మ హరీష్ యాదవ్, ఎస్.కె ఫీరు ,వెంపటి శ్రీను, గుమ్మా కిషన్ రావు, గుమ్మ హరీష్, గంగదేవుల నరేష్, కందుల ఓంకార్, చిత్తారు నవీన్, గుమ్మ చిన్న కృష్ణ తదితరులు పాల్గొని అమరుడునల్లగొర్ల నరసింహ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.



## ఆచితూచి అడుగులేస్తున్న విశ్వక్‌సేన్



టాలీవుడ్ యంగ్ హీరోలలో మాస్ క దాస్ విశ్వక్ సేన్ వరుస సినిమాలతో బిజీగా ఉన్నాడు. లైలా డిజాస్టర్ తో కాస్త డిస్పాయింట్ అయిన విశ్వక్ సేన్ ఇప్పుడు చేయబోయే సినిమాల పట్ల ఆచి తూచి అడుగులు వేస్తున్నాడు. ఈ సారి ఎలాగైనా సూపర్ హిట్ కొట్టాలని కసితో ఉన్నాడు విశ్వక్ సేన్. బూతు, వల్గారిటీ లేకుండా ఫ్యామిలీ ఆడియెన్స్ ను దృష్టిలో పెట్టు-కుని సినిమాలు చేస్తున్నాడు విశ్వక్. అందులో భాగంగా జాతి రత్నాలు దర్శకుడు కెవి అనుదీప్ తో ఫంకీ అనే చేస్తున్నాడు. సితార ఎం-టె-÷-టంల్గ÷న్మెట్స్ బ్యానర్ పై నాగవంశీ ఈ సినిమాను నిర్మిస్తున్నాడు. ఈ సినిమాతో పాటు మరి కొన్ని కథలు వింటున్న విశ్వక్ సేన్ మరో సినిమాను కూడా లాక్ చేసినట్టు తెలుస్తోంది. ఈ సినిమాకు కల్ట్ అనే -టైటిల్ కూడా రిజిస్టర్ చేసినట్టు సమాచారం. దర్శకుడు తదితర వివరాలు ఏవి తెలియలేదు కానీ ఈ సినిమాను మాజీ మంత్రి శ్రీనివాస యాదవ్ తనయుడు నిర్మిస్తున్నాడని తెలుస్తోంది. ప్రస్తుతం ఈ సినిమాకు సంబందించి ప్రీ ప్రొడక్షన్ వర్క్ పనులు చక చక జరుగుతున్నాయట. మిగిలిన వివరాలను త్వరలో అధికారకంగా ప్రకటించనున్నారు.

## శ్రీవిష్ణు సింగిల్ మూవీ డైలాగ్‌ల వివాదం

**మంచువిష్ణుకు క్షమాపణలు చెప్పిన శ్రీవిష్ణు**




టాలీవుడ్ యంగ్ హీరో శ్రీవిష్ణు హ్యాట్రిక్ హిట్స్ తో దూసుకెళ్తున్నాడు. సినిమా సిన్మాలు తన మార్కెట్ పరిధి పెంచుతుంటూ తనకంటూ మినిమం గ్యారెంటీ మార్కెట్ ఉండేలా చేసుకున్నాడు. ఈ యంగ్ హీరో నటించిన లేటెస్ట్ సినిమా సింగిల్. గీతా ఆర్ట్స్ బ్యానర్ లో అల్లు అరవింద సమర్పణలో డైరెక్టర్ కార్తిక్ రాజు దర్శకత్వం వహించిన ఈ సినిమాలో హాట్ బ్యూటీ కేతికా శర్మ, లవ్ టుడే భామ ఇవానా హీరోయిన్లుగా నటిస్తున్నారు. వేసవి కానుకగా మే 9న ఈ చిత్రాన్ని విడుదల కానుంది. అందులో భాగంగా ఇటీవల ఈ మూవీ ట్రైలర్ రిలీజ్ చేశారు. అయితే ట్రైలర్ లో మంచు విష్ణు నటించిన కన్నప్ప సినిమాలోని శివయ్యా డైలాగ్ ను అలాగే మంచు కురిసి పోవడం వంటి కొన్ని డైలాగ్స్ ఇప్పుడు పలు వివాదాలకు కారణం అయ్యాయి. శ్రీ విష్ణు చెప్పిన ఈ డైలాగ్స్ కు కన్నప్ప టీమ్ నొచ్చుకోవడంతో వారికీ క్షమాపణలు చెప్తూ శ్రీ విష్ణు మాట్లాడుతూ మా సింగిల్' మూవీ ట్రైలర్‌కు ప్రేక్షకుల నుంచి చాలా మంచి రెస్పాన్స్ వచింది. అయితే ట్రైలర్‌లోని కొన్ని డైలాగ్స్ కు 'కన్నప్ప' టీమ్ హర్ట్ అయిందని తెలిసింది. తెలిసిన వెంటనే ఈ వీడియో చేస్తున్నాం. ఆ డైలాగ్స్ ఉద్దేశపూర్వంగా చేసినవి కాదు, అది తప్పుగా కన్వే అయింది. వెంటనే మేము ఆ సన్నివేశాలను సినిమా లో నుండి తొలగిం చాం. చిరు, బాలయ్య, వెంకటేష్, అల్లు అరవింద్ గారి రిఫరెన్స్ లను పాజిటివ్ గా తీసుకున్నాం. ఎవ రికైనా ఇబ్బంది కలిగించి ఉంటే సారీ. ఇకపై ఇలాంటివి జరగకుండా చూసు కుం టాం. మేమంతా ఓ కుటుం బంలా ఉంటాం. ఒకరిని ఒకరం బాధపెట్టుకోవాలనే ఉద్దేశం నాకు లేదని వీడియో రిలీజ్ చేసాడు శ్రీ విష్ణు.




# వేవ్స్ సమ్మిట్‌లో ఒక్కటైన తారలు





నాలుగు రోజులపాటు ప్రతిష్ఠాత్మకంగా వరల్డ్ ఆడియో విజువల్ అండ్ ఎంటర్‌టైన్‌మెంట్ సమ్మిట్ -వేవ్స్ ముంబై వేదికగా జియో వరల్డ్ కన్వెన్షన్ సెంటర్‌లో అట్టహాసంగా ప్రారంభమైంది. 'కనెక్టింగ్ క్రియేటర్స్.. కనెక్టింగ్ కంట్రీస్' అనే ట్యాగ్ లైన్ తో ఈ వేవ్స్ సమ్మిట్ ను నిర్వహిస్తుంది. ఇది మీడియా, వినోద పరిశ్రమలను ఒకచోట చేర్చే నాలుగు రోజుల కార్యక్రమం కాగా, ఆ కార్యక్రమానికి మీడియా, వినోద రంగానికి చెందిన సీఈఓలు, పరిశ్రమలకి చెందిన ప్రముఖులు హాజరు అయ్యారు. ఈ సదస్సును ప్రధాని మోదీ గురువారం ప్రారంభించారు. వేవ్స్ అనేది కేవలం ఒక పదం కాదని.. ఇది సంస్కృతి, సృజనాత్మకత, చలనచిత్ర సంగీతం, గేమింగ్, కథ చెప్పడం.. లాంటి కలయిక అంటూ వివరించారు. గత వందేళ్లలో భారతీయ సినిమా ఉన్నత శిఖరాలకి కూడా చేరుకుందని ప్రధాని స్పష్టం చేశారు. ఈ సమ్మిట్‌లో బాలీవుడ్ నటులు అమితాబ్ బచ్చన్,రణ్‌బీర్ కపూర్,దీపికా పదుకొనే, ప్రియాంక చోప్రా, రజనీకాంత్, చిరంజీవి, మోహన్ లాల్ సహా ఇతర ప్రపంచ తారలు పాల్గొన్నారు. అయితే రజనీకాంత్, మోహన్ లాల్, హేమ మాలిని, చిరంజీవి, అక్షయ్ కుమార్, మిథున్ చక్రవర్తి, మోహన్ లాల్ కలిసి ఓ గ్రూప్ ఫొటో దిగారు. ఈ పిక్ ఎంతగానో ఆకట్టుకుంది. చాలా రోజుల తర్వాత ఆ నాటి సీనియర్ హీరోలు అందరు కలిసి ఇలా ఫొటో దిగగా, ఇప్పుడు ఈ పిక్ నెట్టింట వైరల్ అవుతుంది. అలనాటి స్టార్స్ ఇలా ఒకే గ్రూప్ పిక్‌లో చూడడం చాలా ఆనందంగా ఉందని నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. బుధవారమే చిరంజీవి ఈ కార్యక్రమం కోసం హైదరాబాద్ నుంచి ముంబయి చేరుకున్నారు. ఆయనకి నిర్వాహకులు ఘన స్వాగతం పలికారు. వేవ్స్ సమ్మిట్‌కి చిరు చాలా సింపుల్‌గానే వెళ్లారు.




# ముంబై 'డబుల్ హ్యాట్రిక్'

- వంద పరుగులతో రాజస్థాన్ ఓటమి
- రాణించిన రోహిత్, రికిల్‌టన్
- నేడు గుజరాత్‌తో హైదరాబాద్ 'ఢీ'



జైపూర్, మే 1: ఐపీఎల్ 18వ సీజన్‌లో ముంబై ఇండియన్స్ 'డబుల్ హ్యాట్రిక్' నమోదు చేసింది. గురువారం జైపూర్ వేదికగా రాజస్థాన్ రాయల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ముంబై ఇండియన్స్ వంద పరుగుల తేడాతో ఘన విజయాన్ని సాధించింది. సీజన్‌లో ముంబైకి ఇది వరుసగా ఆరో విజయం కావడం గమనార్హం. తొలుత బ్యాటింగ్ చేసిన ముంబై 20 ఓవర్లలో 2 వికెట్ల నష్టానికి 217 పరుగులు చేసింది. రికిల్‌టన్ (61), రోహిత్ (53) అర్ధసెంచరీలతో రాణించగా.. సూర్యకుమార్ (48లి), పాండ్యా (48లి) విధ్వంసం సృష్టించారు. రాజస్థాన్ బౌలర్లలో ఆర్చర్, పరాగ్ చెరొక వికెట్ తీశారు. అనంతరం ఛేదనకు దిగిన రాజస్థాన్ రాయల్స్ 16.1 ఓవర్లలో 117 పరుగులకు ఆలౌటైంది. ఆర్చర్ (30) టాప్ స్కోరర్. ముంబై బౌలర్లలో కర్ణ్ శర్మ, బౌల్ట్ చెరో 3 వికెట్లు తీయగా.. బుమ్రా వికెట్లు పడగొట్టాడు. ఈ విజయంతో ముంబై పాయింట్ల పట్టికలో అగ్రస్థానానికి చేరుకోవడం విశేషం. నేడు జరగనున్న మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్‌తో సన్‌రైజర్స్ హైదరాబాద్ తలపడనుంది.

## చహల్ సంపాదన చూసి అవాక్కవాల్సిందే

క్రికెట్ టీములో అనేక మంది ఆటగాళ్లు తమ ప్రతిభతో అదర గొడుతున్నా..అందులో ముఖ్యంగా యుజ్వేంద్ర చహల్ బౌలింగ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిందే. చహల్ గత కొన్ని సీజన్లలో తన బౌలింగ్ తో ఐపీఎల్ లో కీలక పాత్ పోషించారు. చాహల్ ఆటలోనే కాదు. .తాను ప్రశాంత స్వభావం కలిగిన వ్యక్తి. చాలా సరదాగా ఉంటాడు. అంతర్జాతీయ క్రికెట్లోనే కూడా ఐపీఎల్ లోనూ తనదైన ముద్ర వేశాడు. ప్రస్తుతం చాహల్ %ఖూా% 2025లో హ్యాట్రిక్ సాధించి వార్తల్లో నిలిచాడు. అయితే, యుజ్వేంద్ర చాహల్ ఆదాయపు పన్ను అధికారిగా భారత ప్రభుత్వం నుండి జీతం తీసుకుంటు న్నాడన్న సంగతి చాలా మందికి తెలుసు. యుజ్వేంద్ర చాహల్ ఎంత సంపాదిస్తున్నారో తెలుసుకుందాం. యుజ్వేంద్ర చాహల్ ఆదాయపు పన్ను శాఖలో ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్నారు. బీసీసీ, %ఖూా% తో పాటు ఇన్ కమ్ ట్యాక్స్ ఇన్ స్పెక్టర్ గా మంచి జీతం అందుకుంటు న్నాడు. పలు నివేదికల ప్రకారం...చాహల్ ప్రతి నెలా ఆదాయపు పన్ను శాఖ నుండి రూ.44,900 నుండి రూ. 1,42,400 వరకు జీతం తీసుకుంటున్నాడు. అయితే, ఈ జీతం గురించి అధికారిక సమాచారం లేదు. అంతేకాదు ఐపీఎల్ 2025 సీజన్‌లో కోట్లలో సం పాదించాడు . చాహెల్ మ్యాచ్ ప్రాతిపదికన డబ్బు తీసుకుంటు న్నాడు. గతంలో చెస్ ఆడేవాడు.. జూనియర్ స్థాయిలో భారతదేశానికి ప్రాతినిధ్యం వహించిన యుజ్వేంద్ర చాహల్, 2011 లో హర్యానా తరపున ఫస్ట్ క్లాస్ క్రికెట్ అరంగేట్రం చేశాడు. అదే సంవత్సరం, ముంబై ఇండియన్స్ అతనిని తమ %ఖూా% జట్టులో చేర్చుకుంది. క్రికెట్‌లోనే కాదు, యుజ్వేంద్ర చాహల్ బ్రాండ్ ఎండార్స్‌మెంట్‌ల నుండి కూడా బాగా సంపాదిస్తాడు. చాహల్ తన ఐపీఎల్ ప్రయాణాన్ని ముంబై ఇండియన్స్ తో ప్రారంభించాడు. ఆపై రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో తన పేరును నిలబెట్టుకు ని..తర్వాత రాజస్థాన్ రాయల్స్ తరపున ఆడాడు. ఇప్పుడు పంజాబ్ కింగ్స్ జట్టులో చేరాడు. పంజాబ్ తరపున అతని చేరిక జట్టుకు బౌలింగ్ విభాగంలో మరింత ప్రాముఖ్యతను పెంచుతుంది.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609